శ్రీ మదథర్వణీయ

# భావనోపనిషత్తు

"సర్వాత్మ భావ సామ్రాజ్ఞి" అను

ఆంధ్ర వ్యాఖ్యానము

(శ్రీ చక్రన్యాస, భావనోప నిషదనుష్ఠాన విధాన,
అంతర్యజనవిమర్శరహస్య సంకలితము.)

వ్యాఖ్యాత:

శ్రీ శ్రీయానందనాథ
శ్రీ ఊర్వర సత్యనారాయణశర్మగారి శిష్యుడు

## శ్రీ దువ్వూరి నరసింహమూర్తి

పరమభావానందనాథుడు

Presented by
[illegible]

K. MURALIDHAR,
I.P.S. (Retd.)
Flat 13, [illegible]
[illegible] Colony,
[illegible]
HYDERABAD-500 [illegible]



ప్రకాశకులు

…గ్రంథమండలి, తెనాలి

వెల 5-00.

294.15
N.94-మ
18488

# శ్రీమదథర్వణీయ

# భావనోపనిషత్తు

"సర్వాత్మ భావ సామ్రాజ్య" అను
ఆంధ్ర వ్యాఖ్యానము
(శ్రీ చక్రన్యాస, భావనోపనిషదనుష్ఠాన విధాన,
అంతర్యజనవిద్యారహస్య సంకలితము.)

వ్యాఖ్యాత:
శ్రీ శ్రీ ఘూనందినాథ
శ్రీ ఊర్వర సత్యనారాయణశాస్త్రి గారి శిష్యుడు:
శ్రీ దువ్వూరి నరసింహమూర్తి
పరసుఖానందనాథుడు.



ప్రకాశకులు:
సాధన గ్రంథ మండలి, తెనాలి


కాపీ రైటు: వెల 5-00.

Cat 8539

294.15 / స.రం - వ


సర్వస్వామ్యములు
సాధన గ్రంథ మండలివి

తొలి ముద్రణ :
కాళయుక్తి ఉగాది




కళ్యాణీ ప్రెస్, తెనాలి.
1978.

# శ్రీ చక్రరాజము



బిందు త్రికోణ వసుకోణ దశారయుగ్మ
మన్వస్ర నాగదళ సంయుత షోడశారమ్।
వృత్తత్రయం చ ధరణీసదనత్రయం చ
శ్రీచక్ర మేత దుదితం పరదేవతాయాః॥

శ్రీ

శ్రీ మహాగణాధిపతయే నమః॥

ఓం - హ్రీం - నమః॥

# కృతి సమర్పణము

శ్రీనాథ! శ్రీశ్రియానంద!
శ్రీవిద్యా దేశిక ప్రభో!
వ్యాఖ్యాన కృతి కర్త్రీం త్వాం
స్వీకృత్య కరుణాం కురు॥

త్వాహ మితి యః ప్రాప్నోతి
స్వజ్జుహోమి చిదాత్మని।
అఖండాకార రూప స్త్వం
అఖండైక రసోస్మ్యహమ్॥

సర్వమంగళే మాంగళ్యే
శివే సర్వార్థ సాధికే।
శరణ్యే త్ర్యంబకే దేవి!
నారాయణి! నమోఽస్తు తే॥

గురుపాదుకాధిష్ఠాన రూపిణీ సచ్చిన్మయీ
శ్రీమహాత్రిపురసుందరీ తృప్యతు—

- ర చ యి త్రి



గ్రంథకర్త గురువులు

శ్రీ ప్రియానందనాథుఁడు

శ్రీ ఈశ్వర సత్యనారాయణ శర్మ.

ఓమ్

# శ్రీ శృంగేరీ శ్రీ జగద్గురు సంస్థానమ్.

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య పదవాక్యప్రమాణపారావారపారీణ యమనియమాసనప్రాణాయామ ప్రత్యాహారధ్యానధారణాసమాధ్యష్టాంగయోగానుష్ఠాననిష్ఠ తపశ్చక్రవర్త్యనాద్యవిచ్ఛిన్న శ్రీశంకరాచార్యగురుపరంపరాప్రాప్త షడ్దర్శనస్థాపనాచార్య వ్యాఖ్యానసింహాసనాధీశ్వర సకలనిగమాగమసారహృదయ సాంఖ్యత్రయప్రతిపాదక వైదికమార్గప్రవర్తక సర్వతంత్ర స్వతంత్రాదిరాజధానీవిద్యానగరమహారాజధానీకర్ణాటకసింహాసనప్రతిష్ఠాపనాచార్య శ్రీమద్రాజాధిరాజగురుభూమండలాచార్య ఋష్యశృంగపురవరాధీశ్వర తుంగభద్రాతీరవాసి శ్రీమద్విద్యాశంకరపాదపద్మారాధక శ్రీజగద్గురు శ్రీచంద్రశేఖరభారతీస్వామిగురు కరకమలసంజాత శ్రీజగద్గురుశృంగేరి

## శ్రీమదభినవవిద్యాతీర్థస్వామిభిః-

అస్మదత్యంత ప్రియశిష్య దువ్వూరి నరసింహమూర్తి విషయే నారాయణస్మరణ పుస్తకం విరచితో ఆశిష స్సముల్లసంతు.

శ్రేయోర్థు లగు సాధకులచే శ్రీచక్రార్చన అనాది పరంపరగా గావింపబడుచున్నది. నవావరణసహిత శ్రీచక్రా

సాధన స్థూలదృష్టులకు బాహ్య పూజగా మాత్రమే కను బడినను సూక్ష్మదృష్టులు చక్రార్చనను అంతర్యాగముగ చేయుటకు విధానములు శాస్త్రములందు చెప్పబడినవి. అట్టి వానియందు భావనోపనిషత్తు పేరెన్నిక గన్నది. సూత్ర ప్రాయముగ నున్న ఈయుపనిషత్తునందు అనేకములగు భావ ములు ఇమిడియున్నవి.

వీరు శ్రీమచ్ఛంకర భగవత్పాదుల యందు విశేష మయిన భక్తిప్రపత్తులు కలిగినవారు. భగవత్పాదులవారు ఉప దేశించిన యద్వైత సిద్ధాంతమును చక్కగా తెలిసికొన్నవారు. భావనోపనిషత్తు నందలి నిగూఢ భావములను బాగుగ వివ రించి "సర్వాత్మభావనాప్రకాశిక" అను వ్యాఖ్యను తెలుగులో వ్రాసి మావద్ద సమర్పించిరి. మేము వ్యాఖ్యను చూచి సంతోషించినాము. శ్రీశారదా చంద్రమౌళీశ్వరుల యను గ్రహమున వీరి యీ కృషి సఫలమగు గాక యని ఆశీర్వ దించుచున్నాము.

ఇతి నారాయణస్మరణమ్

శృంగగిరిః
పింగళ మాఘశుక్ల త్రయోదశీ
ఇందువాసరః
దినాంకః : 20 2-1978

శ్రీ రామ

# పీ ఠి క

బ్రహ్మశ్రీ చింతలపాటి వీరనీలకంఠ
కుటుంబరాయశాస్త్రిగారు

కొప్పురం, ప్రకాశంజిల్లా.

శ్లో॥ హర లీలావతారాయ శంకరాయ పరౌజసే।
కైవల్యకలనాకల్పతరవే గురవే నమః॥
సదాశివపరిపూర్ణాం సకలలోకవంద్యా ముమా
మశేష జగదుత్పత్తిస్థితిలయాది లీలాం శివామ్।
శివాంబునిధి తారిణీం భగవతీం భవానీం భజే
మహాత్రిపురసుందరీం మనసి రాజరాజేశ్వరీమ్॥

ఈ చరాచరప్రపంచమున సర్వప్రాణులు సుఖప్రాప్తిని, దుఃఖనివృత్తిని నభిలషించి స్వభావతః తత్సాధనాన్వేషణ పరులై యున్నారు. అందు మానవులు ప్రత్యక్షముచేత అనుమానముచేత కొన్ని సాధనములను గ్రహించి, వానిచేత కృతకృత్యత నొందలేక, వేదరూప శబ్దప్రమాణముచేగూడ "ఏవం త్రయీధర్మ మనుప్రపన్నా గతాగతం కామకామా లభంతే" అను గీతావచన ప్రకారము వేదమందు పూర్వభాగమందు నిరూపితములైన యజ్ఞ, దాన, తపోరూప ధర్మముచే స్వర్గాదులను సాధించినను అవి నశ్వరములే గనుక స్వాభిలషితమైన నిరతిశయసుఖప్రాప్తిని, ఆత్యంతిక దుఃఖ నివృత్తిని పొందజాలక యున్నారు. నశ్వరఫల విరక్తులగు కొందరు ఉత్తమాధికారుల

కొరకు వేదాంతములనబడు ఉపనిషత్తులు ప్రవర్తించినవి. వానిలో రత్నములలో కౌస్తుభరత్నమువలె ఈ భావనోపనిషత్తు పరమార్థ తత్త్వ ప్రకాశకమై, పరదేవతోపాసనా రహస్యబోధకమై పరమపురుషార్థమును బోధించుచున్నది. ఉపనిషచ్ఛబ్ద నిర్వచనమును శ్రీసురేశ్వరాచార్యులవారు ఈవిధముగా ప్రతిపాదించిరి.

"ఉపోపసర్గః సామీప్యే త త్ప్రతీచీతి గమ్యతే।
సామీప్యా త్తారతమ్యస్య పర్యంతే। ప్రత్యగాత్మని॥
త్రివిధస్య సదర్థస్య నిశబ్దోఽపి విశేషణమ్।
ఉపనీయే మమాత్మానం బ్రహ్మాపాస్త ద్వయం యతః॥
నిహంత్యవిద్యాం తజ్జం చ తస్మా దుపనిష ద్భవేత్।
నిహత్యానర్థమూలం స్వా విద్యాం ప్రత్యక్తయా పరమ్॥
గమయత్యస్త సంభేద మతో వోపనిషద్భవేత్।
ప్రవృత్తిహేతూ న్నిశ్శేషాన్ త న్మూలోచ్ఛేదకత్వతః॥
యతో ఽవసాదయే ద్విద్యా తస్మా దుపనిష ద్భవేత్।
యథోక్త విద్యాహేతుత్వాత్ గ్రంథోఽపి తదభేదతః॥
భవే దుపనిషన్నామ లాంగలం జీవనం యథా।

పై వచనములచే ప్రత్యగాత్మను అవిద్యాకల్పితమైన పరిచ్ఛిన్నాహంభావమును విద్యచే నివర్తింపచేసి పరమాత్మాభిన్నునిగ తెలుపునదియు, అనాత్మ భూతము లగు దేహేంద్రియ మనస్సులయొక్క ప్రవృత్తిహేతువు లగు కామాదులను, తన్మూలభూతావిద్యను నిర్మూలన మొనర్చి అద్వితీయ సచ్చిదానంద బ్రహ్మాభిన్నతలు బోధించునదియు, నిరంతర భావ

నచే అపరోక్షానుభూతి కలిగించునదియు ఉపనిషత్తు అనబడును. అట్టి బ్రహ్మవిద్యాహేతువు అగు గ్రంథముగూడ "లాంగలం జీవనం" మనురీతిగా ఉపనిషత్తు అని వ్యవహరింపబడును. మిథ్యాజ్ఞాన జనితభావనలు అనంతములు. సమ్యక్ప్రమాణ జనితమైన సర్వాత్మభావనయే ఇచట భావనా శబ్దముచే గ్రాహ్య మగుచున్నది. సర్వదృశ్యమును ద్రష్టగానుడగు పరమాత్మకన్న వేరుగా లేనట్లున్నా, ద్రష్టగానుడగు పరమాత్మయే సర్వదృశ్యరూపేణ భాసించుచున్నాడనియు శ్రీగురుకరుణాకటాక్ష లబ్ధాపరోక్షానుభూతిచే గ్రహించుట సార్వాత్మ్యసిద్ధి యనబడును.

షట్త్రింశ త్తత్త్వములు పరమేశ్వరుని మూర్తులు. ఇత్యాది "విరాట్ఛరీరే బ్రహ్మాండే ప్రాణినా మపి విగ్రహే, షట్త్రింశ త్తత్త్వసంఘాత్య స్సర్వత్రా ప్యనువర్తతే" సమష్టిరూప బ్రహ్మాండమునందును వ్యష్టిరూప శరీరమందునను వ్యాపించియున్నది. అందున పరమేశ్వరుని మూర్త్యష్టకము ప్రత్యక్షోపలబ్ధి యోగ్యము పంచదశీమంత్రము. "అవ్యక్తాంజన బిందుత్రయ సమష్టి క్షేత్రే స్వభావితాకారా, షట్త్రింశత్తత్త్వాత్మ తత్త్వాతీతా చ కేవలావిద్యా" అని ప్రశంసింతము. సార్వాత్మ్యసిద్ధికి, సర్వాత్మ భావనానుసంధానము. షట్త్రింశత్తత్త్వ సమష్టి వ్యష్ట్యాత్మ పరదేవతా జ్ఞానము తన్మంత్రమూలకములు.

''తస్మాత్సర్వాత్మనే దేహం స్వశరీరం విచింతయేత్''
అని చెప్పబడినందున స్వశరీరమునందు శ్రీచక్రభావన మొదలగు సంప్రదాయార్థములు ఇందు సవిస్తరముగ నిరూపింతుము.

సంక్షేపముగ ఈవిషయమునే శ్రీసురేశ్వరాచార్యులు దక్షిణామూర్తి స్తోత్ర వార్తికమునందు 'అనుమేయాసు సర్వాసు సిద్ధిప్రమాణోహి ఇత్యతః, మూర్త్యష్టకే మయం ప్రయాతే సుఖ సర్వాత్మభావనాత్'' అని ప్రతిపాదించిరి. ఈ భావమును తద్వ్యాఖ్యాతలు 'ప్రకాశ్యప్రకాశకాతిరిక్తస్య జ్ఞేయస్యాభావాత్, తస్య చాష్టమూర్త్యతిరిక్తత్వాభావాత్. అత్ర వక్ష్యమాణాష్టమూర్తి ధ్యానమేవ ఈశ్వరస్య సర్వాత్మభావనేత్యభిప్రేత్యోక్తం సర్వాత్మభావనా మితి'' అని వ్యాఖ్యానించిరి. ఇచట నస్మత్స్థితి ననుసరించి

"కర్మాణి చిత్తశుద్ధ్యర్థం ఐకాగ్ర్యార్థ ముపాసనమ్।
మోక్షార్థం బ్రహ్మవిజ్ఞాన మితి వేదాంత డిండిమః॥"

అని భగవత్పాదోక్త్యనుసారము ఈశ్వరార్పిత నిత్యనైమిత్తికాది కర్మానుష్ఠానముచే చిత్తశుద్ధి కలవాడై, ఈశ్వరోపాసనచే చిత్తైకాగ్ర్యము గలవాడగునే, మోక్షహేతుభూత బ్రహ్మాపరోక్షజ్ఞానమును పొందగలడని తెలియుచున్నది.

"న శివేన వినా శక్తిః న శక్త్యా రహిత శ్శివః"
ఇత్యాది ప్రమాణములచేతను—

"పుంరూపం వా స్మరేద్దేవం స్త్రీరూపం వా విచింతయేత్।
అథవా నిష్కళం ధ్యాయే త్సచ్చిదానందలక్షణమ్॥"

ఇత్యాది వాక్యములచేతను శివశక్త్యభేదము తెలియుచున్నది. "ఆకారవాం స్త్వం నియతో మహాత్మా నచ త్వనాకార మస్తీతి బుద్ధిః" ఇత్యాది వచనములచేత ముముక్షువులకు సాకార భగవదుపాసనయు అత్యావశ్యకము. తత్రాపి జగన్మాత్రురూపమున ఉపాసించుట సాధకులకు అపాయములేని ఉపాయము. అందుచేతనే మహర్షులు,

"సర్వే శాక్తా ద్విజాః ప్రోక్తా న శైవా న చ వైష్ణవాః ।
ఉపాసకా యే పరమాం గాయత్రీం వేదమాతరమ్" ॥

అని వాక్రుచ్చిరి. కనుక పరదేవతోపాసన పరిచ్ఛిన్నాహం భావముతో చేయుటకన్న సర్వాత్మభావనతో చేయుట ఉత్తమోత్తమము. అట్టి ఉపాసనచే.

"పంచరూప పరిత్యాగా దస్వరూప ప్రహాణతః ।
అధిష్ఠానం పరం తత్త్వ మేకం సచ్ఛిష్యతే మహత్ ॥"

అని ప్రతిపాదింపబడిన పరమతత్త్వమును ముముక్షువు స్వానుభూతిచేత తెలుసుకో గలుగును. స్వానుభూతి లేనివా రెంత పండితులైనను వారు,

"అనుభూతిం వినా మూఢో వృథా బ్రహ్మణి మోదతే ।
ప్రతిబింబిత శాఖాగ్ర ఫలాస్వాదన మోదవత్ ॥
కుశలా బ్రహ్మవార్తాయాం వృత్తిహీనా స్సురాగిణః ।
తే హ్యజ్ఞానితయా నూనం పునరాయాంతి యాంతిచ॥"

అను వచనములకు ఉదాహరణభూతులు కాకపోరని తెలియుచున్నది.

బ్రహ్మవిద్యకు ఎట్టివారు అధికారులు అని ప్రశ్నరాగా-

"తపోభిః క్షీణపాపానాం శాంతానాం వీతరాగిణామ్ ।
ముముక్షూణా మపేక్ష్యోయ మాత్మబోధో విధీయతే ॥"

అను శ్రీ శంకరభగవత్పాద వచనము తపస్వి, శాంతుడు, విరక్తుడు అగు ముముక్షువుకే ఆత్మబోధ శ్రవణాదు లొనర్చి నను సఫల మగునని తెలుపుచున్నది. మరియు తత్త్వసాక్షాత్కారము నొందిన మహానీయుల ఉపదేశమే సంసారతారకము గాని కేవల పరోక్షజ్ఞానులగు వారివల్ల అపరోక్షజ్ఞానోపదేశము కానేరదు. యుక్తి ప్రయుక్తుల యందు కుశలులగు తార్కికులు శాబ్దికులు మొదలగువారు ఎంతవిమర్శించినను వారికి మన శ్శాంతి లభించుట దుర్లభము.

"యేన నోపాసితో దేవః యస్య నో గుర్వనుగ్రహః ।
న చ తార్కికతో యేన తస్య శాంతి ర్న సిద్ధ్యతి ॥"

"తస్మా త్తార్కిక చాటభటరాజా ప్రవేశ్య మభయం దుర్గమిద మల్పబుద్ధ్యగమ్యం శాస్త్రం గురుప్రసాద రహితైశ్చ"

"తద్బ్రహ్మైవాహ మస్మి త్వమసి భవ దితో యస్య కస్యాపి చేత్రై
షంవ శ్రీ సద్గురూణా మమృతకరుణాపూర్ణపీయూష దృష్ట్యా ।
జీవన్ముక్త స్స ఏవ భ్రమర విధమనా ద్విగతేనాద్యుపాధి
నిత్యానందైక ధామ ప్రవిశతి పరమం నష్ట సందేహ వృత్తిః ॥"

ఈ మొదలగు సర్వవేదాంత సారసంగ్రహ, బృహదారణ్యక భాష్య, వేదాంత శతశ్లోక్యాది గ్రంథములయందుగూడ శ్రీ శంకర భగవత్పాద వచనములు ఈ విషయమును దృఢీకరించు చున్నవి. గీతయందు భగవానుడుగూడ "ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినః" అని ఊరుకొనక "తత్త్వదర్శినః" అంటూ అపరోక్షానుభూతి గలవారు ఉపదేశించిన జ్ఞానమే పరమశాంతి కారణమని తెలిపినారు.

ముముక్షువులగు సాధకులకు గురుముఖైక వేద్యములగు శాస్త్రీయ సంప్రదాయ రహస్యములను, శ్రీ విద్యోపాసనా విధానములను దేవ్యుప నిషత్తులయందు ప్రతిపాదితములైన తత్త్వరహస్యములను, సగుణ నిర్గుణ బ్రహ్మవిద్యా సమన్వయమును - శాస్త్రవిరుద్ధముగ గురుసంప్రదాయసిద్ధముగ ఈ " సర్వాత్మ భావనాప్రజ్ఞ " వ్యాఖ్య కరతలామలకముగ తెల్పుచున్నది. ఏతద్వ్యాఖ్యాతలు నా కపరిచితులైనను వారి గురుదేవులు శ్రీ శ్రీయానందనాథులు అను దీక్షా నామముగల శ్రీ ఈశ్వర సత్యనారాయణ శర్మగారు శ్రీకాకుళనివాసులు, నాకు అస్మన్మిత్రవరేణ్యులగు శ్రీమిన్నికంటి వెంకటసత్యనారాయణ శర్మగారిద్వారా సుపరిచితులు. వారు ఉపాసనా సిద్ధపురుషులు. వారియొక్క కరుణా రసపూర్ణ భక్తిరసపారవశ్యము వారు రచించిన "కూర్చితే నీ మనః కుసుమమ్ము శ్రీమాతకిమ్ము పూదోయి యట నెన్నడేని" అను కీర్తనమాలిక గుర్తు వచ్చినపుడెల్లా హృదయంగమమై

అనుభవైకవేద్యమైన ప్రబోధమును కలిగించు చుందురు. తరువాత బ్రహ్మానంద రసానుభూతికి సరళ, సన్నిహిత మార్గ దర్శిక యగు ఈ వ్యాఖ్యయు, తతోధికముగ ఆనందకరమైనది. గ్రంథస్థ విషయములు సహృదయులగు విద్వాంసులు, బ్రహ్మ వేత్తలు, శ్రీవిద్యోపాసకులు స్వయముగనే స్వానుభవపూర్వక ముగ గ్రహించి, "స్వయం తీర్ణః పరాన్ తారయతః" అను న్యాయమున అర్హులగు వారలను తెలిపి ముముక్షు లోకోప కారకులగుదు రని నా విశ్వాసము. ఇచట నామనస్సునకు తోచిన ఒక చిన్న విషయమును ప్రస్తావించుట అసంగతము కాక సుసంగతమే యని తలచెదను.

విష్ణు పురాణాదులయందు ధ్యానము, ధ్యాతృధ్యాన ధ్యేయాత్మక త్రిపుటీయుక్త మగుటచే పరమార్థ మనబడదు పరమార్థము భేదరహితము.

"ధ్యానం చైవాత్మనో భూప పరమార్థార్థ శబ్దితమ్ ।
భేదకారి పరేభ్యస్తత్పరమార్థో న భేదవాన్॥"

అనియు, "జ్ఞానాదేవతు కైవల్యం నాన్యథా కర్మకోటిభిః" అని జ్ఞానమే కైవల్యప్రద మనియు తెలియుచున్నది. ధ్యానము కూడ మనస్సాపేక్ష మగు క్రియయే. వస్తుతంత్రము కాక పురుష తంత్రము ఐనను-మనోవశీకరణ ద్వారా నిర్విశేషాత్మ సాక్షాత్కారమునకు కారణ మగుచున్నది. మరియు జ్ఞానోత్పత్తికి ఆత్మతత్త్వ విచారావశ్యకత యొంతేని గలదు. ఆత్మ తత్త్వ

విచారము చేయువారికిగూడ, అసంభావనా - విపరీతభావనలు ప్రతిబంధకములగుచు తత్త్వసాక్షాత్కారము కలుగనీయవు. ఇట్టి స్థితిలోనే సాధకుని నిర్వేదము—

"ప్రాక్కృతం పాపజాలం విమోక్ష్యతి పుమాం యథా ।
మునే తస్యైవ తిష్ఠామి కృపయా కిం కరోమ్యహమ్ ॥"

అని వర్ణితము. ఇట్టి దశలోనే తన్నివృత్తికై బ్రహ్మోపాసన విహితము.

"అత్యంతబుద్ధిమాంద్యాద్వా సామగ్ర్యా వాప్యసంభవాత్ ।
యో విచారం న లభతే బ్రహ్మోపాసీత సో నిశమ్ ॥"

ఈ విధముగా పంచదశ్యాదులయందు పరోక్షబ్రహ్మ చింతనము గూడా చెప్పబడినది.

"అనుభూతే రభావేఽపి బ్రహ్మాస్మీత్యేవ చింత్యతామ్ ।
అప్యసత్ ప్రాప్యతే ధ్యానా న్నిత్యాప్తం బ్రహ్మ కిం పునః ॥"

ఈ బ్రహ్మోపాసనయు సగుణోపాసన, నిర్గుణోపాసన యని ద్వివిధముగా యున్నది. సగుణోపాసన, నిర్గుణోపాసనగా నవి సముద్రన్యాయమున నిర్విశేషాత్మ సాక్షాత్కారరూపమగును. ఈ విషయమును—

"నిర్విశేషం పరం బ్రహ్మ సాక్షాత్కర్తు మనీశ్వరాః ।
యే మందా స్తే ఽనుకంప్యంతే సవిశేష నిరూపణైః ॥"
వశీకృతే మనస్యేషాం సగుణబ్రహ్మశీలనాత్ ।
తత్ ఆవిర్భవే త్సాక్షా దపేతోపాధి కల్పనమ్ ॥"

ఇత్యాది వచనములు ప్రతిపాదించుచున్నవి. ఉపనిషత్తులు "అథ యోఽన్యాం దేవతా ముపాస్తే, అన్యోఽసావన్యోఽహమస్మీతి న స వేద యథా, పశురేవగ్ం స దేవానాం" ఇత్యాది వచనములచే భేదదర్శన పూర్వకోపాసనను నిరాకరించుచూ "ఆత్మేత్యే వోపాసీత" ఇత్యాదులచే పరిపూర్ణాత్మత్వేన దేవతోపాసనను విధించుచున్నవి.

వేదాంతములయందు ఆత్మశబ్ద నిర్వచనము ప్రత్యక్చైతన్యమునందు పర్యవసన్నమగునను ఈవిషయము –

"యచ్చాప్నోతి యదాదత్తే యచ్చాత్తి విషయానిహ ।
యచ్చాస్య సంతతో భావ స్తస్మా దాత్మేతి గీయతే ॥"

ఇత్యాది వచనములచే తెలియబడుచున్నది. బహ్వృచోపనిషత్తు "సైషా పురత్రయం శరీరత్రయం వ్యాప్య బహిరంతరవభాసయంతీ దేశకాల వస్త్వంతరా సంగాన్మహాత్రిపురసుందరీ వై ప్రత్యక్చితిః. సైవాత్మా తతోఽన్య దసత్య మనాత్మా" "యదస్తి సన్మాత్రం యద్విభాతి చిన్మాత్రం, యత్ప్రియ మానందం" ఇత్యాది వచనములచే, జీవేశ్వరాభేదమును అవిద్యాకల్పిత నామరూపాత్మకోపాధి పరిత్యాగముచే సచ్చిదానంద దృష్టిని విధించుచున్నది. స్మృత్యంతరముగూడ–

"అస్తి భాతి ప్రియం రూపం నామ చేత్యంశపంచకమ్ ।
ఆద్యత్రయం బ్రహ్మరూపం జగద్రూపం తతో ద్వయమ్ ॥"

ఈవిషయము చెప్పుచున్నది. బ్రహ్మ = ఆత్మ — సత్యజ్ఞానానందరూపము, జగత్తు—నామరూపములు అనృతజడదుఃఖరూపము — నామరూపాభిమానము. బంధహేతువు సచ్చిదానంద బ్రహ్మదృష్టి — మోక్షహేతువు.

"నామరూపాభిమానస్స్యాత్ సంసారస్సర్వదేహినామ్ ।
సచ్చిదానందదృష్టిస్స్యాన్ముక్తిర్వేదాంతడిండిమః ॥"

ఏతావతా ముముక్షువు కర్మయోగ — భక్తియోగ— జ్ఞానయోగములచే క్రమముగా భగవదారాధన యొనర్చి చిత్తపరిపాకానుగుణముగా —

"దేహబుద్ధ్యాస్మి దాసోఽహం జీవబుద్ధ్యా త్వదంశకః ।
ఆత్మబుద్ధ్యా త్వమేవాహ మితి మే నిశ్చితా మతిః ॥"

అని తనను తనుపరమాత్మాభిన్నునిగా తెలుసుకొని సంసారసాగరోత్తీర్ణుడగును అని సిద్ధము. మరియు "కార్యేణ కారణం పశ్యేత్, పశ్చాత్ కార్యం విసర్జయేత్" అనురీతిగా —

"పృథివ్యప్సుపయోవహ్నౌ వహ్నిర్వాయౌ నభస్యసౌ ।
నభో హ్యవ్యాకృతే తచ్చ శుద్ధే శుద్ధోఽస్మ్యహం హరిః ॥"

ఇత్యాది శ్రుతిస్మృతియుక్త్యనుభవములచే కార్యభూత పృథివ్యాది జగత్తు, కారణభూత పరమాత్మకన్న మృన్మయవత్, రజ్జుభుజగాది దృష్టాంతములచే అధిష్ఠానముకన్న వేరుగా లేదని తెలుసుకొని కృతార్థుడగును. పరమాత్మ సర్వజగత్కల్పనాధిష్ఠానము.

"పరమే బ్రహ్మణి స్వస్మిన్ ప్రవిలాప్యాఖిలం జగత్
గాయ న్నద్వైత మాహాత్మ్యం ఆస్తే వేదాంత డిండిమః

అని శ్రీ శంకరభగవత్పాదాచార్యులవారు ఈస్థితిని మనోహరముగ వర్ణించిరి. సూతసంహితయందలి శివమాహాత్మ్యఖండ పంచమాధ్యాయమున, శక్తి పూజావిధానము చెప్పబడినది. పరాశక్తిపూజ భుక్తిముక్తి ఫలప్రదము. ఇది ద్వివిధము. 1. బాహ్యపూజ. 2. అభ్యంతర పూజ. బాహ్యపూజగూడ వైదిక తాంత్రిక భేదముచే ద్వివిధము. వేదాధికారులు వేదోక్తమార్గముననే సర్వదేవతా పూజల నాచరించవలెను. తాంత్రికపూజ తాంత్రికులవరకే గ్రాహ్యముగాని వైదిక మార్గస్థులకు కాదు. బాహ్యపూజలో ఆసనావాహనార్ఘ్యపాద్యాద్యుపచారములు స్వాధికారాను రూపముగా, స్థూల, సూక్ష్మ, సూక్ష్మతర మూర్తులతో చేయ వలయును. వాత్మ్యకదే మంత్రనాయక. "గురూపదేశతో జ్ఞేయా నాన్యథా శాస్త్రకోటిభిః" ఈవిధముగ బాహ్య పూజను ఉపసంహరించి, ఉత్తమాధికారికి ఉత్తమము నగు అభ్యంతరపూజను గూడ సాధార, నిరాధార యను భేద ముచే ద్వివిధముగా నిరూపించెను. తద్వచనములు గూడ సందర్భశుద్ధికొరకు ఇచట ఉల్లేఖించ బడుచున్నది.

"పూజా బాహ్యాంతరా సాపి ద్వివిధా పరికీర్తితా ।
సాధారా చ నిరాధారా నిరాధారా మహత్తరా॥

సాకారా చ యా తు సాధారా నిరాధారా తు సంవిది ।
ఆధారే వక్ష్యసంస్థస్థ విగ్రహా పరమేశ్వరీమ్ ॥
ఆరాధయే ద్భక్తిపూర్వం గురూక్తేనైవ వర్త్మనా ।
యాధారా సంవిది ప్రోక్తా సాతస్యాం తు మనోలయం ॥
సంవిదేవ పరాశక్తి ర్నేతరా పరమార్థతః ।
అతః సంవిదితాం నిత్యం పూజయే న్మతిమత్తమః ॥
సంవిద్రూపాతి రేకేణ యత్కించి త్ప్రతిభాసతే ।
నహి సంసార ఆఖ్యాత స్సర్వేషా మాత్మనా మపి ॥
అత స్సంసార నాశాయ సాక్షిణీ మాత్మరూపిణీమ్ ।
ఆరాధయే త్పరాశక్తిం ప్రపంచోల్లాస వర్జితామ్ ॥
సంవి ద్వ్యాపకశ్చైవ సంవిద్రూపా మనాకులం ।
అర్చయే దాదరేణైవ శర (వా) మాదే మహామతిః ॥
పున స్స్వమస్తకాత్ప్రాజ్ఞ సంపూర్ణ పరసంవిదమ్ ।
స్వాత్మన్యేవాను సంధాయ పున స్తత్ర విసర్జయేత్ ॥
స్వానుభూత్యా స్వయం సాక్షాత్ స్వాత్మభూతాం మహేశ్వరీమ్ ।
పూజయే దాదరేణైవ పూజా సా పరమార్థదా ॥

ఈ వచనములచే జన్మజరామరణ శోకమోహరాగద్వేష పుణ్య పాపాది భవబంధ భయసాగరమునుండి విముక్తులై శాశ్వత నిరతిశయ బ్రహ్మానందరసానుభూతి నొంది అభయప్రాప్తి నొందగోరువారు స్వాత్మస్వరూపయగు సంవిద్రూప యగు మహేశ్వరిని మనోలయావధి ఆరాధించుటకన్న చేయదగినది లేదు అని తెలియుచున్నది. పరబ్రహ్మస్వరూపిణి, సర్వోపనిషత్ప్రతిపాద్య, తత్త్వమస్యాది మహావాక్యలక్ష్యార్థ భూత యగు యే సంవిత్ప్రకలనో ఆ సంవిత్ను చిత్, అనియు, చిచ్ఛక్తి.

యనియు అందురు. చిచ్ఛక్తి పదము "రాహోశ్శిరః" అను రీతిగా చైతన్యమాత్ర ద్యోతకము. ఈ చైతన్యమే ఉపాస్యయగు శాస్త్రోపనిషత్ప్రతిపాద్యయగు "పరదేవతా భగవతీ శ్రీరాజరాజేశ్వరి" చిద్రూపిణి సద్రూపిణి ఆనందరూపిణి సచ్చిదానందరూపిణి

"చిదిహాస్తి హి చిన్మాత్ర మిదం చిన్మయమేవ చ ।
చిత్త్వం చిదహ మేతే చ లోకా శ్చిదితి భావనా ॥

అని యోగవాసిష్ఠమందు శంకరాచార్యులు సర్వపరమార్థ సారమును, సర్వము చిన్మాత్రమని బోధించెను. జీవేశ్వర భేదము ఔపాధికము, కాల్పనికము గాని వాస్తవముకాదు. వ్యావహారిక భేదము వ్యవహారదశయందే గాని పరమార్థ దృష్ట్యా లేదు. పరమార్థదృష్టి సిద్ధించనది మోక్షము లేదు. పరమార్థదృష్టి సిద్ధియనగా అపరోక్షానుభూతి, సకష్ట్వాతీతమహోపనిషత్తునందుగూడ జీవేశ్వర భేదము కల్పితముగా వర్ణింప బడినది. భేదప్రతిభానము ఆవరణ విక్షేపరూప మాయాశక్తి ద్వయకార్యము.

"మయి జీవత్వ మీశత్వం కల్పితం వస్తుతో న హి ।
ఇతి యస్తు విజానాతి స ముక్తో నాత్ర సంశయః ॥
శక్తిద్వయం హి మాయాయా విక్షేపావృతిరూపకమ్ ।
విక్షేపశక్తి ర్లింగాది బ్రహ్మాండాంతం జగత్సృజేత్ ॥
అంతర్దృగ్దృశ్యయో ర్భేదం బహిశ్చ బ్రహ్మసర్గయోః ।
ఆవృణో త్యపరా శక్తి స్సా సంసారస్య కారణమ్ ॥

అత్రా ప్యావృతి నాశేన విభాతి బ్రహ్మసర్గయోః ।
భేద స్తయో ర్వికారస్స్యా త్సర్గే బ్రహ్మణి క్వచిత్ ॥

నిద్రకు అనగా తూలావిద్యకు గల ఆవరణశక్తి విక్షేపశక్తులు తనయొక్క వ్యావహారిక రూపమును, వ్యావహారిక ప్రపంచమును మరుగుపరచి, స్వప్నరూప విక్షేపమును కల్పించగల సామర్థ్యము గలదనుట నిస్సంశయము. ఇక మూలావిద్యకు అనగా అనాద్య విద్యకు పరమాత్మయొక్క పారమార్థిక సచ్చిదానందపూర్ణత్వ మును మరుగుపరచి జీవేశ్వరజగద్భేదకల్పన చేయు విక్షేపశక్తి కలదనుటలో ఆశ్చర్యము లేదు. ఇట్టిదశలో అనేక పూర్వజన్మసుకృతపరిపాకముచే జీవుడు పరమేశ్వరాభిన్న పరమేశ్వరుని ఆరాధించి తదనుగ్రహ పాత్రుడై తద్రూపుడగు గురువుచే బోధితుడై అపరోక్షాత్మ సాక్షాత్కారము నొంది ఈ విధముగా భావించును.

"అలం వికల్పై రహమేవ కేవలం మయి స్థితం విశ్వ మిదం చరాచరమ్ ।
ఇదం రహస్యం మమ యేన దర్శితం సవందనీయో గురురేవ కేవలమ్ ॥
అనాత్మదృష్టే రవివేక నిద్రా మహం మమ స్వప్నగతిం గతోఽహమ్ ।
స్వరూపసూర్యే భ్యుదితే స్ఫుటోక్తై ర్గురో ర్మహావాక్యపదైః ప్రబుద్ధః ॥
కిం నప్రాప్య మతః పురా కి మమునా లబ్ధం విచారాత్మనా ।
యస్మా త్తత్స్వస్వరూప మేవ సతతం జాజ్వల్యమానం స్థితమ్ ॥
కింవాపేక్ష్య మహాసి మయ్యతితరా మానందబోధాత్మకే ।
ద్వైతాద్వైతవివర్జితే సమరసే మౌనం పరం సమ్మతమ్ ॥
విచారితమలం శాస్త్రం చిర ముద్గ్రాహితం మిథః ।
సంత్యక్త వాసనా న్మౌనా దృతే నాస్త్యుత్తమం పదమ్ ॥

ఇట్టి అత్యుత్తమ జ్ఞానభూమికారోహణమునకు శ్రీచక్ర బ్రహ్మాండపిండాండముల యందు, గురుదేవతా మంత్రముల యందు ఐక్యభావనారూప సర్వాత్మభావనా విధానము గురుప్రసాదైకలభ్యము. ఈ గ్రంథమున వివరింపబడినది. శాస్త్రముల యందు అనేక ప్రక్రియలు జీవబ్రహ్మైక్య ప్రతిపత్తి కొరకు కలవు. వానిలో నన్నిటికన్న శ్రీశంకరాచార్య శ్రీవిద్యారణ్యాచార్యాది గురుపరంపరా సుగృహీత మగు శ్రీ విద్యోపాసనావిధానము రమణీయతమము.

"యయా యయా భవేత్పుంసాం వ్యుత్పత్తిః ప్రత్యగాత్మని ।
సా సైవ ప్రక్రియా జ్ఞేయా సాధ్వీ సా చానవస్థితా॥"

అని వార్తికకారులు సెలవిచ్చిరి. ప్రకృతకర్తవ్యము.

"అనంతశాస్త్రం బహువేదితవ్య మల్పశ్చకాలో బహవశ్చవిఘ్నాః।
యత్సారభూతం తదుపాసితవ్యం హంసో యథాక్షీరమివాంబుమిశ్రమ్॥

శాస్త్రములు అగణితములు. ఒక శాస్త్రమును కూలంకషముగ తెలుసుకొనుటకు జీవితకాల మంతయుగూడ చాలదు. అంతరాయములు గూడ అనంతములు. అందుచే తీవ్రముముక్షువు సద్గురువు నాశ్రయించి తదనుగ్రహమునకు పాత్రుడై సంసారబంధవిముక్తికై గురూక్త విధానముగా భగవంతుని తను ధనమనస్సులచే సేవించవలెను.

"యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యోవై వేదాంశ్చ
ప్రహిణోతి తస్మై ।
తగ్ంహ దేవమాత్మబుద్ధి ప్రకాశం ముముక్షుర్వై శరణ మహం
ప్రపద్యే ॥

అను శ్రుతి ఈ విధముగ ముముక్షుకర్తవ్యము తెలుపుచున్నది. అద్వైత వేదాంతవిచారముచేయక మోక్షప్రాప్తియు లేదు.

“అవిచార్యైవ వేదాంతం మోక్షం యః ప్రాప్తు మిచ్ఛతి ।
స పిధాయాక్షిణీ ధామం కర్ణాభ్యాం ద్రష్టు మిచ్ఛతి ॥

అనువచనము వేదాంతవిచారము చేయక ముక్తిని గోరువాడు నేత్రములు మూసుకుని శ్రోత్రములతో సూర్యుని చూడ గోరుచున్నవానితో సముడని తెలుపుచున్నది. వేదాంత శాస్త్రము సమగ్రముగ శ్రవణముచేసినవారు, శ్రవణము చేయించినవారు, మననము చేసినవారుగూడ ప్రాకృతజనుల వలెనే శోకమోహ భయాదిష్టులగుటయేకాక, కామక్రోధ లోభాది దుఃఖములగుట అనుభవగోచర మగుచున్నది. అందుచేత ఇతరశాస్త్రములయందు వలె వేదాంతశాస్త్రమునందు గూడ శాస్త్రీయపదపదార్థజ్ఞానము నైపుణ్యము కలిగినను పరిపూర్ణ గురుదేవతానుగ్రహము లేనిదే అపరోక్షాత్మసాక్షాత్కారము జీవన్ముక్తియు కలుగనేరదు. ఈ విషయము -

“యస్య దేవే పరాభక్తిః యథా దేవే తథా గురౌ ।
తస్యైతే కథితా హ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః ॥”

అని సుబాలోపనిషత్తు స్పష్టముగా చెప్పుచున్నది. మరియు బ్రహ్మవిద్యాస్వరూపిణి యగు జగన్మాతయొక్క అనుగ్రహము లేనిదే బ్రహ్మవిచారము ఫలవంతముగూడ గాదు. ఇంద్రాది దేవతలుగూడ పరదేవతానుగ్రహము వల్లనే కృతార్థులై రని

ఉపనిషత్తులయందు వ్యాఖ్యాయికలు బోధించుచున్నవి. అట్టి పరదేవతోపాసనాక్రమమును పరహస్యముగా, సద్విజనసుబోధకముగా ఈ భావనోపనిషద్వివరణము "సర్వాత్మభావనాప్రమాక్ష్మ వ్యాఖ్య" తెలుపుచున్నది. మరియు ఇందు గ్రంథము మందు ఉపక్రాంతమైన షోడశోపచారపూజా రహస్యములుగూడ మహాగ్రంథసంధాయకమై యలరారుచున్నది. గ్రంథాంతమందలి శ్రీచక్రన్యాసాదులు శ్రీవిద్యోపాసకులకు తద్జ్ఞులకు సిద్ధిష్ట సంప్రదాయ మార్గదర్శకములుగా యున్నవని నావిశ్వాసము. నా కీగ్రంథమునకు టీక వ్రాయుటకగినంత విజ్ఞానము లేకున్నను శ్రీసాధన గ్రంథ మండలి సంపాదకులగు బ్రహ్మశ్రీ బులుసు సూర్యప్రకాశశాస్త్రిగారి ఆదేశానుసారము నాకు తోచిన భావమును ఇందు పొందుపరచుటయేగాక కొంతవరకు యుక్తమేమో యని తలచితిని.

"అవిదితగుణాపి సత్కవిభణితిః కర్ణేషు వమతి మధుధారామ్ ।
అనధిగత పరిమళాపి హి హరతి దృశం మాలతీమాలా ॥"

అను శ్లోకము నాయందు దృష్టాంతమైనది. ఇప్పుడు ఇంకొక చిన్నమనవి చేయుచూ దీనిని ముగించెదను.

భగవంతుడు దయామయుడు. భక్తజనవత్సలుడు. సంసార సాగర తారకుడు ఆయన మనకు చేయని ఉపకారములేదు. ఈ కలికాలములో గూడ సాధన గ్రంథ మండలి వంటి ఉత్తమ సంస్థవలన ఇటువంటి ఉత్తమ గ్రంథములు వెలువడుట వాస్తవముగా సర్వాంతర్యామి యగు భగవంతు డొనర్చు ఉపకార

ముగా భావించదగియున్నది. దానిని జనులు ఉపయోగించుకొనలేక పోవుట మాత్రము శోచనీయము-

ఇందుకు సర్వేశ్వరు డేమి చేయగలడు ? ఈ విషయ మొకచోట మనోహరముగ ఇటుల వర్ణితము.

"శాస్త్రం భూరి విజృంభమాణవిభవే స్వారాధనార్థం వపుః
స్వాధ్యాయాయ మనశ్చ బుద్ధి మమలాం లబ్ధుం చ తీర్థాదికమ్ ।
తత్త్వార్థానుపదేష్టు మూర్తిమగురుం దత్త్వా మగృహ్ణోదినః
కింకుర్యా త్తదపి భ్రమేమ యది కిం కుర్వీత సర్వేశ్వరః ॥

ఇట్లు సుజనవశంవదుడు

పింగళ మాఘ
కృష్ణాష్టమి
గురువాసరము
2 3-1978

చింతలపాటి
వీరనీలకంఠ కుటుంబరావుశాస్త్రి
కొ ప్ప ర ం

# పు రో వా

## శ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరరావుగారు

శంకరకృపా సంపాదకులు

మోక్షసాధకమైన బ్రహ్మవిద్యకు రూపాంతరమే శ్రీవిద్య. దీనియందు సమయాచారము అంతర్యాగయుక్తమైనది. ఈ అంతర్యాగమున పెక్కు పద్ధతులు కలవు. అయితే అన్నియు

ఆత్మానుసంధాన వినియోగములే. చతుర్విధ ఐక్యానుసంధానము షడ్విధ ఐక్యానుసంధానము (శుభాగమ పంచకసమయాచార) ప్రసిద్ధములు. భావనోపనిషత్తునందొక ఆత్మానుసంధాన మహాప్రయోగ విధానము కలదు. ఇది చాల గుప్తమార్గము. ఎన్నియో పుణ్యఫలపరిపాకమున్న వారికిగాని లభింపనిది. దీని నేను 1963 లో శ్రీ చక్రవిలసనము అను గ్రంథమునందొక లఘు వివరణము వ్రాసియుంటిని.

నేను నాకు మిత్రులు - సమయాచారనిష్ఠులు నగు బ్రహ్మశ్రీ దువ్వూరి నరసింహమూర్తిగారు వారి సమాదేశమైన విపులవ్యాఖ్యానమును సంతరించినారు. వీరు సమయాచారము నందు అధీతిబోధాచరణ ప్రచారములందు పరిపూర్ణానుష్ఠానము గలిగి కృతకృత్యతనందిన గృహస్థు. సమయాచార మనగా పరిశుద్ధమైన వైదికాచారము. వశిష్ఠసనకాది బ్రహ్మర్షి మార్గోపదిష్టము.

ఈ గ్రంథకర్త బ్రహ్మశ్రీ నరసింహమూర్తిగారు స్వగురు కటాక్షమునకు పాత్రులై ఈ గుప్త విద్యయందు ఉన్నతకక్ష్యలు సాధించిరి. వీరి గురువు ప్రసిద్ధులైన (శ్రీకాకుళవాసి) బ్రహ్మశ్రీ ఈశ్వర సత్యనారాయణశర్మగారు.

భావనోపనిషన్మహాప్రయోగము సామాన్యజనసులభ మైనది కాదు. శమాది గుణసంపత్తి కలిగి ఇంద్రియనిగ్రహ మున్నవారికే మనస్సును శాసించుటకు శక్తి లభించును. ఇట్టి

విద్యలో మర్మములను సమన్వయింప జాలిన ఈ గ్రంథకర్త బహు గ్రంథము విద్యామర్మజ్ఞుడు. విద్యలను చదువుట వేరు మర్మములు తెలియుట వేరు. మర్మముల తెలియుటకు విద్యాస్వరూపిణియైన శ్రీదేవి కరుణలభింపవలెను. గురుకటాక్ష మొందవలెను. ఈ గ్రంథకర్త కవి లభించుటవలననే ఈ వ్యాఖ్యానమును ప్రకటించినారు.

శ్రీశంకరభగవత్పాదులవారు వశిష్ఠాది శుభాగమపంచక విద్యల తరువాత సమయవిద్యకు ప్రవృత్తిని కూర్చినవారు. ఆగమములందు శ్రీభగవత్పాదుల ప్రపంచసారతంత్రము మౌలిక మైనది. దానికి శ్రీభగవత్పాదుల శిష్యులైన శ్రీ పద్మపాదాచార్యులవారి వ్యాఖ్యానము కొంత లభించుచున్నది. శ్రీ భగవత్పాదులవారు ప్రపంచసారమునందును, త్రిశతీభాష్యమునందును అంతర్యాగమునే ధ్వనించినారు.

శ్రీలలితాసహస్రనామావళిలో 'చింత్యాజగదధిష్ఠాన' అను నామమునకు భాస్కరరాయల సౌభాగ్యభాస్కరములోని వ్యాఖ్యానము అసమీచీనముగ నున్నది. ఈనామమునకు సన్నిహితముగా శ్రీభగవత్పాదుల త్రిశతీవ్యాఖ్యానము నందు ఉపనిషత్సమ్మతముగ శ్రీవిద్యావ్యాఖ్యాన మున్నది.

శ్రీ భగవత్పాదులు బ్రహ్మవిద్యాసారముగ రచించిన "శ్రీదక్షిణామూర్తి స్తోత్రము"నందు అంతర్యాగప్రయోగమును సూచించిరి. అట్లే శ్రీభగవత్పాదుల శిష్యులైన శ్రీసురేశ్వరా

చార్యులవారు శాస్త్రమునకు రచించిన మానసోల్లాసవార్తికము సంభావ్నది. ఇట్టివి సూక్ష్మములు. ఇవి తెలిసినవాడే వ్యాఖ్యాత.

ఈ వ్యాఖ్యానగ్రంథము సాధకజనోపయోగకరమై లోక కళ్యాణమును సాధింపగలదని విశ్వసించుచు ఈ వ్యాఖ్యాతను అభినందించుచున్నాను.

పింగళ పూర్వ శు॥
దశమి మంగళవారము
(20-12-1977)
మదరాసు

తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు
(శ్రీశంకరకృపా సంపాదకుడు)

శ్రీ మాత్రే నమః

# నే స్తుని మాట

ఉపనిషన్మంత్రాధ్యక్షుడు

డా. శ్రీ ఈశ్వర సీతారామధన్వంతరిగారు
ధన్వంతరిక్లినిక్ - శ్రీకాకుళం.

"వందే గురుపదద్వంద్వ మవాఙ్మనసగోచరం ।
రక్తశుక్ల ప్రభామిశ్ర మతర్క్యం త్రైపురం మహః ॥"

శ్రీ గురుభ్యోనమః, మహాదేవ్యై నమః

శ్రీ పరసుఖానంద నాథ దీక్షానామము గల బ్ర. శ్రీ దువ్వూరి నరసింహమూర్తిగారు, నాకు సతీర్థులు. నాకు పితామహులును, బ్రహ్మీభూతులు నగు శ్రీ శ్రీయానందనాథావ

నాములను బ్రహ్మశ్రీ ఈశ్వర సత్యనారాయణశర్మగారితోడ శ్రీవిద్య లెస్సగ ఆచిన సాధకోత్తములు. శ్రీ గురు కటాక్ష పీఠాభాగ్యము నొందిన భాగ్యవంతులు.

శ్రీ నరసింహమూర్తిగారిది వేదవేదాంగవిదుల కుటుంబము. వీరును తాతలనాఁటి మూటలగట్టుకొన్నారు. బహు నైష్ఠికులు. నోటిబాస దయ్యపునులలో పట్టున్న పట్టము పుచ్చుకున్న దిట్ట. స్థానిక పురపాలకోన్నత పాఠశాలలో నాంగ్ల అంకవిద్యాబోధకులై వేనవేలు శిష్యుల ననుగ్రహించిన శిష్యవత్సలుడు. ప్రతిగ్రహబుద్ధి లేశమే కోశమందు నెఱుగని నిగర్వి. విజ్ఞానఖని.

ఇక్కాలమున నే నెఱిఁగినంతవఱకు గీతలందు చెప్పిన జీవన్ముక్త లక్షణములు ప్రత్యక్షముగ జూచుట ఈ యుపాధి యందే. అట్టిరలు తమపండిన యనుభవముతో గ్రంథరచనము నకు పూనుకొనుట మనపున్నెము పంట. మహాత్ములు గ్రంథ రచనమున కియ్యకొనుట లోకానుగ్రహమునకె. దీన వారి కొఱకున దేముండును !

మా తాతగారు పలుమాఱు నాతో ననుచుండెడివారు. "నాన్నా ! రామా ! చరజన్మమున లభ్యమగు శ్రీవిద్య నాతోసరి. సరదాకైన నాయకుఁడును మీకు లేదు. ఈ బం దెడు పరకు నెవఱికీయనురా!" యని. లౌకిక ప్రపంచముల వ్యాపార నిర్మగ్నుడను, శ్రీవారి బహిఃప్రాణము నగు నను జూచి కుందెడివారు.

శ్రీవిద్యా సంప్రదాయ మర్మజ్ఞులగు పితామహులగు ముదిమి పై బడి లోపాప్పు బలిసి అధికారి శిష్యునకై వేచి యుండునంతలో నొక సుప్రభాతమున శ్రీవిద్యాభిక్ష కోరి శ్రీమాత్రాదేశముగ శ్రీనరసింహమూర్తిగారు శ్రీవారిపాదములపై బడిరి. ఇది యోగికసాధన ప్రధానమును, శ్రమాది సంప దధికారప్రధాన మును విశ్వయాగుట నందఱు క్షించినను దీక్షాదానము చేయ నియ్యకొనకుండుట చే నాడుగుడును. అధికారి శిష్యలాభమునకై నానాటు మాతాతగారి సంబర మంబర మంటినది. కావుటచే గురుశిష్యబంధము రక్తసంబంధముకన్న మిన్నయగుట ఇకశిష్యవిషయమున శ్రీనరసింహమూర్తిగారు శక్తిపాతపూర్వక దీక్షాదానము నొసంగిన ముహూర్తముననే అమ్మ పాయి నొక గ్రుక్కెడు ద్రాగి గట్టిని గ్రోచిన గనని. ఆమహోత్సవవేళ శక్తిపాత లక్షణములు శిష్యోపాధి యందు సమగ్రముగ ద్యోతకమైన వానిలను నేను నాక్షినుట గురుమిత్ర స్తుతికి గాదు. ఈ నామాటలు పై యిరువురి మన నా గౌరవాభిమానముల యుబుసునకు గాక దీక్షాదాన విశేషములు బయల్పడుటకే యని సద్విమర్శకులకు తెలియకపోదు.

"సర్వాత్మభావసామ్రాజ్ఞి" నామక మగు నీభావనోపనిషద్వ్యాఖ్య సాధనమర్మములు నన్నిటిని హస్తామలకముల జేసి, భావనాగమ్యయు, శ్రీ చక్రరాజ్య సామ్రాజ్ఞియు నగు శ్రీమాత తత్త్వమును సుబోధము చేయుననుట నిస్సందేహము. సర్వానుగ్రహభాగ్యలభ్యము, చిరాభ్యస్తసాధనా

ఫలమును, వరివస్యారహస్య పూర్ణమును, సంప్రదాయమున్నూ సాంద్రము నగు నీ గ్రంథమును రచించిన గ్రంథకర్తయగు నరసింహామూర్తి గారును, పండితామోద మనోహరముగ సర్వాంగ సుందరముగా నచ్చున బెట్టిన సోదరులు, శ్రీ "సాధన" శాస్త్రిగారును, అచ్చు వెచ్చపు మొత్తపు బరువుమోసిన గ్రంథకర్త ప్రియాంతేవాసి శ్రీ రాఘవయ్యచౌదరిగారును ఇట్టిసత్కార్యమున సమభాగులై పండితనామయురాశీః పాత్రులై, శ్రీమాతృ కృపాపాత్రీభూత జనులై, అమ్మను సేవాతత్పరు లవ దగు నిట్టిగ్రంథము లోకమ్ము అంగీకరించిచ్చి శ్రీ విద్యా ప్రచారమున సహాయము గల్పింతురు గాక !

సాధనారంగమున ఎక్కు పట్టును తెలిసిన తద్విద్యా విదుష్మణులకును సామాన్య సాధకులకు నీగ్రంథరత్నము శిరోధార్యమై బహుప్రచారము నొంది, అచిరకాలమున పునర్ముద్రణా భాగ్యము నొందగలదని నే నాశించుచున్నాను. తథాస్తు.

దీని గురుమిత్ర స్మరణము ముఖాముఖి చేయు నవకాశము కల్పించిన సూర్యప్రకాశశాస్త్రిగారికి కృతజ్ఞతాంజలి సమర్పించి శెలవుగొను చున్నాను.

పింగళి వీధి
శ్రీకాకుళం
18—2—1978

సాధక విధేయుడు
డా. ఈశ్వర సీతారామకృష్ణస్వామి.

# పరిచయము

శ్రీ శంకర భగవత్పాదుల శ్వేతాశ్వతరము, నృసింహ పూర్వతాపిని యను నుపనిషత్తులు గూడ ప్రత్యేకముగా వ్యాఖ్యానించిరి. ఆత్మశక్తి యను నద్వైత పరమానందాత్మ స్వరూప మీయుపనిషత్తులలో నిరూపించ బడినది. భావనో పనిషత్తు, శాక్తోపనిషత్తులలో చరమసీమ నధిష్ఠించినది. దీనికి శ్రీభాసురానంద వ్యాఖ్యగలదు. దత్తాత్రేయసంహిత, శక్తి సూత్రములు, పాదుకాపంచక స్తవము శ్రీశంకరాచార్యకృత దక్షిణామూర్తిస్తోత్రము, దానికి శ్రీ సురేశ్వరాచార్యులు వ్రాసిన మానసోల్లాస వార్తికము, మరికొన్ని యుపనిషత్తుల లోని ప్రమాణవాక్యములు గ్రహించి సమయాచార సంప్రదాయానుసారము, సాధ్యమయినంత సులభముగ తెలుగు భాషలో వ్రాసితిని శ్రీవిద్య శంకరాద్వైత ప్రతిపాదిత యగు వేదమాతయొక్క రూపాంతరమే యని నిరూపించితిని.

శ్రీచక్రార్చన మంత్రార్థ సహితముగ సుమారు ముప్పది సంవత్సరములు మాశ్రీశ్రీయానందనాథుల సాన్నిధ్యమున నభ్యసించు భాగ్యము నాకబ్బినది. "బ్రహ్మవిద్యా ప్రచారకో భవ" యని మాగురువుగారి యాశీర్వచనము. అహంకారాతీతమై, మహత్త్వావిష్కార రూపిణి యగు పరదేవతయొక్క ఆనందావేశ భాగ్యముచే నీ వ్యాఖ్యాన ముద్భవించెనని మనవి.



గ్రంథకర్త:

శ్రీ పరసుఖానందనాథ

శ్రీ దువ్వూరి నరసింహమూర్తి.

# పరిచయము

శ్రీ శంకర భగవత్పాదుల శ్వేతాశ్వతరము, నృసింహ పూర్వతాపిని యను నుపనిషత్తులు గూడ ప్రత్యేకముగా వ్యాఖ్యానించిరి. ఆత్మశక్తి యను నద్వైత పరమానందాత్మ స్వరూప మీయుపనిషత్తులలో నిరూపింప బడినది. భావనో పనిషత్తు, శాక్తోపనిషత్తులలో చరమసీమ నధిష్ఠించినది. దీనికి శ్రీభాసురానంద వ్యాఖ్యగలదు. దత్తాత్రేయసంహిత, శక్తి సూత్రములు, పాదుకాపంచక స్తవము శ్రీశంకరాచార్యకృత దక్షిణామూర్తిస్తోత్రము, దానికి శ్రీ సురేశ్వరాచార్యులు వ్రాసిన మానసోల్లాస వార్త్తికము, మరికొన్ని యుపనిషత్తుల లోని ప్రమాణవాక్యములు గ్రహించి సమయాచార సంప్రదా యానుసారము, సాధ్యమయినంత సులభముగ తెలుగు భాషలో వ్రాసితిని శ్రీవిద్య శంకరాద్వైత ప్రతిపాదిత యను వేదమాతయొక్క రూపాంతరమే యని నిరూపించితిని.

శ్రీచక్రార్చన మంత్రవ్యాఖ్య సహితముగ సుమారు ముప్పది సంవత్సరములు మా శ్రీశ్రీయానందనాథుల సాన్నిధ్య మున నభ్యసించు భాగ్యము నా కబ్బినది. "బ్రహ్మవిద్యా ప్రచారకో భవ" యని మాగురువుగారి యాశీర్వచనము. అహంకారాతీతమై, మహాత్రిపురసుందరీ రూపిణీ యను పరదేవతయొక్క ఆనందావేశ భాగ్యముచే నీ వ్యాఖ్యాన మువ్రాసితినని మనవి.



గ్రంథకర్త:

శ్రీ పరసుఖానందనాథ

శ్రీ దువ్వూరి నరసింహమూర్తి.

శ్రీ మహామహోపాధ్యాయ శ్రీమదప్పయ్య దీక్షితులు శాక్తేయమతస్థులకు సంగ్రహవ్యాఖ్య వ్రాసిరి. సమయాచారులకు గురుపరంపరలో చేర్చదగినవారు. తమిళ దేశీయులు. గ్రంథ విస్తరభీతిచే నది యంతయు తెలిగించలేను. అందు కొన్ని విశేషములు మాత్రము సాంధ్రీకరించితిని. షోడశోపచారములు ప్రసిద్ధములు. దాని వ్యంగ్యార్థము గ్రంథాదినే వివరించితిని.

సూచన : 64 ఉపచారముల వ్యంగ్యార్థమేమి ?

---

శ్రీ పరశురామ కల్పసూత్రములలో చెప్పబడిన చతుష్షష్ట్యుపచారపూజ శ్రీమల్లలితాంబకు మాత్రము చేయుదురు. నీ ప్రాణశక్తి దేవతకు ప్రాణప్రతిష్ఠ చేసి యారోపణచే దేవతాభిన్నత్వముచే నాభోగముల ననుభవించుచున్నావు. నాటక ప్రదర్శనములో గాని, చలనచిత్రములో గాని, నాయికా నాయకుల యనుభవములు నీవే యనుభవించుచున్నట్లా రోపించుకొని యానందించుచున్నావుగదా. దీనిని ఆంగ్లములో Projection of Personality అందురు. అట్లే శ్రీ రాజరాజేశ్వరికి, కనకచింతాకము, కటిసూత్రము, పాదాంగుళీయకము మొదలగు బాహ్యోపచారములు సమర్పించుచు, నంతరయజనములో నాయా స్థానములలో నమృతస్రావము గల్పించుకొనుట తెలియవలెను.

ఆరార్తికమును తొమ్మిది దీపములు తొమ్మిదిసార్లు త్రిప్పుట లోపలి తొమ్మిదిచక్రములలో తేజోవికాసము ధ్యానించుటకే "ఆరార్తికం దీయతే మమ సిద్ధయే."

హస్తప్రక్షాళనము, గంధధూపము మొదలగు నుపచారము లన్నియు, ఏ యాత్మాభిన్నయగు శృంగార నాయికయగుటకు శ్రీచక్రనగరసామ్రాజ్ఞికి ఆరోపించి "రసోవైసః" యను భూమికను చేరును. అదియే "శ్రీకామేశ్వరాంకపర్యంకోపవేశనం కల్పయామి" యను నుపచారమున కర్థము.

శ్రీ శ్రీయానందనాథ దీక్షానాములగు, శ్రీ ఈశ్వర సత్యనారాయణశర్మగారి శిష్యకోటిలో నొకడ "బ్రహ్మవిద్యా ప్రచారకో భవ" యను వారి యాశీర్వచనముచే గురుచరణ శుశ్రూషగా భావించి "భావనోపనిషత్తు సర్వాత్మభావ సామ్రాజ్ఞి" యను తెలుగుటీక వ్రాసితిని.

షోఢాన్యాసములు శ్రీవిద్యార్ణవములో గలవు. అందలి శ్రీచక్రన్యాసము (ఖడ్గమాలాన్యాసము) మాత్ర మిందు చేర్చితిని అది భావనోపనిషదనుష్ఠానమునకు ప్రథమ సోపానము కాగలదని యాశ. "గ్రహన్యాసము" నే వ్రాసిన "నవగ్రహ పూజా ప్రయోగములు" అను గ్రంథములో చేర్చితిని. ఆ గ్రంథముగూడ శ్రీసాధన గ్రంథ మండలివారే ప్రచురించుచున్నారు. త్వరలో నావిష్కరింపబడును.

ఈ వ్యాఖ్యపేరు "సర్వాత్మభావసామ్రాజ్ఞి" ఏకత్వము సత్యము. భిన్నత్వము మిథ్య. జగత్తు శాశ్వతమే. మానవజీవితము శాశ్వతముగాదు. భిన్నత్వభ్రాంతి తొలగుటయే సర్వాత్మత్వ మహావిభూతి. అట్టి యోగి సంకల్పసిద్ధుడు, మహా



శ్రీ మండవ రాఘవయ్యగారు



శ్రీమతి మండవ సీతారావమ్మ

రాజులతో సమానుడై యానందము ననుభవించును. అతడే రాజరాజేశ్వరి. యోగుల నుత్తరదేశమున మహారాజని పిలుతురు. జీవన్ముక్తస్థితి యను తురీయావస్థను చెప్పు నివ్యాఖ్య మహాశ్రీచక్రనగరసామ్రాజ్ఞి, "సర్వాత్మభావసామ్రాజ్ఞి"యని తనపేరు తానే స్వీకరించినది. ఆమె పారమ్య మామెకే తెలియును.

—గ్రంథకర్త

## శ్రీ మండవ రాఘవయ్యచౌదరి గారికి ఆశీస్సులు

శ్రీ మండవ రాఘవయ్యచౌదరిగారు కృతకృత్యులు. దేవాలయ, తటాకాది ప్రతిష్ఠలను సత్సంతానము నందుడు. బ్రహ్మవిద్యాప్రతిష్ఠానము చేయు గ్రంథప్రతిష్ఠయు, సత్సుకృతమే.

వీరు గుంటూరుజిల్లా తెనాలితాలూకా, గోవాడగ్రామము వారు. ఇప్పుడు తమిళదేశములో, తంజావూరు జిల్లాలో తిరువారూరు గ్రామమున నున్నారు. వీరి కుమారులు, శ్రీజగన్మోహనరావు, శ్రీజయరాములు మద్రాసులో వ్యాపారులు. సకలైశ్వర్యములు సద్గుణములుగల వారిని వరించి వచ్చును.

తిరువారూరెక్కడ, శ్రీకాకుళమెక్కడ? ఏదియో జన్మాంతర సంబంధము. మా శ్రీశ్రీయానందనాథులు-శ్రీ ఈశ్వర సత్యనారాయణశర్మగారు వ్రాసిన పుస్తకములు నేను వ్రాసిన పుస్తకములు చదివి, అనంతరూపిణి యగు లలితాంబ యావేశభాగ్యముగల్గి, తన ప్రాక్తన జన్మవిద్యయగు శ్రీవిద్యను, గురుపరంపరాగతమైన దానిని, అంతర యజనరహస్యములతో సక్రమముగా నేర్వవలెనను నుత్సాహముతో నీయూరు వచ్చిరి. మా గురుదేవులు సిద్ధిరంటికని తెలిసి నాతో శ్రీవిద్య చెప్పిరి. గురుశిష్య సంబంధము గూడ వచ్చినదియు రూపమగదా! పరసుఖానందనాథ దీక్షానామములు.

వీరు గొప్పదాతలు. తమిళదేశమున పెద్దదేవాలయములలో భోగములు జరిపించుట, పూజారులకు వార్షికములిచ్చుట, బ్రాహ్మణులకు దానములుచేసి సత్కరించుట, హోమములు, యాగములు చేయించుట, లెక్కలేని సొమ్ము దైవకార్యములకు వినియోగించుటయు వీరి సహజసద్గుణములు.

ఇట్టి గ్రంథములెన్నని యచ్చువేయించగలరు. దీనిని ఆంగ్లములోనికిమార్చి యచ్చు వేయించమనిరి. ఆంగ్లములో నున్నత పరీక్షలు ప్యాసయి, ఆభాషలో పాండిత్యముగలవాడనే కాని, ఇట్టివి గురుముఖమున నేర్వవలెనుగదా! తెలుగువారిలో నుపాసకులు సంతసించిన చాలునంటిని. ఉత్తరదేశములోను దక్షిణదేశమునను మంత్రశాస్త్ర గ్రంథములకు కొదువలేదు. తెలుగుదేశమున శ్రీవిద్య విరళముగ నున్నది.

తిరువాయూరులో శీతోత్సవాలంకారసహిత శ్రీత్యాగరాజ రాజ సాంబశివ సాన్నిధ్యమునందు, శ్రీ రాఘవయ్యచౌదరి గారు అపమృత్యువును జయించిరి. ఆ త్యాగరాజ రథముపై నాకు పూర్ణదీక్షిత సన్మానము చేయించిరి.

చి॥ సౌ॥ సీతారామమ్మ, ఈయన ధర్మపత్ని, మహా సాధ్వి. ధర్మార్థకామమోక్షములలో భర్తతో భాగస్వామ్యము వహించినది.

శ్రీచౌదరిగారి ప్రోత్సాహమే నా యీ గ్రంథరచనకు కారణము. గ్రంథముద్రణకగు వ్యయము శ్రీ చౌదరిగారు భరించిరి.

ఆంధ్రదేశమున నాదర్శప్రాయమైన యీవంశము సకలైశ్వర్యములతో నాచంద్రతారార్కము వృద్ధినందుగాక !

శ్రీరాజరాజేశ్వరి! మందహాస్యాయ భవున్
శ్రీ రాఘవున్ చౌదరిన్
దారాపుత్ర సమస్త బాంధవయుతున్
దాతన్ దయన్ప్రోవుమా !
శ్రీరాజిల్లగ, పూర్ణదీక్షితునిపై
శ్రీవిద్య సాధించుచున్
శ్రీరాజిల్లిత యోగమార్గరతుడై
దీర్ఘాయుడై వర్ధిలన్.

—గ్రంథకర్త

# కృతజ్ఞత

'శ్రీ సాధన గ్రంథ మండలి' వ్యవస్థాపకులు, మాకు గురుతుల్యులు. శ్రీ బులుసు సూర్యప్రకాశశాస్త్రిగారు ప్రచురణ కర్తృత్వము వహించుట నాభాగ్యము. ఆచోటనున్నచో నీగ్రంథము కావలసినవారి కందగలదని నాయూహ. వీరనేక గ్రంథములు ప్రచురించి వేదధర్మప్రతిష్ఠాపనము చేయుచున్నారు. తెలుగుదేశములోని యన్ని గ్రంథాలయములవారును, సాధన గ్రంథ మండలి పుస్తకములు తెప్పించి సామాన్యుల కందుబాటులో నుంచినచో భారతీధర్మము నుద్ధరించిన వారగుదురు. శ్రీమల్లలితాంబ వీరికి దీర్ఘాయురారోగ్యైశ్వర్యములిచ్చి, యాధ్యాత్మికవిద్యా బోధకములగు ననేక గ్రంథముల ప్రచురింప జేయుగాక !

జగద్గురువులు శ్రీ శృంగేరిపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ అభినవ విద్యాతీర్థస్వామివారు, ఆశీర్వచనముల ననుగ్రహించిరి. వారికి అనేక నమస్కారములు.

కోరినతోడనే పీఠిక వ్రాసియిచ్చిన బ్ర॥ శ్రీ చింతలపాటి వీరనీలకంఠ కుటుంబరామశాస్త్రిగారికి, "ప్రకోణి" అనుగ్రహించిన "శంకరకృప" సంపాదకులు, శ్రీవిద్యాసపర్యా పద్ధతి, శ్రీచక్రవిలసనము, మొదలగు గ్రంథరచయితలు అగు బ్ర॥ శ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరరావుగారికిని, నా నమస్కారములు.

ఈ గ్రంథమును పరిశీలించి, "నీస్తుతిమాట" వ్రాసిన మానుషదేవుల పౌత్రులు, వైద్యులు, పండితులు, ఉపాసకులు, శ్రీ శాకలమండలి ఉపనిషన్మందిరాధ్యక్షులు, వేదమార్గప్రచారకులు, వదాన్యులు అగు డా. శ్రీ ఈశ్వర సీతారామధన్వంతరి గారికి, ఈ భావనోపనిషత్తువ్యాఖ్యను పరిశీలించి, ప్రకటించుటకు ప్రోత్సహించిన,-మా పరమగురువు శ్రీ పవేల లక్ష్మీవస్తు గారి శిష్యులు, మా గురువుగారి సతీర్థులు, సమయాచారులు, కర్మిష్ఠులు, శ్రీవిద్యోపాసకులు, మహాపండితులు చీపురుపల్లిలో ఆంధ్రోపాధ్యాయులు అగు శ్రీవడ్లమాని ఈశ్వరశర్మగారికిని కృతజ్ఞుడను.

భక్తి మార్గప్రచారకమగు శాక్తపీఠిని పండితలోకము ఆదరించునని విశ్వసించుచున్నాను.

శ్రీ శాకకము
పింగళ
ఉత్తరాయణము
14—1—978

ఇట్లు
శాక్తబంధుఁడు
శ్రీవరసుధానంద దీక్షానాముఁడు
శ్రీదుప్పూరి నరసింహమూర్తి

# మండలి మాట

'అంతర్ముఖ సమారాధ్యా బహిర్ముఖసుదుర్లభా.'
—ల. స. నా.

అంతర్ముఖులైన భాగ్యశాలురే ఆత్మాభిన్నమైన అంబిక నొక్కటి యొడిని జేరి 'అహం బ్రహ్మాస్మి' యన్న అనుభూతిని

తనయందు బంధించుకొని బ్రహ్మనిష్ఠుడై ప్రకాశించును. అన్యులు కాదు-అనునది యెల్లరెరింగినదే.

సహజముగా మానవుడు బహిర్ముఖుడు. శ్రోత్రాదులైన ఇంద్రియములద్వారా శబ్దాదివిషయముల వంకకు బరువెత్తుట వాని చిత్తమునకు సహజగుణము. సిద్ధులైన సద్గురువుల అనుగ్రహముచేతను, శాస్త్రప్రోదితమైన పద్ధతుల సాధనవిధిచేతను మాత్రమే చిత్తము అంతర్ముఖమగును.

అంతర్ముఖత యనగా—దృశ్యమునుండి దృష్టిలోనికి దానినుండి మనస్సులోనికి-దానినుండి బుద్ధిలోనికి-దానినుండి 'బుద్ధేరాత్మా మహాన్ పరః' ఆత్మవస్తువును చేసుకొనుట. ఇట్టి 'వెనుకకుగే' అంతర్ముఖత.

'హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖం' మనస్సు మూతవలె సత్యమైన ఆత్మవస్తువును కొంచెమును కనబడకుండునట్లు మూసియుంచినది. మనస్సునకు అవ్వల ఆత్మ-ఈవల సర్వప్రపంచము ఉన్నవి. మనస్సుయొక్క ఈ జాలమునుండి తప్పించుకొనుట అసాధ్యం కాకపోయినా అసాధ్యమే.

ఈ అసాధ్యమును సుసాధ్యమొనరించుటకే మహాత్ములు ఎన్నో యుక్తియుక్తములైన విధానములను పేర్కొన్నారు. నిర్గుణమైన పరబ్రహ్మస్వరూపము నుపాసించు విధానమును చెప్పినట్లే సగుణమైన భగవత్స్వరూపోపాస్తినికూడ పేర్కొనినారు. ఈ సగుణ నిర్గుణములకు మధ్యలో తంత్ర

ములు తెలిపినవి. తంత్రశాస్త్రములు-ఒకవంక సగుణోపాసనను ప్రస్తావించును-ఒకవంక నిర్గుణసాధనను ప్రస్తావించును. ఇందుచే నివి సరూపమునుండి అరూపమునకు శీఘ్రగతిని చేర్చగల అక్షరాలులై యున్నవి. ఇట్టి అక్షరాలులయందు శ్రీచక్రోపాసనము శ్రేష్ఠమైనది. వేదశాస్త్ర సమ్మతమైనది.

ప్రథమమున సాధకుడు శ్రీచక్రార్చనమును బహిర్ముఖముగనే ఆరంభించును. క్రమముగా దాని బహిర్ముఖత లోపించును—దాను

‘అహం దేవీ నచాన్యో౽స్మి బ్రహ్మైవాహం నశోకభాక్’ అన్న అనుభూతిని గడించుకొనును. దానియొక్క- దివ్యమైనయట్టి అనుభూతికి మిక్కిలి దోహద మొనరించు దానిలో ‘భావనోపనిషత్తు’ అగ్రగణ్యమైనది. ఇందు శ్రీచక్రమునకు పిండాండ బ్రహ్మాండములకు అభేదము ప్రవచింపబడినది.

నీశరీరమే నవావరణలుగల శ్రీచక్రము. ఈ శరీరయంత్రమునందధివసించియున్న అచ్చపు జ్ఞానమే శ్రీదేవి. ఆమెకు నీకును భేదములేదు’ అని ఈ ఉపనిషత్తు "తత్త్వమసి, తత్త్వమసి" అని హెచ్చరించుచున్నది.

ఈ హెచ్చరికను శ్రీగుర్వనుగ్రహముచే లెస్సగాఁ దెలిసికొని, తామానందించి-ఇతరులకీ హెచ్చరికను శాస్త్రీయ విధానముచే నందింపగల సమర్థులు శ్రీపరసుఖానందనాథ దీక్షానాములు బ్ర. శ్రీ దువ్వూరి నరసింహమూర్తి గారు. శ్రీ శ్రీ స్వానందనాథాపరనాములైన బ్ర.శ్రీ ఈశ్వర సత్యనారాయణశర్మగారి శిష్యులందుఁ బ్రముఖులైన మన శ్రీగురువుల

వలె ఆత్మతత్త్వప్రతిపాదకములు సాధకజనోపకారకములునగు 'కుండలినీశక్తి, ఈశావాస్యోపనిషత్తు' మున్నగు గ్రంథములను ఈవఱకే రచించియున్నారు. ఇప్పుడు భావనోపనిషత్తుయొక్క సర్వాత్మభావసామ్రాజ్య వ్యాఖ్యను తమ అనుభూతిని జోడించి తెన్నగా అనువదించి శ్రీగురువులవలెనే మండలియందు అవాప్తింప నొసంగిరి.

'యథావృక్షస్య సంపుష్పితస్య దూరాద్గంధో వాతి'

'చక్కఁగాఁ బూచిన చెట్టునుండి సువాసనలు దూరమునకు వ్యాపించును.' శ్రీపరసుఖానందులయొక్క—వారి గురువులైన శ్రీ శ్రీయోగానందనాథులయొక్క- సామర్థ్యమును తెలుసు నేలకు మిక్కిలి దూరముగా తంజావూరులోనున్న శ్రీమంతా రాఘవయ్యచౌదరిగారు గ్రహించుట వారి ద్రాఘీయసియైన దృష్టికి నిదర్శనము. శ్రీరాఘవయ్యగారు శ్రీపరసుఖానందనాథులచే శ్రీవిద్యాదీక్షను బడసి తమగురువులయొక్క యీ రచన అచ్చగుటకు వ్యయమును అహోభాగ్యముగా తలంచి భరించినారు. శ్రీమాత ఈగురుశిష్యులచే నిట్టికృతుల నింకను వెలయింపజేసి సాధకలోకసందేహములను తొలగించి మన్ని రను కృతకృత్యులుగా నొనరించుగాత మని ప్రార్థించుచున్నాను.

కాళయుక్తి ఉగాది<br>తెనాలి<br>8-4-1978

ఇట్లు<br>బులుసు సూర్యప్రకాశశాస్త్రి<br>వ్యవస్థాపకుడు - సాధన గ్రంథ మండలి

ఓం ఈం నమః

# షోడశోపచార పూజారహస్యము

## 'దేవుడు జనవిద్య'



నిరాకారుడగు దేవత, మన మిచ్చిన ధూపదీపాదు లెట్లు స్వీకరించును-అని యడుగుదురు. ఈ వ్యంగ్యార్థమును తెలియనిదే సామాన్యులకు విశ్వాసము పోవుచున్నది. అనుభూతి లేనిదే సంపూర్ణ విశ్వాసము కలుగదు. సర్వాత్మ భావనయే రహస్యము. ఇది గురుముఖమున నేర్వవలెను.

మానస పూజాస్తోత్రములు అన్నిదేవతలకు గలవు. "యోగో వృత్తినిరోధః" ఇంద్రియచైతన్యము రగుల్కొల్పి దాని నేకత్వములో లయముచేయు నభ్యాసముచే సాధ్యాత్మిక శక్తి గల్గును. నేటి మనస్తత్వశాస్త్రము (Psyco Analysis) లో దానిని సూపరీగో (Super Ego) అందురు. యోగ ధర్మములో నింద్రియనిగ్రహములో జీవించని వాని కీలోకము లోని సుఖముగూడ గలుగదు.

"నాయం లోకోస్త్యయుక్తస్య" - (గీత)

సంగ్రహముగ, 16 ఉపచారముల యర్థము మనవి చేయుదును. చంద్రుని 15 కళలలో నంతర్లీనమైన 16 వ కళ- 'సాదాకళ'. అది నీరాజనమను నుపచారములో దర్శించు

యోగచక్షువు పరదేవత భక్తుడు - ప్రసాదించుగాక! ఈ గ్రంథములోని, భావనోపనిషదనుష్ఠాన ఖండములో నుపచారముల యర్థము గలదు.

1. ఆవాహనము :

తనలీలచే సంగీకరించి భక్తులను రక్షించుటకు చైతన్యమూర్తిగ నవతరించిన పరదేవతను శ్రీచక్రమందు ప్రాణప్రతిష్ఠ చేయుదురు. గ్రామస్థుల సమిష్టిప్రాణ చైతన్యమువలన వేపకొమ్మ యమ్మవారగును.

మం: "బాహ్యాంతఃకరణానాం రూపగ్రహణయోగ్యతా అస్తి ఇత్యావాహనమ్"

నిర్వికల్పసమాధినుండి ప్రకృతిలోనికి వచ్చి - పరబ్రహ్మమునుండి యవ్యక్తము, అహంకారము, ఆకాశము, వాయువు, అగ్ని, జలము, పృథివి, ఓషధులు, వానినుండి యన్నము, అన్నమునుండి రేతస్సు, దానినుండి శుక్లశోణితమున దేహము కల్పించుకొని ప్రాణశక్తిని హృదయములో జ్యోతిగా ధ్యానించి వామనాసాపుటము ద్వారా సుషుమ్నా పథమున పుష్పములోనికిఁ దెచ్చి దానిని చక్రమధ్యమున వేసి ప్రాణప్రతిష్ఠ చేయుదురు. సర్వము చైతన్యమయమని యోగచక్షువులో చూతుము. ఇది వైదిక సంప్రదాయ సిద్ధము. నాపూజ పూర్తియగువరకు అచటనే యిచటను గూర్చుండుము.

"ఆవాహితో భవ: యావత్త్వాం పూజయిష్యామి తావత్త్వం సుస్థిరా భవ" అని నీ ప్రాణశక్తిని నీ వాహ్వానిం

తున్నది. ఏ భావనావిశేషముచే నిరుపమశక్తిచే నావస్త్రము చైతన్యమయమైనది. దేవతయైనది.

2 ఆసనము :

మం॥ సమస్తబాహ్యాంతఃకరణానామేకరూప విషయగ్రహణ మాసనమ్ ॥

మనసుతో నొక్కొక్క ఇంద్రియమునకు నొక్కొక్క బుద్ధిస్థానము గలదు. ఇంద్రియశక్తులను వేరువేరుగ ధ్యానించి పరతత్త్వములో లయము చేయుట ఆసనము. ఇదియే ఉపనయనమునందలి పంచశిఖల కర్మము. మేధాజననముతో నేకీభూయగును.

'అహం బ్రహ్మాస్మీతి స్ఫురితి రేవ మేధా!'

3. పాద్యము : శాంభవ్యమగు సిద్ధి.

మం॥ "రక్త శుక్ల పదైకీకరణం పాద్యమ్"

రక్తశుక్లము లనగా రజోరేతస్సులు, సూర్య చంద్ర మండలములు, జీవాత్మపరమాత్మలు. ఇవి అగ్నిషోమాత్మకములు. వీని సామరస్యము తురీయావస్థ : శివశక్త్యైక్యమును పొందించుటయే పాద్యము. పూజ్యులకు నీళ్ళిచ్చుట బాహ్య సపర్య.

4 అర్ఘ్యము : చేతులు కడుగు నీరు.

మం॥ ఉజ్జ్వల దామోదానుసంధాన మర్ఘ్యమ్"

'ఆత్మానంద లవీభూత బ్రహ్మాద్యానంద సంహతిః'

అను లలితాంబయొక్క ఆనందావేశభాగ్యము, విషయజనితా నిరసనము అర్ఘ్యము. 'చైతన్యార్ఘ్య సమారాధ్యా" గదా.

5. ఆచమనము :

మం॥ "స్వచ్ఛం స్వతస్సిద్ధ మిత్యాచమనమ్"

బ్రహ్మచైతన్యమును సుషుమ్నామార్గమున ఏకహా కాశమును చేసి, దేహములు స్థూలసూక్ష్మ కారణ మహాకారణ దేహముల విరామము చేయుట.

6 స్నానము :

మం॥ "చిచ్చంద్రమయీ సర్వాంగస్రవణం స్నానమ్"

అమృతస్రావము కల్పించుకొనుట. కాలరూప శక్తి, స్ఫురణముకి బ్రహ్మరంధ్రమునుండి సర్వతత్త్వములలోని అమృతము స్రవించును. "బ్రహ్మరంధ్రా త్సుధాస్రుతి" అనునే అభిషేకము.

7. వస్త్రము :

మం॥ "చిదగ్నిరూప పరమానందశక్తి స్ఫురణం వస్త్రమ్"

స్నానానంతరము తుడుచుకొనవలెను గదా! స్వయం ప్రకాశరూపముగ చిచ్ఛక్తిని ధ్యానించి వికల్పభావము అను జలము తుడుచుకొనుట. ఆ పిదప అరుణవస్త్రాల ద్వయము.

8. యజ్ఞోపవీతము :

మం॥ "ప్రత్యేకం సప్తవింశతిధా భిన్నత్వే నేచ్ఛాజ్ఞాన క్రియాత్మక బ్రహ్మగ్రంథిమ ద్రసతంతు బ్రహ్మనాడీ బ్రహ్మసూత్రమ్"

కొందరు యజ్ఞోపవీతము వేసుకొందురు. అది ఇచ్ఛా, జ్ఞాన, క్రియాశక్తుల ఏకత్వము. సుషుమ్నానాడి ప్రతీకము.

ఘనవదేశు పోగుల కొరముడి. ఇది యాతయు లోపలి తత్త్వములను స్ఫురింప చేయుటకే.

'స్వ వ్యతిరిక్త వస్తు సాగరహిత స్మరణం భూషణమ్॥'

'అఖండాకారమాహోస్మి' అను సద్వైత పరమానందనిష్ఠ.

9. గంధము :

మం॥ "సర్వాంగ పరిపూరితా సుస్మరణం గంధః॥"

లం – పృథ్వీతత్త్వాత్మనే గంధతన్మాత్ర ప్రకృత్యాత్మనం దాత్మనే మనసా గంధం పరికల్పయామి నమః"

ఘ్రాణేంద్రియాధిష్ఠాన మగు బుద్ధిస్థానమును చిద్రూపము చేయుట.

10. పుష్పము :

మం॥ "సమస్త విషయాణాం మనస్స్థైర్యే ణానుసంధానం కుసుమమ్॥"

"హం. ఆకాశ తత్త్వాత్మనే శబ్దతన్మాత్ర ప్రకృత్యానందాత్మనే మానసా పుష్పం పరికల్పయామి నమః॥"

ఆకాశతత్త్వము గల్గి శబ్దగ్రహణహేతు వగు శ్రవణేంద్రియాధిష్ఠిత బుద్ధిస్థానమందు విషయభావనా నిరసనము పుష్పము. సహస్రనామములు, అనేక జన్మార్జితవాసనలను ప్రత్యర్పణము చేయుట.

11. ధూపము :

మం॥ "చేష్టా మేవ సర్వదా స్వీకరణం ధూపః॥"

"యం. వాయుతత్త్వాత్మనే స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మనే మనసా ధూపం పరికల్పయామి నమః॥"

నా హృత్పద్మమందు కూర్చుండి లలితాంబయే ఆ క్రియను అనగా ఘ్రాణము ద్వారా రూపాది మధువును సేవించుచున్నది. వాయువై పలిమను స్పర్శేంద్రియాధిష్ఠాన బుద్ధిస్థానము ఏకత్వములో లయము చేయుట.

12. దీపము :

మం॥ "పవనావధ్నిర్సోర్ధ్వ జ్వలన సచ్చిదుల్కాకాశ దేహా దీపః॥"

"రం. తేజస్తత్త్వాత్మనే రూపతన్మాత్ర ప్రకృత్యానందాత్మనే దీపం పరికల్పయామి నమః॥"

"జ్యోతిషాంతర్గతం మనః తన్మనో విలయం యాతి తద్విష్ణోః పరమం పదం॥"

కుండలినీ తేజము దహరాకాశములో హృదాది ఏకతేజములో లయము చేయుట. చక్షురింద్రియాధిష్ఠాన బుద్ధిస్థానమునుండి విషయాభిలాషను తొలగించు నుపాయము.

13. నైవేద్యము :

మం॥ "సమస్త యాతాయాత వర్జనం నైవేద్యః॥"

"వం. అమృతతత్త్వాత్మనే రసతన్మాత్ర ప్రకృత్యానందాత్మనే అమృతనైవేద్యం పరికల్పయామి నమః॥"

ఏదానినుండి జగముత్పన్న మగునో దేనియందు లయమగునో ఆ యజ్ఞభోక్తయగు పరమాత్మకు సంపూర్ణాత్మ

ర్పణము చేయుట నైవేద్యము. జిహ్వేంద్రియాధిష్ఠాన బుద్ధి తోషణము.

14. తాంబూలము :

మం॥ "అవస్థాత్రయ ముక్తికరణం తాంబూలం॥"

తురీయావస్థలో జీవన్ముక్తుడై యుండుట. ఆ యవస్థా త్రయ భావాభావ సాక్షి. సుకృతముచే చూచుకొనును.

15. ప్రదక్షిణ నమస్కారములు :

మం॥ "మూలాధారా ద్బ్రహ్మరంధ్ర పర్యంతం గతాగత రూపేణ ప్రాదక్షిణ్యం తురీయావస్థా నమస్కారః॥" స్వయం తత్స్వరూపా నిమజ్జనం పరిపూర్ణధ్యానమ్॥"

మూలాధారమునుండి సహస్రారమువరకు మరల క్రిందకు కుండలిని సంచరింపజేయుటకు ప్రదక్షిణము చేయుదురు. పిండాండ బ్రహ్మాండముల ఏకత్వము ననుభవించుట. జీవ న్ముక్తస్థితి తురీయావస్థ.

"గంతవ్య దేశ హీనోఽస్మి గమనాది వివర్జితః॥"

"తదేకోఽ వశిష్టః శివః కేవలోఽహమ్"

ఇదియే పరిపూర్ణధ్యానము.

16. నీరాజనము :

"సమ్రాజం చ విరాజం చ" అను మంత్రముతో నీరాజనం కొందరు వైదికులు సమర్పింతురు. శ్రీసూక్త

పుష్పవస్త్రములలో పదునేను బుర్జులీ యున్నవి. నని చంద్రుని పదునారవ కళ యగు సాదాఖ్య! ఇది ఆ పదునేను కళలలో సంక్లిష్టమై యున్నది.

విరాట్పురీష నాడు బ్రహ్మాండముగా, సింహాసనము ను బంగారుకాంతితో, కోటిసూర్య ప్రకాశ ప్రభా ధారంగాను. దుర్గా స్వరూపమైన మహాలక్ష్మిని దర్శింపవలెను. సూర్యాది ప్రకాశకము నీ మహాయకోసము.

"సర్వబ్రహ్మం మే గోపాయ, అమృతత్వాయ జీవసే"
సాష్టాంగనమస్కారము చేయుదురు.

పూజాంగముండు వేదవేదాంగములు కావ్యనాటకాలంకారములు గీతవాద్యాదులు ప్రదర్శించుచు "అహంబ్రహ్మా రహస్యమహమ్" అను భావరాజేశ్వరి యూనందా వే భాగ్యమే. 'సర్వాత్మభావనా మాత్ర గనుక రాజరాజేశ్వరి! నీకు రాజోపచారములు, సర్వదేవోపచారములు నీయాత్మభిన్న గాన, ఆ యమ్మపై నారోపించి అనుభవించు నానందము సిద్ధే.

బాహ్యచక్రమునుండి మరల హృదయము లోనికి దేవతను తెచ్చి ఆత్మారోపణ చేసికొని పంచపూజ చేసి ఆత్మాభిన్న సంక్రమాణముగ ధ్యానించి జీవన్ముక్తులై సంకల్ప సిద్ధులై "అఖండాకార రూపోస్మి" యని యథేచ్ఛగా జీవిత యజ్ఞము నిర్వహించుదురు.

"ఓం, భద్రం కర్ణేభి రితి శాన్తిః"
"ఇగ్దక్షిణేన త్రిష్టుభః"
"మహిమా స్ఖలిత సాధనానాం భూమి రేవావలంబనమ్
త్వయి జాతాపరాధానాం త్వమేవ శరణం శివే"
"ఓం మహాదేవ్యై చ విద్మహే
విష్ణుపత్న్యై చ ధీమహి।
తన్నో లక్ష్మీః ప్రచోదయాత్"

నిష్కామముగ పూజ చేసి, పూజాంతమున తత్ఫలము గూడ దేవత కర్పించి "అనేన మయాకృతేన శ్రీ మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ లలితాంబా. షోడశోపచారవిధానేనచ సుప్రీతా సుప్రసన్నావరదా భవతు" అని ప్రార్థింతుము.

# భావనోపనిషత్సారము

## శ్రీ మహాగణపతయే నమః

"గురు ర్బ్రహ్మ గురు ర్విష్ణుః గురు ర్దేవో మహేశ్వరః
గురు స్సాక్షా త్పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః"

శ్రుతి :- విశ్వం భూతం భువనం, చిత్రం బహుధా జాతం
జాయమానం చ యత్।

సర్వో హ్యేష రుద్ర స్తస్మై రుద్రాయ నమో అస్తు॥

శ్లో॥ భూ రంభాంస్యనలో, నిలోం, బర, మహా
ర్నాథో, హిమాంశుః పుమాన్
నిత్యాభాతి చరాచరాత్మక మిదం
యస్యైవ మూ ర్త్యష్టకం।
నా న్యత్కించన విద్యతే విమృశతాం
యస్మా త్పరస్మా ద్విభోః
తస్మై శ్రీగురుమూ ర్తయే నమ
ఇదం శ్రీదక్షిణామూ ర్తయే।

శ్రీ శంకరభగవత్పాదకృత దక్షిణామూ ర్తిస్తోత్రము లోని పై శ్లోకము వ్యాఖ్యానముఁ జేయు శ్రీ సురేశ్వరాచార్య కృతవా ర్తికము భావనోపనిషత్ప్రతిపాదితమగు సర్థమును చెప్పును. సర్వాత్మత్వ మహాభూతియోగముచే నఖండైక రసానుభవము నంది, శ్రీ రాజరాజేశ్వరి, నద్వైతపరమా నందాత్మగాఁ దెలిసికొని యుపాసించి సాయుజ్యముక్తి బన్న

సంసారబంధనవిముక్తికందు మార్గము భావనోపనిషత్తు చెప్పెను. ఇదియే విదేహముక్తి సాధనమే. అష్టాంగయోగయుక్తు లగు మహాయోగీశ్వరులు, శ్రవణ, మనన, నిధి, ధ్యాసలచే సాధించు కైవల్యము మనవంటి మందాధికారులగు గృహస్థు లుపాసన ఆలంబనముగఁ జేసికొని సాధించుమార్గము మహర్షులు బోధించిరి.

పై శ్లోకములోని యర్థమును జూడుఁడు. అనుమేయములం దనఁగా నింద్రియగోచరములుగాని నిర్గుణమందు సామాన్యులకు మనసు లగ్నమగుట కష్టసాధ్యము. కనుక నద్వైత పరమానందసంధాయకమగు సర్వాత్మైక్యమహావిభూతియోగ సాధనకు నష్టమూర్త్యాత్మకవిశ్వము నాలంబనముగఁ జేసికొమ్మని శ్రీ శంకర భగవత్పాదుల యాదేశము.

భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, సూర్యుఁడు, చంద్రుఁడు, తురీయావస్థలో జీవన్ముక్తుఁడవై యున్న నీజీవచైతన్యము పరదేవతాస్వరూపము. నీ దేహములో వ్యష్టిరూపమున నున్న తత్త్వసముదాయమును జతుర్దశ భువనాత్మకమగు బ్రహ్మాండముగఁ దెలిసికొని పంచభూతాత్మకమగు శరీరమందు నభిమానము గల జీవుని బ్రహ్మాండమే రూపముగాఁ గల పరమేశ్వరునితో నేకముఁ జేసి యాభావనయందు స్థిరీకృతాంతఃకరణుఁడవై పరదేవతానుగ్రహముచే నఖండాద్వైతపరమానందానుభవము నంది సర్వాత్మభావ

సామ్రాజ్యపట్టాభిషిక్తుఁడవై సంకల్పసిద్ధుఁడవై జీవితయజ్ఞము నిర్వర్తించి యంతమందు సాయుజ్యము నందుము.

సర్వాత్మభావసామ్రాజ్య చక్రవర్తిని, శ్రీ మహా శ్రీ చక్రనగరసామ్రాజ్ఞి శ్రీ శ్రీ రాజరాజేశ్వరి, మహాపరాభట్టారిక, సదానందపూర్ణ మగు నిజాత్మనే యను ప్రత్యక్షానుభవము నంది బ్రహ్మచైతన్యసాక్షాత్కారము గాంచుటయే సర్వదేవతల యుపాసనకుఁ బరమావధి. దానికి శ్రీ చక్రము శ్రేష్ఠమగు నాలంబనము దానికిఁ గారణ మీగ్రంథములో నిరూపింపఁబడినది.

శ్రీ సురేశ్వరాచార్యకృతవార్తికము మానసోల్లాసము లోని మరి కొన్ని శ్లోకములు భావనోపనిషదర్థమును బోధించునవి చూడుఁడు.

శ్లో॥ బ్రహ్మాండస్యోదరే లోకా స్సప్త భూరాదయస్స్థితాః।
మూలాదిబ్రహ్మరంధ్రాంతే ష్వాధారేషు వసంతి తే॥

(నవమోల్లాసము)

"ఓం భూర్భువస్సుః మహః జనః తపః సత్యం" అను వేదప్రతిపాదితములగు నేడు లోకములను వరుసగా, ఆధార, స్వాధిష్ఠాన, మణిపూరకానాహత విశుద్ధాజ్ఞా, సహస్రారములతో నేకముగ భావింపుము. పిండాండబ్రహ్మాండముల యేకత్వము చూడుము.

2) శ్లో॥ సమస్త మిదం యోగీ సేవమాన ఉపాసనం,
అష్టాంగయోగయుక్తస్స న్మనస్కం చ గచ్ఛతి."

"మనోనాశో మహోదయః" అమనస్కత నిర్వికల్ప సమాధి దాని. "మనోబ్రహ్మ" అను సమర్థనము పూర్ణాద్వైత భావనవలనఁ గల్గును. అద్వైత విజ్ఞానము కూడ "భావన" అను భూమికలో మనోవృత్తి మాత్రమే. ఉపాసనయు మనోవృత్తియే. కాని బ్రహ్మచైతన్య సాక్షాత్కారముచే గల్గు సద్వైతపరమానందమున కిది యాలంబనము గావలెను.

8) శ్లో॥ వ్యాప్తి ర్వ్యాప్తిశరీరేస్మి న్మనసో వ్యాప్తిరూపిణః
తస్మా త్సర్వాత్మక మిదం స్వశరీరం విచింతయేత్॥

చైతన్య మేకమే. భేదభావన వీలు లేదని శ్రుతి చెప్పును. గురూపదిష్టమార్గమున మంత్రమయమగు మనోవృత్తి, పరమాద్వైత చైతన్యమూర్తి యగుటచే సర్వాత్మను నభయమున లోకమున నంతమ్ము నగు పరదేవతారూపమైనది. అపుడు నీసంకల్ప మమోఘము. "సంకల్పా దేవాస్య పితర స్సము త్తిష్ఠంతి" అను ఛాందోగ్యము చూడుఁడు.

శ్లో॥ వ్యష్ట్యుపాసనయా పుంసః సమష్టివ్యాప్తి మాప్నుయాత్
విరాట్ఛరీరే బ్రహ్మాండే, ప్రాణినా మపి విగ్రహే॥

శైవశాక్తాగమములలోఁ జెప్పఁబడిన ముప్పదియారు తత్త్వముల వివరణ మీగ్రంథములోఁ గలదు. పిండాండమందలి తత్త్వములు కర్మఫలము నిచ్చు పరమేశ్వరుని రూపములని "దత్తాత్రేయసంహిత" పిండాండతత్త్వము వాయువు నధ్యాత్మ మందురు. చతుర్దశభువనాత్మకబ్రహ్మాండ

మధిదైవము. అందుచేతనే — పరాశక్తిని "గణేశగ్రహనక్షత్ర యోగినీరాశిరూపిణీ"

పై సురేశ్వరాచార్య కృత వార్తికములోఁ బిండాండ బ్రహ్మాండముల యేకత్వభావన నిరూపింపఁబడినది. ఇట్లే లోపలి తత్త్వములు వాని బహిస్థితముగు బాహ్యభావన" అధిభూత అధ్యాత్మాధిదైవికములు" యేకత్వ నిష్ఠాపనమే భావనోపనిషత్సార మని మనవి.

ఈ క్రింది పట్టికలో నీ వ్యష్టిసమష్టిసమైక్యభావన యనఁగాఁ బిండాండబ్రహ్మాండముల యేకత్వము నిరూపింపఁ బడినది ఆ వార్తికములోని సారము వ్రాయుచున్నాను.

బ్రహ్మవిద్యాసంప్రదాయ కర్తృభ్యో నమః.

| అధ్యాత్మము | అధిదైవము |
|---|---|
| పిండాండము | బ్రహ్మాండము |
| దేహము. | చతుర్దశభువనాత్మకము. |
| 1) ఆధారాదిచక్రములు పృథివ్యాదితత్త్వములు | 1) భూరాదిలోకములు. |
| 2) మహామేరువు ఆధారము నుండి సహస్రారము వఱకుఁ గల కుండలినీ శేజము. | 2) కులపర్వతములు. |
| 3) ఇడ, పింగళ, సుషుమ్న మొదలగు నాడులు | గంగ, యమున, సరస్వతి మొదలగు పుణ్యనదీనదములు. |

| | |
|---|---|
| 4) ప్రాణాపానములు— | 4) సూర్యచంద్రులు. |
| 5) చక్రములు:— | 5) |
| 1) ఆధారము | 1) కామగిరిపీఠము |
| 2) హృదయము | 2) పూర్ణగిరిపీఠము |
| 3) భ్రూమధ్యము | 3) జాలంధరపీఠము |
| 4) సహస్రారము | 4) ఉడ్డీయానపీఠము-ఓడ్యాణపీఠము |
| 6) పురుషార్థములు. | 6) సాగరములు. |
| 7) లోపలి వాయువుల సంచారముచే (ప్రాణాదులు నాగాదులు) దేహధారణము కను | 7) భూమిచుట్టును వ్యాపించిన వాయుమండలముతో నేకముగా నున్న వాయుదేవుఁడు. |
| 8) అగ్ని | |
| ఆధారము | కాలాగ్ని (కాలాగ్నిరుద్రుఁడు) |
| సుషుమ్న | వైద్యుతాగ్ని |
| నాభి | పార్థివాగ్ని |
| 9) ఇంద్రియములు | నక్షత్రగ్రహములు |
| 10) సర్వాత్మభావసామ్రాజ్యచక్రవర్తియగు సర్వసంకల్పసిద్ధిగల స్వాత్మశక్తి. | మహాశ్రీచక్రనగరసామ్రాజ్ఞి రాజరాజేశ్వరి సృష్టిస్థితిలయ, తిరోధానానుగ్రహములను పంచకృత్యములు చేయు పరాశక్తి |

11) నిర్గుణబ్రహ్మప్రాప్తికి నాదోపాసన శ్రేష్ఠమని ఛాందోగ్యము చెప్పును.

"ఏతదాలంబనం శ్రేష్ఠ మేత దాలంబనం పరం"

శ్రీమల్లలితాంబ నాదనాదాంతరూపిణీ

"నాదానందమయీం ప్రణౌమి సతతం నాదాత్మికా మంబికాం"

"హసకల - హసకహల - సకలహ్రీం."

6) భావనోపనిషత్సారమునకు మంత్రము :-

"నిరుపాధికసంవి దేవ కామేశ్వరః సదానందపూర్ణః స్వాత్మైవ పరదేవతా లలితా" ఆస్థానములో నీమంత్రము వ్యాఖ్యానము మున్ముందుగా గలదు. కాని యిచట సంగ్రహముగా వ్యాఖ్యానించుచున్నాను.

దత్తాత్రేయసంహితలో నిట్లున్నది. భగ శ్శక్తిః భగవాన్కామ ఈశః సమప్రధానౌ సముపేత్య"

తాత్పర్యము :- ఐశ్వర్యము ధర్మము యశస్సు శోభ (లక్ష్మి) జ్ఞానము, విజ్ఞానము ఈయాఱును గలిసి భగము, ఆ శక్తులు తోపలఁ గలిగి సృష్టికి సుముఖుండై స్ఫురత్తామాత్ర రూపముగల యీశ్వరుఁడు, కామేశ్వరుఁడు.

"కామేశ్వర శ్శంభు ర్హాదివాచ్యః"

"హ, స, క, ల, హ్రీం, హ, స, క, హ, ల, హ్రీం - స, క, ల, హ్రీం"

అను లోపాముద్రామంత్రము శివరూపము.

అక్షరముల సముదాయము శక్తి

"కామేశ్వరీ-కాదివిద్య"

(క, ఏ, ఈ, ల, హ్రీం-హ, స, క, హల, హ్రీం-
స, క, ల, హ్రీం)

శ్లో॥ కల్పితాభాసవిజ్ఞా హి మాయాఖ్యా ప్రకృతి శ్శివే।
తదాత్మజ్ఞాన లాభాయ కల్ప్యతే రూప ముత్తమం॥

శ్లో॥ స్ఫూర్త్యైకలహరీ మాలా స్వాత్మానందరసాత్మికా।
మంత్రవాచ్యార్థ భేదేన రూపే వాగాది రూపతః॥

శ్లో॥ ఉపాస్యతే పరతరా, మహాత్రిపురసుందరీ।
లలితా లలితాకారా జ్ఞానానంద సదాత్మికా॥

శ్లో॥ అపరిచ్ఛిన్నరూపా శ్రీః ద్వైతభ్రమ వివర్జితా।
కల్పితాభాస విజ్ఞాన నివృత్త్యాం తాం జగా త్రిపురః॥

దేహస్థము సకళము; దేహాతీతము నిష్కళము. వీని యేకత్వానుభవము నందిన యోగి యొక్క యఖండమగు స్వయంప్రకాశమగు నానందానుభవమును "చితి" యందురు.

"ఆనందరూప మమృతం యద్విభాతి అవిద్యా పరిపంథి జ్ఞానరూపా చితిః"

ఈ కామేశ్వరీకామేశ్వరుల కభేదముశ్రుతులుచెప్పును.

"సమప్రధానౌ సమసత్త్వౌ"

"చితిస్స్వతంత్రా విశ్వసిద్ధిహేతుః"

"ఉభౌ పశ్యనంతౌ, ఉభావ ప్యనాదీ,
ఏకం బ్రహ్మ ద్విధా భూత్వా సృష్టి రూపా విక్రియతే"

రాధికతో కృష్ణుఁ డనుచున్నాఁడు. మనమిద్దర మేకమే, శేషాంశులమే, యశరీరులమే. "ఆనందం పరమ ప్రేమాస్పదమ్"

లలితానామము. 'స్వాత్మానందలవీభూత బ్రహ్మాద్యానంద సంహతిః'

"అసంగో హ్యయ మాత్మా ఆనందమయః"

అఖండైకరసానుభవము నిర్వచింపలేము. ఆనందమయకోశము మిగిలిన కోశముల వలె నొక శక్తివికారము గాదు. ప్రాచుర్యార్థమున "మయట్" ప్రత్యయ మని వ్యాసభగవానుని వ్యాఖ్య.

"యత్ర నాన్యత్పశ్యతి, నాన్యచ్ఛృణోతి, నాన్యద్విజ్ఞాయతే తద్భూమా." "ఆనందో బ్రహ్మ"

మాయా విచ్ఛిన్నేశ్వరుని శక్తులు కూర్మపురాణములో—

శ్లో॥ సర్వజ్ఞతా శక్తి రనాదిబోధః
స్వతంత్రతా నిత్య మలుప్తశక్తిః।
అనంత శక్తిశ్చ విభో ర్విధిజ్ఞాః।
షడాహు రంగాని మహేశ్వరస్య.॥

7) "ద్వైతాద్వైతవివర్జితం." కులార్ణవము:-

శ్లో॥ అద్వైతం కేచి దిచ్ఛంతి ద్వైత మిచ్ఛంతి చాపరే।
మమ తత్త్వం న జానంతి ద్వైతాద్వైత వివర్జితం।

సర్వదేవతాసమూహమూర్తి, సర్వమంత్రేశ్వరీ పీఠోప పీఠదేవతాసమష్టిచైతన్యప్రసవంతి యిట్లు చెప్పినది. సచ్చిదానంద రూపిణి; సత్తనంగా త్రికాలములో నున్నది. చిత్తనంగా స్వయంప్రకాశము.

“స్వైషా చిత్ జీవనా ద్విద్వైతేషిణాం” జీవన్ముక్తస్థితిలో సాక్షి యగు నఖండాకృతి యఖండాకారము గలది యన్నచో ద్వైతభ్రాంతి యగును. అది కాదు. అఖండత్వమే యాకారము. అఖండైక రసానుభవమే యానందము. ఇది తురీయము. అద్వయమహాత్మ్యము; అనిర్వచనీయము.

8) శ్లో॥ నాస్తి బుద్ధి రయుక్తస్య న చాయుక్తస్య భావనా।
న చాభావయత శ్శాంతి రశాంతస్య కుతస్సుఖమ్॥
(గీత)

యోగధర్మముతో జీవించువాడు బుద్ధిమంతుడు. యోగనిష్ఠ లేనిచో భావనాపటిమ లేదు. భావన లేనిచో శాంతి లేదు; శాంతి లేక సుఖము లేదు. ఇచట సర్వాత్మ భావనయే. “భావన” యను పదమున కర్థము.

9) యోగమన నేమి? (యోగశిఖోపనిషత్తు)

శ్లో॥ యోఽపాన ప్రాణయో రైక్యం స్వరజో రేతసో స్తథా।
సూర్యాచంద్రమసో ర్యోగో జీవాత్మ పరమాత్మనోః।
ఏవం తు ద్వంద్వజాలస్య సంయోగో యోగ ఉచ్యతే॥

తా॥ జీవాత్మ పరమాత్మల యోగమే రహస్యము.

10) గమ్యమేమి?

నిర్గుణపరబ్రహ్మముతో నేకమై పునరావృత్తిరహిత సాయుజ్యముక్తి నందుటయే గమ్యము. ఉపాసన దానికి నాలంబనము. శ్రీశంకరుల —

శ్లో॥ అవిద్యాపకత్వా ద్వితత్వప్రయోగాత్
స్వత స్సిద్ధభావా దనన్యాశ్రయత్వాత్।
జగత్తుచ్ఛ మేత త్సమస్తం తదన్య
త్తదేకోఽవశిష్ట శ్శివః కేవలోఽహం॥

"న తస్య ప్రాణా ఉత్క్రామంత్యత్రైవ ప్రవిలీయంతే" (నృసింహతాపిని). అంతమందు నాసిద్ధుని ప్రాణ మెచటికో పోవుటగాదు. సర్వాత్మలో లయమగును.

11) సర్వాత్మభావసిద్ధికి శ్రీచక్ర మేల యుక్తమగు నాలంబనము?

"సారూప్యం తవ పూజనే" యను నాదిశంకరుల వాక్యము విని యుందురు. "దేవపూజారహస్యము" మా గురువులు వ్రాసినది తెనాలిలో సాధనగ్రంథమండలిలో దొరుకును. ఉదాహరణకు శ్రీమన్నారాయణుండు శంఖ చక్ర గదా ధారి యనుటలో శంఖము నాదస్వరూపము, చక్రము కాలముయొక్క ప్రతీకము. బ్రహ్మవస్తువు నాత్మాభిన్నముగా ననుభవించుట కిట్టి రూపమును ధరింతువు. అట్లే బంగారురేకుపై శ్రీచక్రము వ్రాసి ప్రాణప్రతిష్ఠ

చేసి పూజింతురు. అందలి కోణములు మన దేహములోని తత్త్వముల ప్రతీకములు. పిండాండావయవములు గల శ్రీపురి బ్రహ్మాండమే రూపముగాఁ గల పరదేవతతో నేకము చేయు విధానము భావనోపనిషత్తు చెప్పును.


భావనోపనిషత్తులో సారభూతమగు మరియొక మంత్రముఁ జూడుఁడు.

"పంచదశతిథిరూపేణ కాలస్య పరిణామావలోకనం" చంద్రకళలను దర్శపూర్ణమాసము లని పూజించుట వేద సమ్మతము. అది యంతయు వ్రాయుట కిచటఁ దావు లేదు. ప్రతిపత్తిథి మొదలు పదేను తిథులలో నిత్యా లారోహణ క్రమములోను, కృష్ణపక్షము నవరోహణ క్రమములోను దహరాకాశములోఁ బరివర్తనము నొందును. పిండాండ బ్రహ్మాండముల యేకత్వమే దాని యర్థము. నిత్యలు నాల్గుయుగములలో సప్తద్వీపములు, సముద్రములు, మేరువు; సుధాసింధు వను వానిపై సంచరించు నట. ఆధారమునుండి యున్నత్యంతమగు వ్యక్తికుండలినీ రహస్యమే గురుముఖమున నేర్చునది. బ్రహ్మరంధ్రమును సుధాసింధు వనుచున్నాఁడు.

"కాలసంకర్షిణ్యై నాంతః కరోతి మను వర్తతి"

"బ్రహ్మరంధ్రాత్సుధా స్రుతిః"

బ్రహ్మరంధ్రమే సుధాసింధువు. పరమాయుష్యకారిణి కాలసంకర్షిణి, బైందవస్థానమున సుధాసింధువుఁ గల్పించును.


48488

సుషుమ్న యను ౨ వియన్మార్గంగలో హంస మిథునము (శివశక్తులు) విహారము చేయుటయే నవరసమహాతాండవము. ఏకత్వ మను నమృతస్రావమును విమ్నవ మందురు. నైదేహీ కల్పించిన నరకము లని దత్తాత్రేయసంహిత చెప్పును. దేహాశ్రిత యగు కాలరూపిణిని ధ్యానించుటచే నమృతస్రావము గల్గును. కాలస్వరూప ధ్యానమొక శక్తివిశేషము. ఈ నిత్యల విషయ మా మంత్రవ్యాఖ్యానము కడ విపులముగా నున్నది. చూడుఁడు.

శ్లో॥ కులాంగనైషా ప్యథ రాజవీథిం
ప్రవిశ్య సంకేత గృహాంతరేషు।
విశ్రమ్య విశ్రమ్య వరేణ పుంసా
సంగమ్య, సంగమ్య రసం ప్రసూతా॥

నిత్యాదేవియజనము గురుముఖమున నేర్పునది.

మరియొక మంత్రము చూడుఁడు.

"నియతి శృంగారాదయః అణిమాదయః"

ఈ గ్రంథములో నీమంత్రము దిగువ వ్యాఖ్య గలదు. దానిలో సారము సంగ్రహముగ నిచ్చట మనవి చేయు చున్నాను. సహృదయులగు పాఠకుల కుత్సాహముఁ గల్పించుటయే నాసంకల్పము :—

అణిమాదిసిద్ధులు, చుక్కాని లేని నావలు. అవి యంధలోకమునకుఁ గొనిపోవు నని శ్రుతి. "ప్లవాహ్యేతా

అన్యథా" ఇతి సురేశ్వరాచార్యులు సిద్ధులను కైవల్యపరముగ నిర్వచించెను.

1) అణిమ :- సూక్ష్మములగు కీటకాదుల యందునను, జీవరూపమున నున్న పరదేవత నాత్మాభిన్నముగఁ జూడఁ గల యోగచక్షువు.

2) మహిమ :- బ్రహ్మాండపిండాండములన్నిట నీ యాత్మాభిన్నపరదేవతా వ్యాప్తిని జూడఁగల్గుట.

3) లఘిమ :- తేలిక యగుట.

4) గరిమ :- బరువెక్కుట.

5) ప్రాకామ్యము :- తన యిచ్చవచ్చిన వస్తువులను ప్రకాశవంతములుగఁ జేయఁ గల్గుట.

6) ప్రాప్తి :- సర్వలోకములను జూడఁగల్గుట.

7) ఈశిత్వము :- ప్రకృతిని మార్చఁగల్గుట.

8) వశిత్వము :- లోకపాలాదులను దనవశములో నుంచుట.

"సర్వాత్మభావనావంతం సేవంతే సర్వసిద్ధయః" సర్వాత్మభావనాపరిపక్వసమాధి గల యోగికి వలదన్నను నీ సిద్ధులు సంక్రమించును.

"జ్యోతి రహం విరజా విపాప్మా భూయాసగ్ం" స్వాహా అని హోమ మాత్మాగ్నిలోఁ జేసి జీవన్ముక్తిస్థితిలో నుండుము.

"భావనా విషయా ఉపచారా"

ఈమంత్ర వ్యాఖ్యానములోని వ్యంగ్యార్థము సర్వాత్మ భావనయే. అసంగ చిద్రూప నిర్గుణ పరబ్రహ్మభావనయు. ఉపచారములర్పించుట యను బాహ్యపూజను సపరాపూజ యందురు. అద్వైతభావనచే నమృతస్రావముఁ గల్పించు కొనుట పరాపూజ. చిదాకాశమున వికల్పసంకల్పముల లయము చేయుట పరాపరపూజ. మూఁడును సమప్రాధాన్య ములె. సర్వము పూర్ణమే యనుటచే నన్నియుఁ గావలెను.

పరశురామకల్పసూత్రములో అరువదినాల్గు నుప చారములు గలవు. లలితాపూజాసందర్భములో మనము. అరువదినాలుగు ఉపచారములు చేయుదుము. ఆయాస్థానము లలో దేవతాభిన్నత ధ్యానించి యమృతస్రావము కల్పించు కొనుటయే. శ్రీవిద్యార్ణవములో విద్యారణ్యమహర్షి యేదేవత కైనను, పదునారుపచారములే వ్రాసిరి.

బాహ్యపూజచే నద్వైతభావన భంగము కాలేదా?

కాళిదాసుయొక్క చిద్గగనచంద్రికలో రెండవపటల ములో మొదటి శ్లోకముఁ జూడుఁడు.

శ్లో॥ మాతృమేయ మితి సాధనాత్మికా
త్వత్కృతోస్మి క్షతి యా వికల్పధీః॥
త్వత్స్వరూప మకళంకితం తయా
కస్యదేవి విదుషో న ముక్తతా।

సర్వాత్మభావనిష్ఠ గలిగి సాధకకోటికి నిర్వికల్పాద్వైతస్థితికంటె సమున్నత మగు తురీయచైతన్యరూపిణియై నిజలీలచే నవతరించిన జగన్మాతతో నేకమై తన పూజ తానే చేసికొనుచున్న దను భావముతో మేధాదక్షిణామూర్తి యనుభవమున సర్వత్ర చిద్రూపముగా నీ ప్రాణశక్తినే బ్రహ్మాభిన్నముగఁ జూచుచు "అదః పూర్ణ మిదం పూర్ణ"మ్మని తెలిసి ఫలత్యాగముతోఁ జేయు కార్యములచే సద్వైతస్థితి భంగము కాలేదు. ఇదితురీయ రూపమై "భోగమోక్షకరీ విద్యా" యను రాజరాజేశ్వరి పారమ్యము.

ఫలశ్రుతి :-

"అనన్యచిత్తత్వేన సిద్ధిః" - భావనోపనిషత్తు.

శ్లో॥ సర్వాత్మభావసామ్రాజ్య నిరంతరిత చేతసాం।
పరిపక్వసమాధీనాం కిం కిం నామ నసిద్ధ్యతి॥

సర్వసంకల్పసిద్ధి, అంతమందు మోక్షసిద్ధి, మనము సిద్ధులను గోరము గదా!

"నిష్కామానామేవ శ్రీ విద్యాసిద్ధిః" శ్రీవిద్యార్ణవములో సిద్ధిలక్షణములు:-

నీ ప్రయత్నము లేకయే నీ భౌతికకార్యములు సఫలమగుట, ఏ కష్టము క్లేశము లేకయే నీ జీవయాత్ర జరుగుట, నీయాశీర్వచన మమోఘ మగుట, సంకల్పసిద్ధి, స్వప్నము

బ్రహ్మార్పణము చేసితిని. "యజమానస్య కాగతిః" అడుగనిదే యమ్మయుఁ బెట్టద"ను లోకోక్తి గలదు.

"మనసః కామ మాకూతిం వాచ స్సత్య మశీమహి"

శ్లో॥ సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధకే।
శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే॥

"భద్రం కర్ణేభి రితి శాంతిః ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః"

శ్రీసుబ్బయ్య దీక్షితులుగారు వ్రాసిన భావనోపనిషద్వ్యాఖ్యానములోని విశేషములు.

శ్లో॥ దేహో దేవాలయః ప్రోక్తః జీవో దేవ స్సదాశివః।
త్యజే దజ్ఞాన నిర్మాల్యం సోహంభావేన పూజయేత్॥

1) నీదేహమునే దేవాలయమనియు, జీవచైతన్య మీశ్వరుఁ డనియు, సద్గురుని శక్తిపాతదీక్షచే గ్రహించి యద్వైతపరమానందనిమగ్నుఁడ వగుటయే బాహ్యపూజ యందలి సర్వాంగార్థము.

2) నీదేహమే శ్రీచక్ర మనుట కాదు. నీ బాహ్య పీఠములోని రేఖామాత్రమే శ్రీచక్రము గాదు. నీదేహమ్మే బాహ్యచక్రము, జీవము చతుర్దశభువనాత్మక మగు చరాచర జగత్తంతయు చైతన్యమయమే యగుటచే నఖండైక రసానందరూపమగు సర్వాత్మభావమే శ్రీచక్రపూజ.

3) సకామముగాఁ జేయు బాహ్యార్చన హేయము. అది నిషేధము. ఏకత్వము లేని బాహ్యపూజ చేయ రాదని శ్రుతులు నిషేధించినవి.

4) అట్టి బాహ్యపూజ నిష్కామముగాఁ జేయు వారిని నిందింపరాదు. శాస్త్రోక్తమార్గమున వర్తన చేయవచ్చును. అంతరయజనము తెలిసినవారివద్ద శుశ్రూషఁ జేసి యా యజ్ఞము నేర్చుకొనవలయును. పరదేవతానుగ్రహముచేఁ బ్రత్యక్షానుభవము గలుగు వఱకు భక్తిశ్రద్ధ లున్నచోఁ జాలును. అంతఃకరణశుద్ధిచే బరదేవతానుగ్రహము గలిగినపు డనుభూతి గలుగును.

5) కామేశ్వరి, వజ్రేశ్వరి, భగమాలిని యను పేరు లున్నశక్తి మహదహంకారములను సూచించు ననుటచే సర్వ వేదాంతసమ్మతమగు పరమాత్మప్రాప్తిమార్గమునే యీ యుపనిషత్తు బోధించును. శ్రీవిద్య చరమజన్మమందు లభించును. సాయుజ్యముక్తి నిచ్చును.

6) బాహ్యపూజకు భావన యంగము కాదు. భావనకుఁ బూజయు నంగము కాదు. అదియు నిదియు సర్వాత్మభావ యోగమార్గములే, అవినాభావసంబంధము గలవికావు.

7) పరతత్త్వజ్ఞానము లేని మందాధికారులకుఁ గూడ జిజ్ఞాస గలిగినచో వారికి సద్గురువులు శక్తిపాతదీక్ష నిచ్చి తరింపఁ జేయుట కర్తవ్యము.

8) భావనామాత్రముచే నింద్రియజయము కలుగదు. బాహ్యములగు జపపూజాదులు క్రమముక్తి దాయకములు. నిత్యనైమిత్తికములు మానరాదు.

9) బాహ్యపూజలో నెన్నియుపచారము లున్నను దోషము లేదు. అవి యన్నియు నసంగ చిద్రూప నిర్గుణ పరబ్రహ్మప్రాపకములే గదా.

10) ఈ యుపనిష త్తద్వైతపరమానందబోధచేయును. భోగమోక్షములను కరతలామలకములుగఁ జేయును.

11) వేదబాహ్యములగు వామాచారములు సాత్త్వికుల కాచరణీయములు కావు. శ్రీసుందరేశ్వర తాతపాద శిష్యుఁడగు నప్పయ్యదీక్షితులువారు మనకు గురుపరంపరలోఁ జేర్పఁదగినవారు.

శ్రీ మహాగణపతయే నమః

# భావనోపనిషత్తు

## సర్వాత్మభావసామ్రాజ్ఞి వ్యాఖ్య

'ఓం భద్రం కర్ణేభి రితి శాంతిః. హరిః ఓం'

మంత్రము :-

"ఆత్మాన మఖండ మండలాకార మావృత్య
సకలబ్రహ్మాండ మండలం స్వప్రకాశం
ధ్యాయేత్"

తాత్పర్యము :- ఇది సర్వాత్మత్వమహావిభూతి. భౌతిక శరీరము, దాని లోని సర్వతత్త్వములు దానికి బాహ్యముగా నున్న చరాచరజగత్తు గ్రహనక్షత్రాదులతోఁ గూడిన యీ బ్రహ్మాండ మంతయు నీయాత్మకంటె వేఱుగాని లలితాంబ యొక్క పూర్ణవైభవమే యని గుర్వనుగ్రహముచేఁ దెలిసికొని మంత్రమయమగు మనోవృత్తిలో "అఖండాకార రూపోఽస్మి" "అఖండైకరసోఽస్మ్యహం" అను భావనలో నిమగ్నుఁడవై తురీ యావస్థలో నుండి జీవన్ముక్తుఁడవు గమ్ము.

వ్యాఖ్య :-

శ్లో॥ సర్వాత్మభావ సామ్రాజ్య నిరంతరిత చేతసాం।
పరిపక్వసమాధీనాం కిం కిం నామ న సిధ్యతి॥

శ్రీశంకరభగవత్పాదకృత దక్షిణామూర్తిస్తోత్ర భాష్యార్థ వార్తిక కర్త శ్రీసురేశ్వరాచార్యులు సమష్టివ్యష్టి చైతన్యము యొక్క యేకత్వమును నిరూపించిరి. "బహుస్యాం ప్రజాయేయ" అను సంకల్పముచే నీశ్వరుఁడు జగద్రూపియై చిద్రూపముగఁ దానే యుండుటచే సర్వము పరదేవతయే యని తెలిసికొనుము.

నిర్గుణబ్రహ్మప్రాప్తికి సప్తమూర్త్యాత్మకజగత్తు నాలంబనముగా గ్రహింప వలె నని శ్రీశంకరులు చెప్పిరి.

"ఈశావాస్య మిదం సర్వం" అని యీ యుపనిషత్తు చెప్పిన దిదియే. "వ్యష్ట్యుపాసనయా పుంసః సమష్టివ్యాప్తి మాప్నుయాత్" పరదేవతాస్వరూపిణి యగు వ్యష్టికుండలిని యుపాసనచే సుషుమ్నావికాసము నంది "పూర్ణభావనయా విశ్వమస్వర"మ్మని కాళిదాసు చెప్పిన "అఖండైక రసోస్మ్యహ"మ్మను జీవన్ముక్తస్థితి నందగలవు.

తైత్తిరీయములో "ఏత మన్నమయ మాత్మాన ముపసంక్రమ్య" యనుచోట సర్వాధారవ్యాపక బ్రహ్మప్రాప్తియే చెప్పఁబడినది. భృగువల్లిలో గూడ "ఆనందమయ మాత్మాన ముపసంక్రామతి" యనుచోటఁ గూడ చైతన్యముయొక్క పూర్ణత్వమే చెప్పఁబడినది.

1) "తస్మాత్సర్వాత్మక మిదం స్వాశకీకం విచింతయేత్"

2) "సర్వాత్మభావనావంతం సేవంతే సర్వసిద్ధయః"

తురీయావస్థను సాక్షి చైతన్య మందురు. "అవస్థాత్రయ భావాభావ సాక్షి: స్వయం భావరహితం, నగ్రాహ్యం, నాగ్రాహ్యం అదృశ్య మవ్యవహార్యం ప్రపంచోపశమం శాంతం శివ మద్వైతం చతుర్థం మన్యన్తే"

"సర్వాన్వ్యష్టిపిండావయవేషు సంహృత్య పిండావయవినం చ బ్రహ్మాండావయవాత్మనా సంహృత్య మహేశ్వరం తాదాత్మ్యతయానుగతం ధ్యాయన్ తస్మిన్ స్థిరీకృతాంతః కరణః తత్ప్రసాదా దస్యైవ నిర్విశేషం తత్త్వం సాక్షాత్కృత్య కృతకృత్యో భవతి." గురుపదేశించిన విధముగా భూశుద్ధి భూతశుద్ధి న్యాసాదులచే మంత్రమయ చైతన్యముఁ గల్పించుకొని బ్రహ్మాండమందలి పృథివ్యాది తత్త్వములను లోపలి తత్త్వములతో నేకముచేసి యావాహనముగా స్మరించిన దంతయు లలితాపరదేవతయే యని తాదాత్మ్యముతో నుండఁగా నాయమ్మ యనుగ్రహముచే బ్రహ్మచైతన్యసాక్షాత్కారము నంది కృతకృత్యుఁడవుగమ్మ.

శ్వేతాశ్వతరము, నృసింహతాపిని మొదలగు నుపనిషత్తులలోఁ గూడ నీయాత్మాభిన్న సంప్రదాయికి యొక్క పరైక్యతా భావనయే బోధింపబడినది.

ఛాందోగ్యము వ్యాఖ్యానించు నవసరమున శ్రీశంకర భగవత్పాదులు నాదోపాసనా రహస్యము నిట్లుచెప్పిరి.

(1) కర్తృత్వభ్రాంతిలో ఫలాపేక్షతోఁ జేయు కర్మ లుత్తమపురుషార్థసాధనములు కావు.

2) ప్రాణాగ్న్యాది దేవతావిజ్ఞాన సహిత మగు నుపాసన యర్చిరాదిమార్గమున బ్రహ్మలోకప్రతిపత్తి సాధన మగును.

3) అద్వైతజ్ఞానము దృఢమగుటకును, నాత్మవికాస ప్రతిరోధకములగు వాసనల దొలఁగించుకొనుటకును నుపాసన కావలెను.

4) సామాన్యులగు గృహస్థులలో ననేక జన్మలలో నాటియున్న కర్మాసక్తి యున్నది. నిర్గుణబ్రహ్మమునందుఁ జేతస్సమర్పణము సులభసాధ్యము కాదు. అందుచే నద్వైతభావనతోడనే సర్వాత్మానుభవము గలుగు వఱకుఁ బ్రతిమాదికి బాహ్యపూజాదులు చేయవలయును.

5) శాస్త్రసమ్మతమగు నొక యాలంబన మున్నచో నాత్మాభిన్నదేవతానుభవము సులభసాధ్య మగును.

6) "నిత్య నైమిత్తికే కుర్యాత్ ప్రత్యవాయ జిహాసయా" ఈ యోగభూమికలోని శ్లోకము నిలుపుకొనుచును నిత్యోపాసనాదులు చేయవలెను.

7) "జడశక్తి" యని లలితానామములో నొకటి గలదు. దానివ్యాఖ్యానావసరమున విష్ణుసూరి వచనము చూడుఁడు "శక్తయ స్సర్వభూతానా మచింత్య జ్ఞాన గోచరాః" అనఁగా గురుదేవతానుగ్రహముచే సుషుమ్నా వికాస మైనచో నీకు యోగచక్షువు లభించును, అప్పుడు చైతన్యముయొక్క యేకత్వము నీకు సాక్షాత్కరించును.

౮) నృసింహతాపిన్యుపనిషత్తులో "అకారశ్చతూరూపః, ఉకారశ్చతూరూపః, మకారశ్చతూరూపః" అనఁగా తురీయరూపయుఁ తురీయాతీతరూపయు నగు పరదేవత యొక్క "ఓం"కారాంతవిద్యోతమానమగు "పరమేశ్వరి" విగ్రహమునే చెప్పుచున్నారు.

౯) "తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విందతి" (గీత). ఏకాత్మానుభవమే గమ్య మని విశ్వసించి యభ్యసింపఁగా దేవతామంత్ర గుర్వనుగ్రహముచే బ్రహ్మచైతన్య సాక్షాత్కార మగును.

10) యోగ మనఁగా రజోరేతస్సుల యోగము. సూర్యచంద్రమండలముల యోగము. జీవాత్మపరమాత్మల యోగమని మాటలుచెప్పుట కాదు. గురుముఖమున నేర్చి సాధింపవలెను.

శ్రీవిద్యయు వేదప్రతిపాదక మగు నద్వైతజ్ఞానమునే బోధించుచున్న దని మనవి.

11) శ్లో॥ సపర్యా సర్వభావేషు సా పరా పరికీర్తితా।
అపరా తు బహిర్దృశ్యమాన చక్రార్చనాదిషు।
పరాపరాఖ్య బాహ్యస్య చిద్వ్యోమ్ని విలయ
స్మృతః॥ (శ్రీవిద్యాసపర్య)

పరాపూజ యనఁగా నద్వైతభావన. బాహ్యశ్రీచక్రమందు జేయు పూజ "అపర". ఈ యనుభవమును చిదాకాశమున లయముచేయుట "పరాపరపూజ"

12) శ్లో॥ "చిదంబుధి మహాభంగ చ్ఛిన్న సంకోచ సంకటః।
మంత్రమయ్యా మనోవృత్త్యా పరమాద్వైత
విహారతః॥

సర్వైక్యతాసిద్ధి యనంబడు జీవన్ముక్తిస్థితి భంగ మగునేమో యను భయముచే జప, పూజా, హోమ తర్పణాదులు గూడ దీక్షా మంత్ర, మంత్రి గురు, దేవతా సమైక్యభావనతోఁ జేయు యోగి నిత్యముక్తుఁడు.

ఉదాహరణ :- కుండలిని నాధారమునుండి సహస్రారము నకుఁ గొనిపోయి పరమశివునితో నేకముఁ జేసి, యాభస్మముచే దివ్యశరీర ముత్పన్నమైనట్లు భావించి, పరదేవతానుగ్రహముచే ముక్తియావస్థ నంది, మేధాదక్షిణామూర్తి స్వరూపుఁడగు శ్రీగురుని యనుజ్ఞ నంది, నిర్వాసన మగు చిత్తముతోఁ బర దేవతయే తనపూజ తాను జేసికొనుచున్న దని గ్రహించి, యస్ఖలితముగు మేధాశక్తితో మంత్రోచ్చారణము చేయుచు నాయాస్థానములలో నమృతస్రావముఁ గల్పించుకొనుచు, సర్వైక్యతా సామ్రాజ్యసిద్ధి నందు మార్గ మీ యుపనిషత్తు బోధించును.

ఓం సహనా వవతు-ఇతి శాంతిః

1) మంత్రము :- "శ్రీగురు స్సర్వకారణభూతా శక్తిః"

తా॥ గురుపరంపరాగతమైన మంత్రములలో నుండి మహర్షుల తపశ్శక్తి సి యుపాధిలోనికి సంక్రమించును.

ఆర్తుఁడవై "అమ్మా! రక్షింపు మని" మహాక్షోభము నందఁగా గురురూపమునఁ బరదేవత వచ్చి శక్తిపాతదీక్షనిచ్చి, సుషుమ్నాకవాటపాటనముఁ జేసి, సర్వైక్యానుభవముఁ గల్పించి సందేహనివృత్తిఁ జేయును. గురుముఖమునఁ గాక యేవియో పుస్తకములు చదువుటచే నేర్చిన మంత్రములు ఫలింపవు. అవి నిన్ను సంశయాత్ముని జేసి పతితుని జేయును.

వ్యా॥ "తద్విజ్ఞానార్థం స గురు మేవాభిగచ్ఛేత్" అని వేదానుశాసనము బ్రహ్మజ్ఞానోపదేశముఁ జేసిన గురువు సాక్షాత్పరదేవతయే యని యనేకగ్రంథములలోఁ జదువుచున్నాము.

1) అనాద్యచింత్యమాయాశక్తి, సృష్టిస్థిత్యంత విరచనానిపుణ యగు శక్తియుతబ్రహ్మమును "శ్రీ"యందురు. "శ్రీమానపి శ్రీ రిత్యుచ్యతే"! తత్త్వబోధాత్మకమై యా విశ్వమూర్తమైన శోభ యెవనియందుఁ గలదు గాన శ్రీమంతుఁడు.

గృణాతి :- అనఁగాఁ దత్త్వజ్ఞానము నుపదేశించును. అందుచే "గురు"వనఁబడును. శ్రీమంతుఁడు గురువు గాన శ్రీగురుఁడు శ్రీనాథుఁడు.

"సహస్రారే గురుం స్మరేత్" ప్రకాశచరణము శుక్లము. విమర్శచరణము రక్తము. బ్రహ్మాండపిండాండముల యేకత్వము సుషుమ్నావికాసమునఁ గలుగుటచే సుషుమ్నారూపుడే గురువు. గురుధ్యానశ్లోకము లనేకములు,

గలవు. "పాదుకాపంచకము" చదువుఁడు. గ్రంథవిస్తరభీతిచే వ్రాయలేదు.

2) శిరఃపద్మమందు సహస్రారమున సర్వవర్ణోప శోభితమగు కర్ణికయందు ద్వాదశార్ణ సరోరుహమందు హ, ళ, క్ష, యను నక్షరములతోఁ గూడిన "అ-క-థా"ది రేఖాత్రయమందలి త్రికోణమధ్యమున శివరూపుఁడగు గురుని స్మరింపుము.

3. వసురూప, రుద్రరూపాదిత్య రూపులుగాఁ బిత్రు, పితామహ, ప్రపితామహుల ధ్యానించు విధముగా, గురు, పరమగురు, పరమేష్ఠిగురువులను ప్రకాశవిమర్శ సామరస్య రూపముగా ధ్యానించుట సంప్రదాయసిద్ధము. "రక్తశుక్ల ప్రభామిశ్ర మతర్క్యం త్రైపురం మహః" ఈరక్తశుక్లములు రజోరేతస్సులు, సూర్యచంద్రమండలములు, శివాత్మ పరమాత్మలు, వీనియేకత్వ మగ్నిషోమాత్మకము. ఛాందోగ్యము. "యల్లోహితం తత్తేజః (తైజసుఁడను జ్ఞానశక్తి) యచ్ఛుక్లం తదాపః" "వాచారంభణం వికారో నామధేయం త్రీణి రూపాణీత్యేవ సత్యం". ఈయిచ్ఛాజ్ఞాన క్రియాశక్తి యంతయు గురుపాదుకాధిష్ఠానరూపిణి యగు లలితాత్రిపురసుందరియే.

4) ప్రకాశవిమర్శ సామరస్యము గురుపాదుక. సౌభాగ్య లక్ష్మీ హృదయములో ఈశ్వర సత్యనారాయణ శర్మగారి వ్యాఖ్య చూడుఁడు. "యదిదం భాసతే దేవి నామ రూపక్రియాత్మకం, ప్రకాశవపుః" అంతయుఁ బూర్ణమే

యగుటచే జగమంతయు ప్రకాశశరీరము. సర్వవ్యాపకము తెల్లని కాంతి.

సాక్షి చైతన్యము సామరస్యము "అహం బ్రహ్మే త్యుపాసీత" యనుటచే గురువునకు నీకుఁ బరదేవతకు నభేదము నీమంత్రము బోధించును.

సర్వకారణభూతా — కారణబ్రహ్మము.

శక్తిః — జ్ఞానము.

శక్తిపాతదీక్ష నిచ్చిన గురువు యొక్క సాక్షాన్నిరీక్షణముచే నాధారమునుండి కుండలిని లేచి సుషుమ్నాద్వారము తెఱచి బ్రహ్మరంధ్రవికాసము గలిగి యఖండైకరసానుభవము చేకూరవలెను. గురురూపశక్తి నాత్మార్పణముచేయనిదే మంత్రము ఫలింపదు.

శ్లో॥ షడంగాది వేదో ముఖే శాస్త్రవిద్యా
కవిత్వాదిగద్యం సుపద్యం కరోతి।
మనశ్చేన్నలగ్నం గురో రంఘ్రిపద్మే
తతః కిం, తతః కిం, తతః కిం, తతః కిం? ।

వేదవేదాంగములు నేర్చినను,సకలశాస్త్రములలో మహాపాండిత్యమున్నను, గురుపాదపద్మమందు నాత్మార్పణబుద్ధి లేనిచో నే పురుషార్థములును లభింపవు

శ్లో॥ గుకారస్త్వంధకారస్స్యా ద్రుకారస్తన్నిరోధకః

"గు" అనగా నాత్మజ్ఞానములేని యంధకారస్థితి "రు" అనగా నంధకారము తొలగించి, స్వ స్వరూపజ్ఞానము గ్రహించునది.

గురుగాయత్రి! "ఓం హంసహంసాయ విద్మహే పరమహంసాయ ధీమహి తన్నోహంసః ప్రచోదయాత్"

"శ్రీనాథాది గురుత్రయం" అనుశ్లోకములో శ్రీనాథుడనగా శ్రీగురువు స్వగురువే. శ్రీనాథాది గురుత్రయమనగా స్వగురు, పరమగురు, పరమేష్ఠిగురు. ఆమ్నాయవిద్యలు చూడుడు. పూర్వామ్నాయములో "గురుత్రయగణపతి" యన్నచోట నీ గురుత్రయమే యని మనవి. సర్వామ్నాయ సమష్టిచైతన్యమూర్తి,సర్వమంత్రమయి గురుపాదుకాధిష్ఠానరూపిణి సచ్చిన్మయి, శ్రీమల్లలితాంబ, నీకు బ్రహ్మజ్ఞానోపదేశము జేసిన గురువే యని తెలియునది. ఆనందనాథ సంప్రదాయములో శ్రీనాథుడందురు.

3) మంత్రము :- "తేన నవరంధ్రరూపో దేహః"

తా॥ దేహమునందలి నవరంధ్రములలో నవనాథులను న్యసించుకొనుట నీగ్రంథము చివర నున్న భావనోపనిషదనుష్ఠానఖండములోఁ జూడుఁడు.

వ్యా॥ దివ్యసిద్ధ మానవౌఘముల న్యసించుకొను విధానము గురుమండలార్చనములోఁ బూజాఖండములో నున్నది.

శ్లో॥ సర్వద్వారేషు దేహేస్మిన్ ప్రకాశ ఉపజాయతే। (గీత)

జ్ఞానస్వరూపుఁడగు గురువుయొక్క ప్రకాశచరణము, శుక్ల చరణము, సత్త్వవికాసము. "తత్త్వమసి" అను మహావాక్య స్వరూపము.

నీశరీరము నవద్వారపురము. తంత్రరాజములో నిది వ్యాఖ్యానింపఁబడినది. పరదేవత విమర్శశక్తిరూపిణియై నవరంధ్రములలో నవనాథుల రూపమున గోచరించును. రెండు చెవులు నోరు గలిసి దివ్యౌఘము. రెండు కన్నులు మూత్రద్వారము గలిసి సిద్ధౌఘము. రెండు నాసారంధ్రములు వాయువు గలిసి మానవౌఘము. ఈతొమ్మిది రంధ్రములలో నేదానినుండి యైనను సమ్మ లోపలికి రావచ్చు నని తజ్ఞులు చెప్పుదురు.

శ్లో॥ నేత్రాది జాలకోపాంతే ప్రాప్తప్రద్యోతసల్లయా।
వారంవారం త్వయా దేవి రూపాది మనుసేవ్యతే॥

సౌభాగ్యలక్ష్మీహృదయము.

శబ్దస్పర్శ రూపరసాదుల గ్రహించు శక్తుల రూపమున నాదిత్యప్రజాపత్యాద్యులైన యింద్రియాధిష్ఠాన దేవతల రూపమునఁ బరదేవతయే ఖండఖండ జ్ఞానముగా గోచరించినను సుషుమ్నా వికాసముచే నఖండ జ్ఞానరూపిణియై తన లీలఁ దానే యానందించుచున్నది. ఇవి యమ్మ వచ్చి పోవు దారులు. ఏద్వారము కడ నైనను బొంచియుండి యామె

కాళ్ళు పట్టుకొని యామె కాంతిలో నిమజ్జనముచేసి, నాభిన్నత్వభ్రాంతిని వీడి, యఖండైక రసాస్వాదముచే నమృతత్వము నందుదును గాక.

నేత్రాదిద్వారములనుండి వచ్చు ఖండఖండజ్ఞాన మే తేజమేయని సుషుమ్నానాడి చెప్పును. ఈరంధ్రములు విమర్శ జ్ఞానమార్గములగుటచే గురురూపములని నవనాథులని చెప్పు చున్నారు.

4) మంత్రము :- "నవచక్రరూపం శ్రీచక్రం"

తా॥ హిరణ్యగర్భచైతన్య మేకమే యగుటచేఁ బిండాండ బ్రహ్మాండముల భేదము లేదు. రేకుపై శ్రీచక్రము వ్రాసి ప్రాణప్రతిష్ఠచేసి, యుపచారములతోఁ బూజచేయు నవాక రూపము. సుషుమ్నానాడిలో దహరాకాశములోఁ దొమ్మిది స్థలములలో యోగచక్షువునకు గోచరించు తొమ్మిది తావులు ధ్యానింపుము. దేహస్థము సకళము. దేహాతీతము నిష్కళము. అవినాభావ సంబంధముగల యీచక్రములను సర్వాత్మ భావముతో ధ్యానింపుము. ఇది రెండవది. దృశ్యాదృశ్య జగ మంతయు నీయాత్మాభిన్నయగు చిద్రూపిణి పరదేవతయే యను సర్వాత్మానుభవము "పరాపరము"ను మూఁడవ రూపము. ఇది యంతయుఁ జైతన్యమయమగుటచేఁ గాల చక్రముతోఁగలిసి, శ్రీచక్రమే.

వ్యా॥ 'ఖడ్గమాలాస్తోత్రమందు నీరీతి వర్ణించిరి'

1) బ్రహ్మరంధ్రమున — బిందువు.
2) తలపై — త్రికోణము.
3) లలాటమునందు (లంబికాగ్రము)— అష్టారము.
4) భ్రూమధ్యమున — దశారము.
5) కంఠమునందు — బహిర్దశారము.
6) హృదయమందు — మనుసంఖ్యకము.
7) నాభియందు — అష్టపత్రము.
8) కటియందు — షోడశపత్రకము.
9) ఊరువులందు } — వృత్తత్రయము.
పాదములయందు } — చతురస్రము
(భూపురత్రయము)

వ్యష్టిరూపమును గనగు వ్యాప్తి చెందును గనుక సర్వాత్మక మగు బ్రహ్మశక్తిని స్వశరీరములో భావింపుము. శివచక్రములు, శక్తిచక్రములు వానివివేకము త్రిశతీస్తోత్రములో గలదు.

తొమ్మిది చక్రములేవి ?

మూలాధారమునుండి యాజ్ఞవరకు 6. క్రిందను, మీదను రెండు. సహస్రారము, లంబికాగ్ర మొకటి. మొత్తము తొమ్మిది.

ప్రస్తుతము కాదిమతానుసారముగ నీ యుపనిషత్తు వ్యాఖ్యానింపఁబడుచున్నది. ఈమంత్రవ్యాఖ్యానము చివర నా చక్రముల వివరణము స్పష్టముగా వ్రాసితిని. కట్టిక చూడుఁడు.

శ్లో॥ మహీం మూలాధారే కమపి
మణిపూరే హుతవహం
స్థితం స్వాధిష్ఠానే, హృది
మరుత మాకాశముపరి।
మనోపి భ్రూమధ్యే, సకల
మపి భిత్వా కులపథం
సహస్రారే పద్మే సరహసి
పత్యా విహరసే । —సౌందర్యలహరి 9.

అను శ్లోకములో మొదటిది-ఆధారము-భూతత్త్వము. రెండవది-స్వాధిష్ఠానము-జలతత్త్వము. మూఁడవది మణిపూరము-అగ్నితత్త్వము. అను విధముగా వ్యాఖ్యానముగా సమన్వయించిస్వాధిష్ఠానముజలతత్త్వముగానే చెప్పవలెను. "షట్చక్ర వివరణము" చూడుఁడు. ఆజ్ఞాచక్రము మీఁదుగా బిందువు అర్ధచంద్రుడు. రోధిని, నాదము, నాదాంతము శక్తి, వ్యాపిక, సమన,ఉన్మన యను తొమ్మిదియుఁ గలిసి నాదమనబడును. 'హ్రీం'అనుబీజాక్షరమును"హ + ర + ఈమ్"అనివిభజించి, 3 + 9 — 12 అని యున్నవ్యవస్థను ద్వాదశాంత మనుట వరి

వస్త్రావహాస్యము. ఇవిగో సీమంతమందలి స్త్రీలయాభరణము స్థానముల వ్యంగార్థమని శ్రీ ఈశ్వర సత్యనారాయణశర్మగారు కాళిదాసపంచస్తవివ్యాఖ్యలో వ్రాసిరి. దీనినే శ్రీశంకరులు సౌందర్యలహరిలో

శ్లో॥ వహంతీసింమారం ప్రబలకబరీ భారతిమిరం
ద్విషాంబృందైర్బందీకృతమివ నవీనార్కకిరణం।
తనోతుక్షేమం నః తవ వదన సౌందర్యలహరీ
పరీవాహస్రోత స్సరణి రివ సీమంతసరణిః । (44)

శ్రీ విద్యార్ణవతంత్రములోను శ్రీపరానసోల్లాసము లోను "బిందుస్థ చంద్రకోణవ్యాసముల విమర్శ గలదు." నాభి క్రిందభాగ మమేధ్యమగుటచే సమయాచారులు వానిని ప్రత్యేకముగా ధ్యానింపరు. హృదయమునందును నాస్థ యందును ప్రాణశక్తి నంత కాలము ధ్యానించినను విఘ్న భయముండదు. క్రింది చక్రముల వేధ తనంతనే జరుగును. ఏచక్రమందు ధ్యానించినను, ఏచక్రముల యవినాభావ సంబంధమును నేకచైతన్యజ్ఞానము మరియావస్థానిష్ఠను వీడం గూడదు.

ఇవి నవయోనులు. ఏలయన శ్రీచక్రనిర్మాణమున బిందువులు మూలములు. "క్రమసృతి" యని కాళిదాసు చెప్పుటచే నీచక్రములను వరుసగాఁ గ్రిందనుండి మీఁదను ధ్యానించుటచేఁ గుండలిని యుత్థాపనము తనంతనే జరుగును. పైనుండి క్రిందకు వరుసగా నిచ్ఛాజ్ఞానక్రియాశక్తుల

యుత్పత్తిస్థానము లాయాసిద్ధుల యుత్పత్తిస్థానములు. “శివోఽహ”మ్మను ననుభవము గ్రహించుతావులు ఒక్కొక్క చక్ర మొక్కొక్క యోగధారణమున వికసించును. అవి గురుముఖమునఁ దెలియవలయును. “అష్టాపదీ నవపదీ బభూవుషీ సహస్రాక్షరా” యని వేదమంత్ర మీతొమ్మిది చక్రముల భేదమునే చెప్పుచున్నది “మహీం మూలాధారే” యను సౌందర్యలహరీ శ్లోకము చూడుఁడు. ఆజ్ఞాచక్రముఁ పైనున్న మూఁడుచక్రములనుగూర్చి స్పష్టముగా వ్యాఖ్యచేయలేము. ఇవి నవావరణములని యోగులు చెప్పుదురు—

ఆవరణమనఁగా మాయ యనెడి గోడలు. అనఁగా నిజలీలాంగీకృత లలితదేహముగల శ్రీరాజరాజేశ్వరిని స యోగభూమికలోఁ కల్పించికొనిన భిన్నత్వములలో ధ్యానించుదురు.

శ్లో॥ “చైతన్యస్యైకరూపత్వా ద్భేదో యుక్తో న కర్హిచిత్”
అందుచేతనే ప్రత్యేకావరణపూజానంతరము తర్పణ ధూప దీప నైవేద్యములు విధించిరి.

అరుణపాఠములో —

“అష్టాచక్రా నవద్వారా, దేవానాంపూరయోధ్యా”
“పురగ్ం హిరణ్మయీం బ్రహ్మా వివేశాపరాజితా నగ్ం హార్యం నగరం తవ”

ఈచివరమంత్రములో సంహారన్యాసమును సర్వాత్మ భావనకాలంబనమని చెప్పుచున్నారు. నిర్గుణము లోనికి పోయి రావలెను.

అంతర్యాగములో —

“మూలాధారా దన్నోగతే అకులసహస్రారే భూపుర స్థితదేవీః” “లంబికాగ్రే ఆయుధదేవీః” అనియున్నది. అధస్స హస్రారమును కులసహస్రారమందురు. కాని యదివామము. ఇది పై సహస్రారప్రతిబింబము.

“వాస్తిర్వ్యాప్తి శరీరేస్మి మనవః”

అందుచే నీ చక్రముల యవినాభావ సంబంధమే ధ్యేయము.

| 1. చక్రము పేరు | 2. స్థానము | 3. రంగు |
|---|---|---|
| 1) త్రైలోక్యమోహన చక్రము | భూపురత్రయము పాదములు<br>1. భూపురము-అణిమాదులు<br>2. ,, మాతృకలు<br>3. ,, ముద్రాశక్తులు | రక్తవర్ణము |
| 2) సర్వాశాపరిపూరక చక్రము | కటిభాగము 16 దళములు | తెలుపు |
| 3) సర్వసంక్షోభణ చక్రము | నాభి 8 దళములు | రక్తవర్ణము |
| 4) సర్వసౌభాగ్యదాయక చక్రము | హృదయము 14 దళములు | దాడిమీ కుసుమవర్ణము |
| 5) సర్వార్థసాధక చక్రము | కంఠము 10 దళములు | సిందూరకాంతి |
| 6) సర్వరక్షాకర చక్రము | భ్రూమధ్యము 2 | మంకెన పూవురంగు |
| 7) సర్వరోగహర చక్రము | లలాటము 8 దళములు | పద్మరాగవర్ణము |
| 8) సర్వసిద్ధిప్రద చక్రము | మస్తకము, త్రికోణము | ఎఱుపు |
| సర్వానందమయ చక్రము తురీయము | బ్రహ్మరంధ్రము | రక్తశుక్లసామరస్య వర్ణము |

| 4. లలితాంబ పేరు | 5. ముద్ర | 6. తత్త్వము | 7. సిద్ధి |
|---|---|---|---|
| 1) త్రిపురాచక్రేశ్వరి ప్రకటయోగిని | సర్వసంక్షోభిణి | పృథ్వి | అణిమ |
| 2) త్రిపురేశీచక్రేశ్వరి గుప్తయోగిని | సర్వవిద్రావిణి | జలము | లఘిమ |
| 3) త్రిపురసుందరిచక్రేశ్వరి గుప్తతరయోగిని | సర్వాకర్షణి | అగ్ని | మహిమ |
| 4) త్రిపురవాసిని; సాంప్రదాయయోగిని | సర్వవశంకరి | వాయువు | ఈశిత్వము |
| 5) త్రిపురశ్రీచక్రేశ్వరి కులోత్తీర్ణయోగిని | సర్వోన్మాదిని | ఆకాశము | వశిత్వము |
| 6) త్రిపురమాలిని చక్రేశ్వరి నిగర్భయోగిని | సర్వాంకుశ | మనసు | ప్రాకామ్యము |
| 7) త్రిపుర సిద్ధ రహస్యయోగిని | సర్వఖేచరీ | బుద్ధి | భుక్తి |
| 8) త్రిపురాంబ అతిరహస్యయోగిని | సర్వబీజ | చిత్తము | ఇచ్ఛ |
| త్రిపురసుందరి చక్రేశ్వరి పరాపరాతిరహస్య యోగిని | సర్వయోని<br>సర్వత్రిఖండ | మహత్తత్త్వము | ప్రాప్తి<br>సర్వకామసిద్ధి |

మంత్రము :- "వారాహీ పితృరూపా"

తా॥ నీదేహములో సంక్రమించిన మాతాపితరుల యంశములు (తపస్సు మొదలగు సంస్కారములు, వాసనలు; అస్థిమాంసాది ధాతువులు) పితృరూపములు. ఈ ప్రారబ్ధ వాసనలనే వారాహీ యని పూజింపుము.

వ్యా॥ బాల మంత్రిణీ వారాహీ యనునవి యంతర వృత్తివిశేషములు. భండపుత్త్రులనఁగా వాసనలము, విషయాభిలాషయు. మంత్రిణీ యనఁగా మాతంగి. దండిని యనఁగా వారాహి.

తలిదండ్రులనుండి సంక్రమించిన వాసనలు, మా పితామహ ప్రపితామహులనుండియు, మాగోత్ర ఋషులనుండియు సంక్రమించిన తపస్సాధారచక్రమున నుండును. అది ఋణ ధ్రువము. స్వాధిష్ఠానము ధనధ్రువము. ఇచ్చట సంచితములు నిలువయుండును. ఇది శక్తిస్వరూపము. శివశక్తుల సంయోగ మనఁగా నీరెండు చక్రముల యేకత్వము. ఆమధ్యనున్న సుషుమ్నా ద్వారకవాటము తెరచుటకు మార్గము. "తవాధారే మూలే" యను సౌందర్యలహరీ శ్లోకములో శ్రీ శంకరులు "జనకజననులని ప్రశంసించినస్థానములివియే. పితృపితామహ ప్రపితామహుల ముందుఁ బూజించి యా వెనుక విశ్వేదేవులఁ బూజింతురు.

పాతాళమునకుఁ బోవుచున్న భూమిని యజ్ఞవరాహ రూపుఁడై మహావిష్ణు వుద్ధరించె నని గాథ గలదు. పృథ్వీ

తత్త్వ మూలాధారచక్రము. విషయలోలుపతచే సంఘలోకమున కేగుచున్న జీవునకుఁ బూర్వజన్మసుకృత మున్నచో సద్గురు కరుణగల్గును. మూలాధారమున "అనాది వాసనారూపేంధన ప్రజ్వలిత మగు చిదగ్నికుండమున" "సర్వధర్మం జుహోమి వౌషట్" అని జీవత్వము హోమము చేయుటచేఁ గుండలిని యుత్థాపనమై తురీయావస్థ యను శివస్వస్థితి లభించును.

అది "శివోఽహమ్" ను భావనచే వికసించు నదిగానఁ జిత్స్వరూప. వారాహి యను దేవత స్త్రీరూప యయినను నాశక్తిఁ బురుషునిగాఁ జెప్పుట. "పురా శేతే ఇతి పురుషః" చిద్రూపమగు బలము వారాహి. ఆమె ద్వారదేవత.

పై సౌందర్యలహరీ శ్లోకవ్యాఖ్యాతలు కొందరు ఆధారస్వాధిష్ఠానము లమేధ్యములుగాన శీర్షమండలి బింబు త్రికోణములో శివశక్తులని వ్రాసిరి. కాలాగ్ని రుద్రరూప మగు నాధారశక్తి యుద్బోధనముగానిదే సాక్షాత్కారము జరుగదు. బింబు త్రికోణములతో నీక్రింది చక్రముల నేకముచేసి, అవినా భావసంబంధము భావించుట సమయాచారసమ్మతమే యని మనవి.

6) మంత్రము:- "కురుకుళ్ళా బలిదేవతా మాతా"

తా॥ స్వాధిష్ఠానమును మాతృరూపమునఁ జెప్పుచు న్నాఁడు. సంపూర్ణాత్మార్పణముచే వికసించు సానందలహరీ స్వరూపిణి, కుండలిని రూపిణి యగు లలితాంబ ప్రాణశక్తి యను సింహముపై నెక్కి మూలాధారమునుండి సహస్రార

మునకు బోవుచుఁ బహుగుణముల నంతరింపఁజేయును. పాశవికవృత్తులను సంహరించు కుండలినీ యోగమునే పశుబలి యనిరి. మాత యనఁగా రక్షించునది.

వ్యా॥ దేహాభ్యాసస్య ప్రమాత్మతా నిమజ్జనము బలిహరణము. అనగా దేహాభిమానమువీడుట. అంతేగాని అమ్మవారికి జంతు బలియిచ్చుట దురాచారము. అది శాస్త్రార్థము గాదు.

కురుకుళ్ళా :- అహంకారము చిత్తము నను ప్రాకారముల మధ్య విమర్శమయివ్యాపికలో "కురుకుళ్ళ" యను దేవత ధ్యానింపబడుట సంప్రదాయ మని భాసురానంద వ్యాఖ్య.

సహస్రనామములలో —

శ్లో॥ "కుశలా, కోమలాకారా, కురుకుళ్ళా కులేశ్వరీ।
కులకుండాలయా, కౌళమార్గతత్పరసేవితా॥

వంశపారంపర్యముగ వచ్చిన యాచారము కౌళము. మూలాధారశక్తికామధ్య బిందువునకు "కులకుండ" మనిపేరు.

సమయాచారము:- సాత్త్వికమగు వైదిక ప్రక్రియ.

మిశ్రాచారము :- తాంత్రిక వైదిక మంత్ర సంపుటితము. అదియు వామమే.-

కులమతము:- వంశపారంపర్యముగ వచ్చినది. దీనిలో వామాచారముచేరును. వేదవిరుద్ధములగు నాగమముల కెంక

రాచార్యులు ఖండించి శుద్ధతంత్రములను "ప్రపంచసార తంత్రము"ను గ్రంథములో నుద్ధరించిరి. వామాచార మంత్రముల నాచరణీయము కాదని అప్పయ్య దీక్షితులువారు ఘంటాపథముగాఁ జెప్పిరి.

శ్రీమహాత్రిపురసుందరి, సర్వాత్మభావసామ్రాజ్ఞినే, వారాహి, రాజమాతంగి, భువనేశ్వరి; యను రూపభేదము లతో మహాకల్యాంబలని సమయాచారులు పూజింతురు.

7) సూత్రము :- "పురుషార్థా స్సాగరాః."

తా॥ పిండాండములో నాల్గు పురుషార్థములు. "ధర్మార్థ కామమోక్షము"లను వానిని బ్రహ్మాండములో నాల్గు సముద్రములతో సమన్వయించిరి.

వ్యా॥ "అదః పూర్ణ మిదం పూర్ణ"మ్మనుటచే జీవత్వభూమికలో నానారూపమున సర్వదేవసమూహ మూర్తి ధ్యానింపఁ బడును. పురుషార్థము లామె రూపమె. పిండాండబ్రహ్మాండముల యేకత్వము.

పురుషార్థకాంక్ష కూడ సాగరమువలె నంతములేనిది.

"భోగమోక్షకరీవిద్య"

"భూత్యైనప్రమదితవ్యం" (శిక్ష)

"ధర్మ స్నేవేహ కరా

"సర్వార్థసిద్ధో భావేషు కామేశ్వరి"

ఆత్మా పురస్తా దాత్మా పశ్చా దాత్మైవేదగ్ం సర్వం।
అహం పురస్తా దహం పశ్చాత్తా దహమేవేదగ్ం సర్వం॥

అన్నవిధముగ నేకత్వ మను క్షీరసాగరమును రుద్రుఁడను మందరముచే మథించి యమృతము నందుట "చిద్ఘన చంద్రిక". చిద్రూపిణియొక్క సర్వవ్యాపకత్వమే నాల్గు దిక్కుల నున్న సాగరములు.

8, మంత్రము:-"దేహో నవరత్నదీపః త్వగాది సప్తధాతుకోశ సంయుక్తః"

తా॥ నీదేహము దేవాలయము. జీవుడే దేవుఁడు. అజ్ఞాన మను నిర్మాల్యమును తొలఁగించి "సోఽహం" భావనతోఁ బూజ చేయుము. పూర్ణత్వమను నిత్యసాగరములో నీవు సాధనతో జాతుఁ గల్పించుకొనిన భిన్నత్వములో నీదేహము నొక ద్వీపముగా భావింపుము.

వ్యా॥ శ్రీవిద్యోపాసనలో నంతరపూజ చూడుఁడు. శ్రీమహాత్రిపురసుందరి సర్వతత్త్వవ్యాపిని. బ్రహ్మాండ పిండాండముల యేకత్వము ధ్యానించుటయే లలితాంబ పూర్ణవైభవము.

శ్లో॥ నవరత్నమయం ద్వీపం స్మరే చిత్సురసాంబుధౌ॥

శా:-క్రమమోదములో శ్రీమహాగణపతి ధ్యానము చూడుఁడు. 24 మంత్రములతో 24 తత్త్వములను

ఉద్దీపములుగాఁ జేసి సర్వాత్మభావ ప్రాప్తిద్వారా పట్టాభి షేకమును సంసిద్ధుఁడవు గమ్ము. రత్నము లనఁగా సిద్ధులు.

| ధాతువు | రత్నము |
|---|---|
| 1) మాంసము | పుష్యరాగరత్నము. |
| 2) రోమములు | నీలమాణిక్యము. |
| 3) త్వక్కు | వైఢూర్యము. |
| 4) రుధిరము | విద్రుమము (పగడము). |
| 5) శుక్రము | ముత్యము. |
| 6) మజ్జ | మరకతము. |
| 7) అస్థి | వజ్రము. |
| 8) మేదస్సు | గోమేధికము. |
| 9) ఓజస్సు | పద్మరాగము. |

రత్నప్రాకారము లనునవి మాంసాది ధాతువులను ధ్యానించుచుఁ నమృతస్రావము కల్పించుకొనుట. శైవాగ మములోను, శాక్తాగమములలోను గూడ 36 తత్త్వములు. రాబోవు మంత్రములో నీతత్త్వవిమర్శగలదు.

9) మంత్రము:- "సంకల్పాః కల్పతరవః తేజః కల్పకో ద్యానం"

ఆ॥ సర్వాత్మభావ చిద్విలాసమునే తేజమనుచున్నాడుఁ తేజ మనగా మనసు మాత్రము గాదు. తేజమనఁగా మహా తత్త్వ విలాసము.

ఈ తేజమునే కాళిదాసు "పూర్ణభానమయ విశ్వము స్మర" మ్మనె. 'అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః.'

సర్వైక్యతాసిద్ధిచే సద్వైతబ్రహ్మచైతన్య నిమగ్నుఁడ వగు నీవు మహానుభావుఁడవైతివి. ఈస్థితిలో నీసంకల్పములు సిద్ధించును. అడుగనిదే యమ్మయు నేమియు నీయదనులోకోక్తి కలదు. సర్వము నమ్మకు నర్పించితివి. యజమానుఁడవగు నీకేమి గతి? ఆమె పూజ కేమికావలెనో యామెనే యడుగుము. నీజపఫలము పూజాఫలము గూడ నామెకు సమర్పించితివి. ఆమె యనుగ్రహముచే నీకేమి కావలెనో కోరుకొనుము.

వాహ్! "నిష్కామానా మేవ శ్రీవిద్యాసిద్ధిః" అని తెలిసి తురీయరూపను తురీయాతీతను సేవించితివి. "మహాలక్ష్మీశ్వరీ బృందమండితాసన సంస్థితా, సర్వసౌభాగ్యజననీ శ్రీమహాత్రిపురసుందరీ శ్రీవిద్యా లక్ష్మ్యంబా, కల్పలతాంబా కామదుఘాంబా కోశేశ్వరీ రత్నేశ్వరీ" యని పిలిచి పంచపంచికా స్వరూపిణికి నాత్మార్పణ చేయుము. నీజీవితేచ్ఛ యమ్మ యనుగ్రహమును గోరుచున్నది. ఇదియుఁ బరదేవతా స్వరూపమే. అంతయు పూర్ణమే "భోగమోక్షకరీవిద్యా" జాగ్రత్త! క్షణికములు పతనహేతువులు కోరకుము. ఆమె అనుగ్రహం చాలు.

శ్లో॥ యాదేవీ సర్వభూతేషు వృత్తిరూపేణ సంస్థితా।
నమ స్తస్యై నమ స్తస్యై నమస్తస్యై నమోనమః॥

వామకేశ్వరతంత్రములో :-

శ్లో॥ బిందుస్థానం సుధాసింధుః పంచయోన్యస్సురద్రుమాః।
తత్రైవ నీపశ్రేణీ చ తన్మధ్యే మణిమంటపం।
తత్ర చింతామణికృతం దేవ్యామందిర ముత్తమమ్॥

బ్రహ్మరంధ్రమునుండియే సుధాస్రావము కలుగుటచే నది సుధాసింధువు. సర్వాత్మత్వ మహావిభూతినే తేజమును. పదునారవకళను సాదా కల యుందురు. అదియే దురాధర్ష కోటిసూర్య ప్రభాభాసుర.

"శరణ్యే త్ర్యంబకే గౌరి నారాయణి నమోఽస్తుతే"

10) మంత్రము:-రసనయా భావ్యమానా మధు
రామ్ల తిక్త కటుకషాయ లవణరసాః షడృతవః"

తా॥ జిహ్వేంద్రియాధిష్ఠాన బుద్ధి స్థానము ఆఱు భాగములుగాఁ జేసి యాఱు ఋతువులుగా భావింపును. ఏకత్వములో లయము చేయును.

వ్యా॥ "యోగో హి వృత్తి రోధః" చిత్తవృత్తినిరోధ మాధ్యాత్మికశక్తిని వృద్ధిచేయును. వికారహేతువున్నను వికారము చెందకుండుటయే వృత్తి రోధము.

ఉదా॥ జిహ్వేంద్రియ నిగ్రహముతో షడ్రసోపేత నైవేద్యము లలితాంబ కర్పింపుము.

సుబాలోపనిషత్తు :- "జిహ్వాధ్యాత్మం రసయితవ్య మధిభూతం వరుణ స్తత్రాధి దైవతం నాడీ తేషాం నిబంధనం" సుషుమ్నవికాసముచే నీ తినుచున్న వస్తువు, రుచి చూచు జిహ్వ, దాని కధిష్ఠాన మగు బుద్ధిస్థానము వరుణదైవతము నివియన్నియు నజరమమృత మశోక మనంత మను సాత్రాణ శక్తి లలితయే యని తెలిసి యఖండైక రసానుభూతినందుము. రత్నరాజమను గ్రంథములో "స్వాధారా ఋతవః" అని యున్నది. సుషుమ్న కాలాత్మకము. దానిలో నున్న ౬ చక్రములలో సాకిన్యాదులను వరుసగా ధ్యానింతురు. షడాధారాధిష్ఠాన దేవతలకు ముద్గోదనము గుడాన్నము హారిద్రాన్నము మొదలగునవి యిష్టములని యాచోటులలోఁ జెప్పుదురు. అనఁగా జిహ్వేంద్రియమునకుఁ గూడ నీయాఱు చక్రములతో నవినాభావ సంబంధము గోచరించును. క్షణికములగు నానందములను లోకోత్తరానందములో నేకము చేయుము. నీహృత్పద్మమున నున్న లలితయే యీయింద్రియము లనెడి కిటికీలలో నుండి రూపాది మధువును సేవించుచున్నదని తెలిసి షడ్రసోపేత భోజనము నీయాత్మకైన పరదేవతకు సమర్పింపుము.

(జిహ్వేంద్రియ నిగ్రహము ముఖ్యము, కష్టసాధ్యము అని గాంధిగారి యుద్దేశము.)

11) మంత్రము:- జ్ఞాన మర్ఘ్యం, జ్ఞేయం హవిః,
జ్ఞాతా హోతా, జ్ఞాతృజ్ఞాన జ్ఞేయానా మభేద
భావనం శ్రీచక్రపూజనం."

తా॥ పరదేవతయొక్క యాత్మాభిన్న సంవిద్రూప భావనమునే శ్రీచక్రపూజన మనుచున్నాఁడు.

వ్యా॥ గురు, మంత్ర, మంత్రిదేవతానా మైక్య నిష్పాలనాదేవ సర్వసిద్ధిః.

"చైతన్యస్యైకరూపత్వా ద్భేదో యుక్తో న కర్హిచిత్"

జ్ఞేయము :- తెలిసికొనవలసిన పరదేవత వేరుగా నున్నది.

జ్ఞాత :- జీవుఁడ నగు నేను దేవతానుగ్రహము కొఱకుఁ బ్రయత్నించువాఁడను.

జ్ఞానం :- నాలో వికసించిన జ్ఞానశక్తి వేరు.

ఈవిధములగు వికల్పభావములను వీడి చిన్మాత్రరూప నిమజ్జనము చేయుము.

జ్ఞాతా, హోతా :- హోమము చేయు నేను "మాం జుహోమి స్వాహా" యని యాత్మ యను వైశ్వానరాగ్నిలో సంకల్పవికల్పములను, పుణ్యపాపములను, సర్వధర్మములను పూర్ణాహుతి చేయుటచేఁ దురీయావస్థ యను జీవన్ముక్తస్థితి చేకూరి సర్వాత్మభావసామ్రాజ్య చక్రవర్తి నైతిని. ఇది శ్రీచక్రపూజనమందలి వ్యంగ్యార్థము.

పురీశ్వర :- "జ్ఞాతృజ్ఞాన జ్ఞేయరూపం జ్ఞానశక్త్యా భవేజ్జగత్"

"పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే"

జ్ఞానరూపశక్తి జగద్ధేతువని చెప్పుచున్నాఁడు. జగత్కర్తయొక్క పారమ్యమును జూచునప్పటి మాయచే జ్ఞాతయగును. కాని చిద్రూపమగుటచే నదియు జ్ఞానమె. చిద్రూపమే జగత్తు గూడ నగుటచే నదియే జ్ఞేయము. అందుచే జ్ఞానశక్తియే సర్వకారణభూతమగు శక్తి. సుబాలోపనిషత్తులో, 14 నింద్రియములకుఁ ప్రత్యేకముగా నధిభూత, మధ్యాత్మ మధిదైవత మను భేదములుగా గోచరించున వంతయు సుషుమ్నానాడి సంబంధముచే యేకమే యను ననుభవము గల్గునని చెప్పఁబడినది.

ఉదా॥ జిహ్వ యను నింద్రియము, 'తినఁబడు వస్తువు' నాయింద్రియాధిదేవత యగు వరుణుఁడు వీనియందంతటఁ చిద్రూపముగా వ్యాప్తమైన పరదేవత నీయాత్మయె. అదియ మమృత మశోక మనంతము.

12) మంత్రము :- "నియతి శృంగారాదయో రసా అణిమాదయః."

తా॥ "అణిమాసిద్ధి శ్రీమణిపాదుకాం పూజయామి తర్పయామి నమః" అను విధముగాఁ ప్రథమావరణలో భావింపఁబడు సిద్ధుల వ్యంగ్యార్థము నీమంత్రము వ్యాఖ్యానించుచున్నది. మనో నిగ్రహముతో నేకత్వభావనలో నీవనుభవించు శృంగారాది రసములు వరుసగా నణిమాది సిద్ధుల నిచ్చును. ప్రథమావరణము, భూపురత్రయము, సర్వ

సమ్మోహనచక్రము త్రిపుర చక్రేశ్వరి, సర్వసంక్షోభిణీ ముద్ర; అణిమాసిద్ధి.

శ్లో॥ నిధివాహన మారూఢాః, వరదాభయకరాంబుజాః।
పద్మరాగప్రతీకాశాః ప్రసీదం త్వణిమాదయః॥

ఆ సిద్ధులను మన మపేక్షింప కున్నను నవి గోచరించును. పరదేవతారూపములుగా వానిని భావించుము. భిన్నత్వములో వానిని వినియోగించినచో నవి చుక్కాని లేని నావ వలె నిన్ను భవసాగరములో ముంచును.

నియమః 1).–"శౌచ, సంతోష తప స్స్వాధ్యాయేశ్వర ప్రణిధానాని నియమాః."

2) గౌతమీయములో—

శ్లో॥ అహింసా సత్యమస్తేయం బ్రహ్మచర్యం దయార్జవం।
క్షమా ధృతి ర్మితాహారః శౌచం చేతి యమా దశ॥

శ్లో॥ తప స్సంతోష మాస్తిక్యం దానం దేవస్య పూజనం।
సిద్ధాంత శ్రవణం చైవ హ్రీ ర్మతిశ్చ తపో హుతం।
దశైతే నియమాః ప్రోక్తా యోగశాస్త్రవిశారదైః॥

3) "అనురక్తిః పరతత్త్వే సతతం నియమ స్స్మృతః"

ఈసందర్భమున నాగమశాస్త్రములోని తత్త్వములను గురించి సంగ్రహముగ వ్రాయక తప్పదు.

శుద్ధతత్త్వములు :- శివ, శక్తి, సదాశివ, మహేశ్వర, శుద్ధవిద్యాతత్త్వములు. ఇందు మొదటి రెండును శాంత్యతీతకళాతత్త్వములు.

శుద్ధాశుద్ధతత్త్వములు :- మాయ, కాలము, రాగము నియతి, అవిద్య, పురుషుడు. ఈతత్త్వముల పేరులన్నిపుస్తకములలోఁ జూడవచ్చును. వాని యనుభూతి కావలెను.

మాయ :- భిన్నత్వభ్రాంతి. అద్వైతజ్ఞానము మఱచి భేదభావన లోనికి వచ్చుట.

కల :- సంగీతాదిశాస్త్రజ్ఞానము.

రాగము :- అనురాగబంధనము.

నియతి :- ఆత్మనిగ్రహము.

అవిద్య :- దేహాత్మబుద్ధి.

పురుషుడు :- శరీరములోని చిద్రూపము.

ప్రకృతి :- ప్రేమ.

సదాశివుఁడు :- దేనినుండి ఈసర్వము సృజింపఁబడు చున్నదో యా నిర్గుణము-నిష్కళము.

శక్తి :- చైతన్యవికాసము.

శివుడు :- శుభము నిచ్చువాడు స్థాణువు, నిరుపాధిక సంవిత్తు.

ఈశ్వరుడు :- సర్వశక్తియుత బ్రహ్మము. సృష్టి కభి ముఖగా నున్న.

విద్య:- నిర్మలజ్ఞానము. అక్షరవస్తువు నొక్కటే యను భాతి, వేదమంత్రములలోని సాంకేతిక పదములు వేరు. ఆగమశాస్త్రములోని సంకేతములు వేరు. అనుభూతులు మాత్రము భేదము లేదు.

చిత్శక్తి కాలముచేతను, జ్ఞానశక్తి విద్యచేతను క్రియాశక్తి కళచేతను, ఆనందము నియతిచేతను ఆవరింపఁబడును. ఆనందమునకు నియతి కంచుకము. అద్వైతానుభవము గల జీవుఁడు తన శివత్వమును దెలిసి యనుభవించు నానందము "నియతి"

కఠోపనిషత్తులో:- "యోగోహి ప్రభవాప్యయౌ" ప్రభవయోగము - జ్ఞానాత్మకము.

అవ్యయయోగము:- మనోమయమగు జగత్తును బరతత్త్వమందు లయము చేయుటచే నగు నానందావేశము.

"యతో వాచో నివర్తంతే"

అద్వైతానుభవము లేని యేకవస్తు నిష్ఠితమగు నానందము పతనహేతువు. తాదాత్మ్య భావనలేని యానందము లోకోత్తరానంద సంధాయకము గాదు. అప్పుడు రాధ రాధయే, కృష్ణుడు కృష్ణుడే. రాధ ధార (అమృతస్రావము) గావలెను. నియతితోఁగూడిన శృంగారాదు లణిమాది సిద్ధుల

నిచ్చును. అవి చుక్కాని లేని నావలయ్యు సద్వైతనిష్ఠితునకు దేవగంధర్వాద్యానందముల మీరిన ఆత్మానందము నిచ్చును.

ఆత్మాభిన్నసంవిద్రూపగా లలితాంబను ధ్యానించి యథేచ్ఛముగా జీవన్ముక్తిస్థితి ననుభవించి జీవితయజ్ఞము నిర్వహింపుము.

"భోగమోక్షకరీవిద్యా"

"ధర్మావిరుద్ధో భూతేషు కామోస్మి భరతర్షభ" (గీత). సాక్షిచైతన్యమును తురీయభూమికలో నుండి శ్రీమల్లలితాంబ యొక్క నవరసమహాతాండవమును పిండాండమందును బ్రహ్మాండమందును జూచి యాత్మార్పణము చేయుము.

దూరదర్శిత్వము దూరశ్రవణము మొదలగు వానితోఁ గలిసి 18 సిద్ధులు. భాగవతములో నుద్ధవునకుఁ గృష్ణభగవానుఁడు వాని యోగధారణములు గూడఁజెప్పెను. వైదికు లణిమాది సిద్ధుల నష్టవసువులందురు.

శ్రీసురేశ్వరాచార్యులు సిద్ధులను కైవల్యపరములుగా సమన్వయించెను. టీక చూడుఁడు

| | ఆవరణము | సిద్ధి | రసము |
|---|---|---|---|
| 1) | ఆవరణము | అణిమ | శాంతరసము. |
| 2) | ,, | లఘిమ | అద్భుతము. |
| 3) | ,, | మహిమ | కరుణ. |

| | ఆవరణము | సిద్ధి | రసము |
|---|---|---|---|
| 4) | ,, | ఈశిత్వము | వీరము. |
| 5) | ,, | వశిత్వము | హాస్యము. |
| 6) | ,, | ప్రాకామ్యము | భీభత్సము. |
| 7) | ,, | భుక్తి | రౌద్రము. |
| 8) | ,, | ఇచ్ఛా | భయానకము. |
| 9) | ,, | ప్రాప్తి | శృంగారము. |
| 10) | ,, | సర్వకామ | నియతి. |

శ్రీచక్రార్చనలో నీ 10 సిద్ధులు చెప్పఁబడినవి.

ఆ యావరణములలో నాయాముద్రల నాయాసిద్ధులఁ జూడుఁడు. పిండాండ బ్రహ్మాండముల యేకత్వము చూడుము. బ్రహ్మాండరూపిణి యగు లలిత విశ్వరూపము పక్షుల కలన రము, వసంతకాలశోభ, మొదలగు శృంగారరస దోహద ములగు స్థాయీభావము కల్పించ లేదా? పంచభూతముల యుద్రేకము భయానకము గాదా? ఇట్లు సమన్వయించు కొనుము.

ఈమంత్రవ్యాఖ్యానము సౌందర్యలహరిలోని శ్లోక ముతో ముగింతును.

శ్లో॥ శివే శృంగారార్ద్రా, తదితర జనే కుత్సనపరా
సరోషా గంగాయాం; గిరిశచరితే విస్మయవతీ।

హరాహిభ్యో భీతా; సరసిరుహసౌభాగ్యజననీ
సఖీషు స్మేరా తే మయి జనని దృష్టిః సకరుణా॥

1) శృంగారము - భర్తయందు. 2) హాస్యము - చెలులతో, 3) కరుణ - భక్తులందు; 4) రౌద్రము - సవతియందు, 5) వీరము - శత్రువులందు 6) భయానకము - పాములందు, 7) బీభత్సము - ప్రళయసమయమున 8) అద్భుతము - తన చరిత్రమందు- 9) శాంతము - సర్వకాలములయందు; అండ పిండ బ్రహ్మాండ మంతయు నామె నవరస మహాతాండవమే. "రసో వై సః"

13 మంత్రము :- కామక్రోధలోభమోహమద
మాత్సర్య ! పుణ్యపాపమయా బ్రాహ్మ్యాద్యష్ట
శక్తయః"

తా॥ రెండవ భూపురములో భావింప వలసిన బ్రాహ్మీ మొదలగు శక్తులు కామక్రోధాదుల రూపమే యని భావన. తురీయావస్థలో నివ్వుంటచే సర్వవాసనలు లలితారూపమే.

| | |
|---|---|
| కామము | బ్రాహ్మీ. |
| క్రోధము | మాహేశ్వరి |
| లోభము | కౌమారి. |
| మోహము | వైష్ణవి. |
| మదము | వారాహి. |
| పుణ్యము | చాముండ |

వత్సరము — మాహేంద్రీ.

పాపము — మహాలక్ష్మీ.

శ్లో॥ చతుర్భుజా స్త్రీణయనాః పద్మమాలాదిహేతయః ।
విచిత్రాభరణా దేవ్యః, ప్రసీదం త్వష్టమాతరః ॥

సూచనః- ఇందొక్కొక్కటి 8 కోట్లు రూపములు ధరింపఁ గలదు. కావున, 8×8=64 కోట్లు, "చతుష్షష్టికోటి యోగినీ గణసేవితా" యని (లలితానామము).

చిన్నగాథ :- "చతుష్షష్టి యోగినీగణసేవితా" యను లలితానామము వ్యాఖ్యానించిన భాస్కరరాయలను పండితులు నిల్వదీసి, వా రెచ్చట యున్నారు? అని యడుగగా నాసిద్ధుడు తపశ్శక్తిచే వారిని బిల్వగా నాకాశవాణీరూపమున "అహం బ్రాహ్మీ" యను విధముగా 64 కోట్ల దేవతలు ప్రతివచనము చెప్పిరని గాథ గలదు. సిద్ధపురుషుల కసాధ్య మేది?

14. మంత్రము : "ఆధారనవకం ముద్రాశక్తయః"

తా ॥ ముద్రాశక్తులు వరుసగాఁ దొమ్మిది చక్రము లలో భావింపుము.

వ్యాఖ్య :—

శ్లో॥ ముద్రాదేవ్యః ప్రసీదంతు వరాభయకరాంబుజాః ।
భక్తానుగ్రహ సంధాన దేవతా మోక్షహేతవః ॥

# భావనోపనిషత్తు

| | |
|---|---|
| ఆధారము. | సర్వసంక్షోభిణీముద్రాశక్తి. |
| స్వాధిష్ఠానము | సర్వవిద్రావిణీముద్రాశక్తి. |
| మణిపూరము | సర్వాకర్షిణీముద్రాశక్తి. |
| అనాహతము | సర్వవశంకరీముద్రాశక్తి. |
| విశుద్ధము | సర్వోన్మాదినీముద్రాశక్తి. |
| ఆజ్ఞ | సర్వమహాంకుశముద్రాశక్తి. |
| సర్వలోగవారము | సర్వఖేచరీముద్రాశక్తి. |
| త్రికోణము | సర్వబీజముద్రాశక్తి. |
| బిందువు | సర్వయోనిముద్రాశక్తి. |
| తురీయము | త్రిఖండముద్రాశక్తి. |

"ముదంరాతీతిముద్రా" ఆయాస్థానముల వికాసమునకు తోడుపడి అద్వైతపరమానందమును గల్పించునా యోగ సాధనములు గురుముఖమున నేర్వ్పనది.

15) మంత్రము :- "పృథివ్యప్తేజో వాయ్వాకాశ శ్రోత్రత్వక్చక్షు ఘ్రాణవాక్పాణి పాద పాయూపస్థాని మనోవికారః కామాకర్షిణ్యాది షోడశ శక్తయః"

తా॥ ఇది ద్వితీయావరణములోని భావన. పంచభూతములు, పంచజ్ఞానేంద్రియములు, పంచకర్మేంద్రియములు మనసు గలిసి పదునారు శక్తులుగా భావింపుము.

వ్యా॥ "మనోవికారః" అనుచోట మనసు, బుద్ధి, చిత్తమహంకారము వీని సమష్టి యని నిర్దేశము. రాబోవు మంత్రములలో "మన ఉత్కుంఠః" అన్నచో నచట తురీయావస్థలో నిర్వాసనమగు మనసు ఇచట మాయావరణము లోని మనసు.

ఆధారము-పృథ్వీతత్త్వము-ఘ్రాణేంద్రియాధ్యాత్మకము.

స్వాధిష్ఠానము-జలతత్త్వము-జిహ్వేంద్రియాధ్యాత్మకము.

మణిపూరకము-అగ్నితత్త్వము-చక్షురింద్రియాధ్యాత్మకము.

అనాహతము-వాయుతత్త్వము-త్వగింద్రియాధ్యాత్మకము.

విశుద్ధము ఆకాశతత్త్వము-శ్రవణేంద్రియాధ్యాత్మకము.

ఆజ్ఞ-మనస్తత్త్వము-బుద్ధీంద్రియాధ్యాత్మకము.

శ్లో॥ రక్తాసనా రక్తవర్ణా, రక్తాంబర విభూషణాః।
పాశాంకుశధరా ధ్యేయా కామాకర్షిణికాదయః ॥

ఇది సర్వాశాపరిపూరకచక్రము. శ్వేతవర్ణము. షోడశదళము. త్రిపురేశీ చక్రేశ్వరి దేవత. సర్వవిద్రావిణీముద్రా. లఘిమాసిద్ధి.

16) మంత్రము: "వచనాదాన గమన విసర్గానందహానోపాదాన ఉపేక్షాఖ్య బుద్ధయో అనంగకుసుమాద్యష్టౌ"

భా॥ మూఁడవ యావరణములో ధ్యానింపఁబడు వనంగకుసుమాదులగు దేవతల వ్యంగ్యార్థము చెప్పుచున్నాఁడు. వచన మాదానము మొదలగు తత్త్వములు పై యావరణములోని వాక్పాణిపాదాదులగు కర్మేంద్రియముల కధిభూతములు. సుషుమ్నారూపిణి యగు లలితాంబకు బరివారములు. నీయాత్మాభిన్నముగా నవి యన్నియు భావించుటచే నజర మమృత, మభయ, మశోక, మనంత మ్మను జీవన్ముక్తస్థితి నందఁగలవు.

వ్యా॥ ఇది మూఁడవ యావరణము. సర్వసంక్షోభణ చక్రము, రక్తవర్ణము. త్రిపురసుందరి చక్రేశ్వరి. సర్వాకర్షణీముద్ర, గుప్తతరయోగిని, మహిమాసిద్ధి. నీవు తిను మిఠాయి, నీనాలుకలో నారుచిని గ్రహించు శక్తి యన్ని యింద్రియములలో నాశక్తిరూపముగా నున్న విశ్వరూపిణి యగు లలితాంబయు వేరు కాదని నీసుషుమ్నావికాసముచేత గ్రహింతువు.

శ్లో॥ అనంగకుసుమాద్యాశ్చ పాంతు మాం రక్తకంచుకాః।
వేణీకృతకరో న్నమ్ర శరకార్ముకపాణయః॥

| శక్తులు | అధిభూతము | అధ్యాత్మము | అధిదేవత. |
|---|---|---|---|
| 1) అనంగకుసుమా | వచనము | వాక్కు | అగ్ని. |
| 2) అనంగమేఖల | ఆదానము | హస్తము | ఇంద్రుడు. |
| 3) అనంగమదన | గమనము | పాదము | విష్ణువు. |
| 4) అనంగమదనాతుర | విసర్గము | పాయువు | మృత్యువు. |
| 5) అనంగరేఖ | ఆనందము | ఉపస్థ | ప్రజాపతి. |
| 6) అనంగవేగిని | హానము | బుద్ధి | బ్రహ్మ. |
| 7) అనంగాంకుశ | ఉపాదానము (గ్రహణము) | చిత్తము | క్షేత్రజ్ఞుడు |
| 8) అనంగమాలిని | ఉపేక్ష (విడుచుట) | అహంకారము | రుద్రుడు. |

సుబాలోపనిషత్తులో 14 కరణముల యాధ్యాత్మి కాధిదైవికాధి భౌతికముల యేకత్వము బోధింపఁబడినది.

17) మంత్రము :- "అలంబుసా, కుహూ
ర్విశ్వోదరా, వారణా, హస్తిజిహ్వా, యశోవతీ
పయస్వినీ, గాంధారీ, పూషా, శంఖినీ, సర
స్వతీ, ఇడా, పింగళా సుషుమ్నా చేతి చతుర్దశ
నాడ్యః సర్వసంక్షోభిన్యాది చతుర్దశశక్తయః"

తా॥ ఇదినాల్గవ యావరణములోని భావన. ఈనాదుల దర్శనము యోగసాధ్యము. గురుభక్తివిశ్వాసములతో ధ్యాన యోగాభ్యాసము చేయఁగాఁ బరదేవతానుగ్రహముచే గోచరించును.

వ్యాఖ్య :-

శ్లో॥ క్షోభిణ్యాద్యాః ప్రసీదంతు బాణకార్ముకపాణయః ।
సర్వాభరణసంపన్నా పృథురుక్మసరోచిషః ॥

హృదయచక్రములోఁ దూర్పునుండి ప్రాదక్షిణ్యముగఁ సర్వసంక్షోభిణి మొదలగు శక్తులను "వలంబిన" మొదలగు నాదములతో సభేదముగా ధ్యానించి యీ సర్వసౌభాగ్యదాయక చక్రాధిదేవతయగు సంప్రదాయ యోగిని యనఁబడు త్రిపురవాసిని చక్రేశ్వరితో నేకముచేసి సర్వవశంకరీముద్రతో నీవాయుతత్త్వాధిష్ఠాత్రికి నాత్మార్పణముఁజేసి, వశిత్వమును సిద్ధినందుము. ఈనాదుల వివరణము దిగువపట్టికలోఁ జూడుఁడు. వీని నేఁటి మానవశరీరశాస్త్రములోఁ జెప్పు నాడు లివి గావు. చిదాకాశములో యోగచక్షువునకు గోచరించు రీతిని మహర్షులు తమ యోగానుభవములు చెప్పిరి.

నీశరములో యోగచక్షువునకు గోచరించు నీనాదులను గంగా, యమున, సరస్వతి మొదలగు నదీనదముల ప్రతీకములుగ భావించి చతుర్దశభువనాత్మక మగు విశ్వముతో నీ దేహైకత్వము భావించి యద్వైత పరమానందానుభూతి నందుము.

ఇది చతుర్థావరణము, దీనిస్థానము అనాహతము.

సూచన :- ఈనాడుల వివరణము షట్చక్రవివరణములోను, మహోపనిషత్తులోను జూడుడు.

| శక్తి | నాడి | వర్ణనము |
| --- | --- | --- |
| 1) సర్వసంక్షోభిణీ శక్తి | అలంబుస | మూలాధార మధ్యమున సుషుమ్నా మూలము గలదు. దానినుండి పాయుద్వారము వరకు "అలంబుస" యను నాడి గలదు. |
| 2) సర్వవిద్రావిణీ శక్తి | కుహూ | అధ త్రికోణమునుండి మూత్రద్వారము వరకు. |
| 3) సర్వాకర్షిణీ శక్తి | విశ్వోదర | కుహూనాడికి నడుమ భాగము నుండి జఠరము వరకు. |
| 4) సర్వాహ్లాదినీ శక్తి | వారణ | కుహూనాడికిఁ గుడిభాగమునుండి జఠరమువరకు. |
| 5) సర్వసమ్మోహినీ శక్తి | హస్తిజిహ్వా | అచటనుండి యెడమకుఁ బాదాంగుష్ఠము వరకు. |
| 6) సర్వస్తంభినీ శక్తి | యశోవతి | అచటనుండియే కుడిపాదాంగుష్ఠమువరకు. |
| 7) సర్వజృంభిణీ శక్తి | పయస్విని | అచటనుండి యెడమ చెవి |

| శక్తి | నాడి | వర్ణము |
|---|---|---|
| 8) సర్వవశంకరీ శక్తి | గాంధారి | అచటనుండి ఎడమ కన్నువఱకు. |
| 9) సర్వరంజనీశక్తి | పూష | అచటనుండి కుడి కన్ను వఱకు. |
| 10) సర్వోన్మాదినీ శక్తి | శంఖిని | అచటనుండి కుడిచెవి వఱకు. |
| 11) సర్వార్థసాధినీ శక్తి | సరస్వతి | అచటనుండి జిహ్వాగ్రము వఱకు. |
| 12) సర్వసంపచ్ఛక్తి | ఇడ | వామనాసారంధ్రాంతము |
| 13) సర్వమంత్రమయీశక్తి | పింగళ | దక్షిణనాసారంధ్రాంతము. |
| 14) సర్వద్వంద్వక్షయంకరీశక్తి | సుషుమ్న | మూలాధారము నుండి బ్రహ్మరంధ్రాంతము పోయి నాసాగ్రమునకు 12 అంగుళముల వరకు వ్యాపించును |

తత్త్వశోధన యందలి భావన :-

| | | |
|---|---|---|
| ప్రకృత్యహంకారబుద్ధి మనస్సులు | 4 | మొత్తము 24 |
| త్వక్చక్షుశ్శ్రోత్ర జిహ్వాఘ్రాణములు | 5 | ఆత్మతత్త్వము, |
| వాక్పాణిపాదపాయూపస్థలు | 5 | స్థూలదేహము |
| శబ్దస్పర్శరూపరస గంధములు | 5 | (క్రియాశక్తి |
| ఆకాశవాయువహ్ని సలిలభూములు | 5 | స్థానములు) |

| | |
|---|---|
| మాయ<br>కల<br>అవిద్య<br>రాగము<br>కాలము<br>నియతి<br>పురుషుడు | ఇవి మొత్తమేడు విద్యాతత్త్వము, సూక్ష్మదేహము, అంతరాత్మ, జ్ఞానశక్తిస్థానములు. |
| శివుఁడు<br>శక్తి<br>సదాశివుఁడు<br>ఈశ్వరుడు<br>శుద్ధవిద్య | ఇవి ఐదు<br>శివతత్త్వము-కారణదేహము<br>పరమాత్మ<br>(ఇచ్ఛాశక్తి స్థానములు.) |

24 + 7 + 5 = 36.

వారాహోపనిషత్తు జూడుడు.

దక్షిణామూర్తిస్తోత్రవార్తికములో నవమోల్లాసములో, 19, 20, 21 శ్లోకముల శ్రీ సురేశ్వరాచార్యకృతవ్యాఖ్య చూడుఁడు.

నాడీవిమర్శ:-మూలాధారమధ్య త్రికోణమధ్య భాగమున సుషుమ్నానాళంబునకు ప్రారంభము లగును. త్రికోణాగ్రము నుండి ప్రాదక్షిణ్యముగాఁ కుహూ, వారుణ, యశోవతి, పింగళ, పూష, పయస్విని, సరస్వతి, శంఖిని, గాంధారి, ఇడ, హస్తి

జిహ్వా, విశ్వోదర యను పదునాల్గు వివేకవృత్తియగు చిచ్ఛక్తియే సుషుమ్న. అదియే విమర్శమయి యని చెప్పఁబడును. అన్నియు నాధారములోనే ప్రారంభములని గుర్తింపుఁడు.

"జ్యోతి రహం విరజా విపాప్మా భూయాసం స్వాహా"

18) మంత్రము :- "ప్రాణాపానవ్యానోదాన, సమాన, నాగ, కూర్మ, కృకర దేవదత్త, ధనంజయా దశవాయవః। సర్వసిద్ధిప్రదాః, బహిర్దశారదేవతాః"

తా॥ బహిర్దశారము కంఠమందు భావింపఁబడునది. ఇచట సర్వసిద్ధిప్రదాదులగు దేవికలను ప్రాణాపానాది వాయువులతో సభేదముగ ధ్యానింపుము.

ఇది పంచమావరణము.

వ్యాఖ్యానము :-

శ్లో॥ దశ దేవ్యః ప్రసీదంతు సర్వసిద్ధిప్రదాదికాః ।
రక్తా స్సుపుష్టహారాఢ్యా వరదాఽభయపాణయః ॥

బ్రహ్మాండపిండాండములు యభేదము భావింపుము. వాయుప్రసారముచే బ్రహ్మాండము ధరింపఁబడుచున్నట్లే యంతర వాయు సంచారముచే దేహధారణజరుగుచున్నది. వాని యేకత్వమే ధ్యానముచేయవలయును.

ప్రాణాపానవ్యానోదానములు వాని స్థానములు వేదములలోఁ జెప్పఁబడినవి. మిగిలినవైదును యోగశాస్త్రములోఁ జెప్పఁబడినవి. లలితాంబ పంచప్రేతసంస్థాయిని.

1) ప్రాణవాయువు :- మూలాధారమునుండి యిడా పింగళలతోఁ జేరి నాసారంధ్రములనుండి బయటకుఁ బోయి నాసాగ్రమునకు 12 అంగుళముల దూరములో లయమగును. ఇదిసూర్యరూపము.

2) అపానము:- ఆ ప్రాణవాయువే చంద్రరూపముఁ దాల్చి యిడాపింగళల మూలమున నాసారంధ్రములనుండి లోనికి వచ్చి మల, మూత్ర, శుక్ర విసర్జనము చేయుటకుఁ దోడుపడును. (ప్రాణాపానావశ్వినౌ) వీరశ్వినీ దేవతలు.

3) ఉదానము :- అగ్నిష్టోమమయమై సుషుమ్నా రంధ్రము నాశ్రయించి బ్రహ్మరంధ్రమువఱకు మీఁదకుఁ బోవుచు వ్యాప్తి నందును. ఇదియే బ్రహ్మరంధ్రమును, కైలాసమున కేగు పార్వతీపరమేశ్వరుల వాహనమగు నంది. (ఉత్ + అన = మీఁదకుఁ దీసికొనిపోవునది) ఖేచరీముద్రచే గోచరించును.

4) వ్యానము :- సర్వశరీరగతము మనము తినిన యన్నరసమును దేహభాగములకు సమానముగ వ్యాపింపఁజేయును.

5) సమానము :- వైశ్వానరాగ్ని సంధుక్షణము చేయు నాభిసంస్థితమగు వాయువు.

యోగశాస్త్రములోఁ జెప్పఁబడిన యైదు వాయువులు వేఱు.

1) నాగము :- హిక్కాకరము. (వెక్కిళ్ళు చేయునది)

2) కూర్మము :- కనురెప్పల కదలికకుఁ దోహదకును.

3) కృకరము :- అన్నమును జీర్ణముచేయును.

4) దేవదత్తము :- విజృంభణము చేయును.

5) ధనంజయము :- దేహస్థౌల్యమునకుఁ గారణము. ఇది చనిపోయిన వానిని గూడ వీడదు.

బహిర్దశారము :- ఇది పంచమావరణము. సర్వార్థసాధకచక్రము. దశావతారాత్మక విష్ణుస్వరూపము. త్రిపురా, శ్రీచక్రేశ్వరి, వశిత్వసిద్ధి, సర్వోన్మాదినీముద్ర, కులోత్తీర్ణ యోగిని. ఈ చక్ర మాకాశ తత్త్వ మగుటచేఁ గులోత్తీర్ణ మని విశుద్ధ మని చెప్పఁబడును. 4 భూ తత్త్వముల నతిక్రమించునది.

| | |
|---|---|
| 1) సర్వసిద్ధిప్రదాదేవి | ప్రాణము. |
| 2) సర్వసంపత్ప్రదాదేవి | అపానము. |
| 3) సర్వప్రియంకరీదేవి | వ్యానము. |
| 4) సర్వమంగళకారిణీదేవి | ఉదానము. |
| 5) సర్వకామప్రదాదేవి | సమానము. |
| 6) సర్వదుఃఖవిమోచనీదేవి | నాగము. |
| 7) సర్వమృత్యుప్రశమనీదేవి | కూర్మము. |
| 8) సర్వవిఘ్ననివారిణీదేవి | కృకరము. |
| 9) సర్వాంగసుందరీదేవి | దేవదత్తము. |

10) సర్వసౌభాగ్యదాయినీ దేవి  ధనంజయము.

ఈ కులో స్తీర్ణయోగినులను వరుసగాఁ ప్రాణాది వాయువులతో నభేదముగా భావింపుము. బ్రహ్మాండమండలి వాయు దేవునితో నీయేకత్వము స్మరించుము.

19) మంత్రము :- "ఏతద్వాయు సంసర్గ కోపాధిభేదేన రేచకః పాచకః శోషకః దాహకః ప్లావకః ఇతి ప్రాణముఖ్యత్వేన పంచధా జఠ రాగ్నిర్భవతి"

"క్షారక, ఉద్గారకః, క్షోభకః, జృంభకః, మోహకః ఇతి నాగప్రాధాన్యేన పంచవిధా స్తే మనుష్యాణాం దేహగాభక్ష్య,భోజ్య, చోష్య, లేహ్య పేయాత్మకం పంచవిధ మన్నం పాచ యంతి ఏతే దశవహ్నికళా స్సర్వ్వాక్షాద్యా అంతర్దశారదేవతాః"

తా॥ ప్రాణాది పంచవాయువుల ప్రసారముచే వరుసగా రేచకము, పాచకము, శోషకము, దాహకము, ప్లావకము పేరులుగల నైదు విధములగు జఠరాగ్ని యుద్భవించును. అట్లే మీఁది మంత్రములోఁ జెప్పిన నాగము మొదలగు నైదు వాయువుల ప్రసారముచే క్షారకము, ఉద్గారము, క్షోభకము జృంభకము, మోహక మను నైదు విధముల నైజఠ రాగ్ని యుద్భవించి భక్ష్య, భోజ్య, చోష్య, లేహ్య పేయము లగు నైదు విధములగు మనము తినిన యాహారమును జీర్ణము

చేయును. ఈ పదివిధముల గోచరించు వైశ్వానరాగ్నిరూప ములను సర్వజ్ఞాదేవి మొదలగు పదిరూపములను నాలవ యావరణములో నాజ్ఞాచక్రమున భావింతురు.

వ్యాఖ్య :-

శ్లో॥ సుప్రసీదంతు దేవ్యశ్చ పుస్తకాక్షాళిపాణయః।
శుద్ధస్ఫటిక సంకాశా స్సర్వజ్ఞాద్యాస్తు దేవతాః।

ఇది సర్వరక్షాకరచక్రము. భ్రూమధ్యస్థానము. త్రిపుర మాలిని చక్రేశ్వరి; ప్రాకామ్యసిద్ధి. సర్వమహాంకుశ ముద్రా శక్తి. ఈ దేవతలను లలితాంబతో నభేదముగ భావించి తన్మయుండనై ప్రాకామ్యసిద్ధి నందుము. దానిని బరదేవతార్పణముం జేసి సత్యైక్యతానందానుభూతిలో నిల్తుము.

సర్వజ్ఞాదుల పేరులు :-

| | | |
|---|---|---|
| 1) సర్వజ్ఞాదేవి | ప్రాణము | రేచకము. |
| 2) సర్వశక్తి | అపానము | పాచకము. |
| 3) సర్వైశ్వర్యప్రదా దేవి | వ్యానము | శోషకము. |
| 4) సర్వజ్ఞానమయాదేవి | ఉదానము | దాహకము. |
| 5) సర్వవ్యాధినాశినిదేవి | సమానము | ప్లావకము. |
| 6) సర్వాధారస్వరూపాదేవి | నాగము | క్షారకము. |
| 7) సర్వపాపహరాదేవి | కూర్మము | ఉద్గారకము. |
| 8) సర్వానందమయాదేవి | కృకరము | క్షోభకము. |

9) సర్వరక్షాస్వరూపిణీదేవి దేవదత్తము జృంభకము.

10) సర్వేప్సితఫలప్రదాదేవి ధనంజయము మోహకము.

వీరు నిగర్భయోగిను లనఁబడుదురు. కనుబొమల నడుమఁ బ్రారంభించి ప్రాదక్షిణ్యముగాఁ బది దళములలో భావించి త్రిపురమాలిని చక్రేశ్వరిని దర్శించి, యీచక్రమధ్యమున నిమజ్జనము చేసి ప్రాకామ్యసిద్ధి నందుము. ప్రాకామ్యసిద్ధి యనగాఁ భౌతికముగ సాధింపలేని భోగములు కూడ నాధ్యాత్మికముగ ననుభవించుశక్తి.

దాని నభినందింపుము. ఈయోగీశ్వరులు సాయుజ్యముక్తికి మార్గము లెట్లగునో శ్రీసురేశ్వరాచార్యులవారు నిర్వచించిన విధాన మీగ్రంథముయొక్క టీకలోఁ గలదు.

20) మంత్రము :- "శీతోష్ణసుఖదుఃఖేచ్ఛాః
సత్త్వరజస్తమో వశిన్యాది శక్తయోఽష్టౌ"

